
రెడ్డి సామాజిక, చారిత్రక కథనాల సమాహారం

# రెడ్డి జాగృతి

అక్షరంగా మొలకెత్తిన ప్రతీ సిరాచుక్క ఒక కరవాలం

సంపుటి : 05 సంచిక : 04 అక్టోబర్ -2021 పేజీలు : 68



విజయదశమి ప్రత్యేకం



పట్కూరి బసంత్ రెడ్డి ప్రత్యేక వ్యాసం



డా॥ రాజారాధా రెడ్డి గారిపై కథనం




తెలంగాణ పోరాట సమరంలో అసువుల బాసినా అమరజీవులు, హక్కుల కోసం పోరాడిన అభినవ చెగొవెరా
చరిత్ర దాచిన నిజాలను నిగ్గుతేలుస్తూ...చారిత్రక ప్రదేశాలను గురించిన రెడ్ల చరిత్ర కథనాలు.. ఎన్నెన్నో...






**RAGURAM SHIVANADH REDDY**
YOUTH WING PRESIDENT
Contact : 8897355599



**MEKA SOMI REDDY**
YADADRI- BHUVANAGIRI DISTRICT ICHARGE
Contact : 8008935749



**PAKALA GOVARDHAN REDDY**
PEDDAPALLI IN CHARGE
Contact : 9550258666



**PUSULURU SUDHAKAR REDDY**
JOGULAMBA- GADWAL DISTRICT INCHARGE



**RAVULA RAM REDDY**
JANGAON INCHARGE
Contact : 9908658099

## District wise In-charge



**SURAKANTI NARSI REDDY**
SURYAPET INCHARGE
Contact : 7013663381



**SARASAANI SURENDER REDDY**
MAHABUBABAD INCHARGE
Contact : 8309495781



**GADE SAIDI REDDY**
NALOGNDA DISTRICT INCHARGE
Contact : 8008299187



**KUKUTAM VASANTH REDDY**
SANGAREDDY DISTRICT INCHARGE



**NAREDDY NARASIMHA REDDY**
KHAMMAM DISTRICT INCHARGE

# రెడ్డి జాగృతి

రెడ్ల ఆత్మగౌరవ పత్రిక

సంపుటి : 05 సంచిక : 04 సెప్టెంబర్ - 2021

**గౌరవ సంపాదకులు**

బుట్టెంగారి మాధవ రెడ్డి

సెల్ : 95330 99999

**సంపాదకులు**

గుర్రం పాపి రెడ్డి

**ఎడిటోరియల్ బోర్డ్**

కొట్టం మధుసూదన్ రెడ్డి

సెల్ : 90004 65027

ఆకుల తిరుమల్ రెడ్డి

సెల్ : 90006 19911

నిరుడు దయాకర్ రెడ్డి

సెల్ : 94945 49806

**రెడ్డి బంధువులకు విన్నపం**

మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మాసన పత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం - రూ. 400/-
3 సంవత్సరాలు - రూ. 1000/-

మరింత సమాచారం కోసం సంప్రదించండి.
ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు :

**REDDY JAGRUTHI SEVA SANGAM**

A/C No : 0439104000126090,

IFSC Code : IBKL0000439

Printed, Published & Owned By : **SWAPNA**
Printed at GRR Printers, Plot No.267, Near Community Hall,
Huda Sai Nagar - Vanastalipuram, Rangareddy Dist-70.
TS Published at H.No.4-57, Torror -Village, Abdullapurmet (Mandal),
Hayath Nagar, Rangareddy ( Dist.) -501511.

## విషయసూచిక

| | |
|---|---|
| 1. సంపాదకీయ వ్యాసం | 04 |
| 2. అభినవ చేగువేరా, పీడీయస్‌యూ స్థాపకుడు | 05 |
| 3. పట్లోళ్ళ ఇంద్రారెడ్డి గారి స్మారక కథనం | 08 |
| 4. ఆదర్శాలకు నెలవు - మానవత్వపు కొలను | 09 |
| 5. అపరదాన కర్ణుడు బుద్దా వెంగళ రెడ్డి | 11 |
| 6. రెడ్ల చరిత్ర | 12 |
| 7.చరిత్రకు నిలువెత్తు నిదర్శనం - కొండారెడ్డి బురుజు | 14 |
| 8. కన్‌స్ట్రక్షన్ రంగంలో రెడ్డి ఆడబిడ్డ | 17 |
| 9. కూచిపూడి నృత్యానికి తళుకులద్దిన డాక్టర్ రాజా | 22 |
| 10. సోషల్ మీడియా మార్కెటింగ్ గైడ్ సిరిస్ | 24 |
| 11. ఎడారి ఆశాదీపం పట్నూరి బసంత్ రెడ్డి | 26 |
| 12. తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో సాలనలో | 31 |
| 13. ఉదయించిన రాజీవ్ యువకిరణాలు | 33 |
| 16. మానవతా వాది మృధుస్వభావి | 33 |
| 17. రెడ్డిగారి కోట ( సీరియల్ ) | 36 |
| 18. క్యాలిక్యులేటర్‌ను మించిన వేగంతో లెక్కలు | 37 |
| 19. జనహృదయ నేత చామల కిరణ్ కుమార్ రెడ్డి | 39 |
| 20. యాది మరచిన తెలంగాణ | 48 |
| 21. గల్లీ నుండి ఢిల్లీ దాకా స్వశక్తితో... | 50 |
| 24. సాయుధ పోరాటంలో రెడ్లు | 53 |
| 25. రెడ్ల పాలనలో గద్వాల్ సంస్థానం | 62 |

Send your Emails to Us
E-mail : reddyjagruthieditor2021@gmail.com

డిటిపి, సబ్ ఎడిటింగ్
నల్లా సాయి రెడ్డి
Contact No : 9160205677

# అనుగ్రహిస్తే అమ్మ, ఆగ్రహిస్తే ఉగ్రకాళి కావాలి!

కలిపురుషుడి వారసులా అన్నట్లు ప్రవర్తించిన మానవ మృగాలకు సరైన శిక్షలు పడుతున్నా, ఆ రాక్షసానందానికి బలి అయిపోయి నలిగిపోతున్న గులాబీలెన్నో.. ఛిద్రమవుతున్న జీవితాలు...సమాజం దృష్టిలోకి వచ్చేవి కొన్ని, పరువు ముసుగులో కనుమరుగయ్యే సంఘటనలు ఎన్నెన్నో..

ముక్కుపచ్చలారని చైత్ర, మంచి ఉద్యోగం సాధించుకొని తనకంటూ ఓ స్థాయి ఏర్పరుచుకున్న ప్రియాంక రెడ్డి, కీచకుల చేతిలో ఛిద్రమవుతున్నారు. మానవుడు చంద్రునిమీద పాదం మోపే అంతగా అభివృద్ధి చెందుతున్న సమాజంలో కూడా ఆడపిల్లకు రక్షణ లేని రోజులలో బ్రతుకుతున్నాం. జంతువులు కూడా సిగ్గుపడేంత నీచమైన సంఘటనలు కొన్ని వెలుగు చూస్తే, ఎన్నో కనుమరుగు అవుతున్నాయి.



దీనికి కారణం ఏమై ఉంటుంది...? మత్తు పదార్థాలు, చెడు వ్యక్తులు, చుట్టూ ఉన్న సమాజం, పురుషుడి మనస్థత్వం, స్త్రీల అమాయకత్వం...? ఇవేవి కావు. ఇవన్నీ క్షణికమైనవే...మహిషాసురుడు అంతమయ్యే రోజున విజయదశమి పర్వదినం జరుపుకున్నాం... ప్రియాంక రెడ్డి విషయంలో పాశవికంగా ప్రవర్తించిన దుర్మార్గులు చనిపోయినప్పుడు...గులాబీల వర్షాలు కురిపించి అభినందించాము. మళ్లీ తరువాతి రోజు నుండి మాములే. దిశ చట్టానికి పేరు పెట్టడానికి ఉన్న ఒక్క సంఘటన లాగా మారింది అంతే..మరి ఏ ఒక్కరో చనిపోతేనో, చంపితేనో...సమాజం ప్రక్షాలన అవుతుందా...? కాదు. ముందుగా మారాల్సింది ఇద్దరు. తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలి. ఒక సమాజంలో తల్లిదండ్రుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. ఆడపిల్ల తల్లిదండ్రులు కూతురికి వంద జాగ్రత్తలు చెప్పడం, సమాజంలో ఇలా ఉంటుంది అని పిరికితనం నూరిపోయడం మానేసి, తనను తాను ఏ విధంగా రక్షించుకోవాలో తెలిసేలా శిక్షణ ఇప్పించాలి. ఒక మగపిల్లాడికి ఏ విధంగా స్వేచ్ఛ ఇచ్చామో అలా పెంచగల ధైర్యం, ఆడపిల్ల అనుకుంటే ఏదైనా సాధించగలదు అనే ఆత్మవిశ్వాసం వాళ్ళలో కలిగే విధంగా పెంచాలి. మగపిల్లలలో అమ్మాయిలంటే చులకన భావం ఏర్పడకుండా, అమ్మ అంతటి గౌరవం కలిగే విధంగా పెంచాలి. ఈ మార్పు మనలో కలిగిన రోజున ఏ చట్టం కూడా అరికట్టలేనంతగా సమాజంలో మార్పు కలుగుతుంది.“ **ప్రస్తుతం అమ్మాయిలకు జాగ్రత్తలు చెప్పి బయటకు పంపడం మానేసి, ధైర్యం చెప్పి పంపండి.. అబ్బాయిలకు క్రమశిక్షణతో పెంచండి** ” ఇదంతా చేస్తే తప్ప మన ఇంటి ఆడపిల్ల వరకు అన్యాయం దరిచేరకుండా..మన కడుపు కోత మరొక న్యూస్ ఐటమ్ కాకుండా ఉంటుంది అంతే...ఆలోచించండి.



**పాఠకులకు విజయదశమి శుభాకాంక్షలు.**

# అభినవ చే గువేరా, పీడీఎస్ స్థాపకుడు – మన జార్జ్ రెడ్డి

**యూనివర్సిటీలో చిరుద్యోగుల తరపున కూడా జార్జ్ మాట్లాడేవాడు. అందుకే అతను అందరికీ ఆప్తుడయ్యాడు. పేదల బాధలు చూసి చలించేవాడు. కారణం లేకుండా జార్జ్ ఎవర్నీ కొట్టలేదు. కానీ తప్పు ఉంటే ఎంతటి వారినైనా ఎదిరించేవాడు. వీటితో పాటు అతను నిరంతరం అధ్యయనం చేస్తూ ఉండేవాడు. పీజీ పూర్తి చేసే నాటికే ఒక స్పష్టమైన దృక్పథానికి వచ్చేశాడు.**

**ఒకవేళ మరణించకుండా ఉండుంటే జార్జ్ ఒక గొప్ప విప్లవకారుడు అయ్యుండేవాడు" అని మిత్రుడు ప్రదీప్ అభిప్రాయపడ్డారు. జార్జ్ రెడ్డి విషయంలో ప్రత్యర్థులు కూడా అంగీకరించే విషయం ఆయన తెలివితేటలు. మిత్రులు కూడా అంగీకరించే విషయం ఆయన ఆవేశం. అవే మిగిలిన వారి కంటే జార్జ్ రెడ్డిని ప్రత్యేకంగా నిలిపాయి.**

1947, జనవరి 15 కేరళలో పాల్ఘాట్ జిల్లాకు చెందిన చల్లా రఘునాథరెడ్డి, ట్రావెన్కూరు ప్రాంతానికి చెందిన లీలా వర్గీస్ దంపతులకు జన్మించాడు. ఈయన తల్లితండ్రులు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో కలుసుకున్నారు. రఘునాథరెడ్డి బి.ఏ హానర్స్ చేయగా, లీలా వర్గీస్ రసాయనశాస్త్రంకీ డిగ్రీ పూర్తిచేసి, ఎం.ఏ చదివింది. ఈ దంపతులకు ఐదుగురు సంతానం. పెద్దవాడైన డాన్ రెడ్డి బి.ఈడీ పూర్తిచేసి, ఒరిస్సాలో స్థిరపడ్డాడు. రెండవ కొడుకు కార్ల్ రెడ్డి ఐ.ఏ.ఎస్ అధికారి అయ్యాడు. కుమార్తె జాయ్ రెడ్డి, భాషాశాస్త్రంలో ఎం.ఏ చేసి మైసూరులోని భారతీయ భాషా అధ్యయన కేంద్రంలో పనిచేసింది. నాలుగవ సంతానం జార్జ్ రెడ్డి, చివరి వాడు సిరిల్ రెడ్డి.

జార్జ్ రెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం బెంగుళూరు, చెన్నైలలో సాగింది. ఐదు, ఆరు, ఏడు తరగతులు క్విలాన్ జిల్లా తంగచ్చేరిలోని ఇన్‌ఫెంట్ జీసస్ ఉన్నత పాఠశాలలో, ఎనిమిది, తొమ్మిది తరగతులు చెన్నై ఎగ్మోరులోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాలలో చదివాడు. ఆ తరువాత 1961– 62 లో కాజీపేటలోని సెయింట్ గాబ్రియేల్ ఉన్నత పాఠశాలలో కొన్నాళ్ళు చదివాడు. చిన్నప్పుడే తండ్రి దూరం అయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేస్తూ తల్లే పిల్లల్ని చదివించారు.

హైదరాబాద్‌లోని సెయింట్ పాల్ స్కూల్లో జార్జ్ చదువు మొదలైంది. ప్రీ యూనివర్సిటీ కోర్సు – ప్రస్తుత ఇంటర్ వంటిది. డిగ్రీ నిజాం కాలేజీలో చదివారు. పీజీ (ఎమ్మెస్సీ ఫిజిక్స్) ఉస్మానియా క్యాంపస్‌లో చదివారు. పీహెచ్‌డీ కోసం ఉస్మానియాలోనే చేరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తూ పాక్షిక సమయంలో కొన్ని నెలల పాటు ఏ.వి.కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పనిచేశాడు. పీహెచ్డీకి అనుమతి పొందాడు. మొదట్లో ఆయనకు మలయాళం, ఇంగ్లిష్ మాత్రమే వచ్చు. విద్యార్థిగా జార్జ్ ప్రతిభను మిత్రులు, ప్రత్యర్థులు అందరూ అంగీకరిస్తారు. అతను చాలా తెలివైనవాడని, ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ ఉండేవాడని మిత్రులు చెబుతారు. సైన్స్‌తో పాటు, ఇతర సామాజిక రాజకీయ అంశాలపై కూడా లోతైన అవగాహన ఉన్నవాడని చెబుతారు.

జార్జ్‌కి చిన్నప్పుడు డాక్టర్ కావాలని ఉండేది. పీయూసీలో మార్కుల ఆధారంగా డాక్టర్ సీటు వస్తుంది. అప్పట్లో ఆయన పీయూసీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్

సెకండ్ ర్యాంకు తెచ్చుకున్నారు. దీంతో ఆయనకు తప్పనిసరిగా సీటు రావాలి. కానీ ఆశ్చర్యంగా లిస్టులో జార్జ్ పేరు లేదు. కారణం వెతికితే జార్జ్ నాన్–లోకల్ కావడంతో ఎంబీబీఎస్ సీటు రాలేదని తేలింది. దీంతో ఆయన బీఎస్సీలో చేరారు.



"జార్జ్‌కి టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో కూడా సీటు వచ్చింది. కానీ ఆయన చేరలేదు. ఉస్మానియాలో ఆయన ఎమ్మెస్సీ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్. ఆయన పీహెచ్‌డీకి గైడ్ చేయడానికి ప్రొఫెసర్లు ముందుకు రాకపోతే ఒక ఆస్ట్రానమీ డిపార్టుమెంటు ప్రొఫెసర్ జార్జ్‌కి అడ్మిషన్ ఇప్పించారు"

## విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశం :

1960 –70సం॥లలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు ఊపందుకున్నాయి. వామపక్ష ఉద్యమాలు భారతదేశం సహా ఎన్నోదేశాల్లో ఉవ్వెత్తున ఎగిసిపడ్డ రోజులవి. అమెరికా – వియత్నాం యుద్ధం, దక్షిణాఫ్రికా, అమెరికాల్లో జాత్యహంకారంపై తిరుగుబాట్లు, భారతదేశంలో నక్సల్బరీ ఉద్యమం వంటి ఎన్నో ఉదంతాలు అప్పటి యువతను అభ్యుదయ భావజాలం వైపు నడిపించాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం, జార్జ్ రెడ్డి అందుకు మినహాయింపు కాదు. ఈ సమయంలోనే ఉస్మానియాలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా జరిగింది. ఆ ఉద్యమం ముఖ్యమంత్రిగా ఉన్న కాసు బ్రహ్మానంద రెడ్డికి చాలా ఇబ్బందిగా మారింది.

నిజానికి అప్పటి వరకూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం, హిందూ జాతీయవాద భావాలున్న విద్యార్థి సంఘాలూ బలంగానే ఉన్నాయి. వామపక్ష విద్యార్థి సంఘాల ప్రభావం కాస్త తక్కువగా ఉన్న రోజుల్లో జార్జ్ రెడ్డి యూనివర్సిటీలో అడుగుపెట్టారు.

**జార్జ్ క్రమంగా విద్యార్థులను చేరదీసి, నాయకత్వం వహించి పీడీఎస్ (ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్) పేరుతో కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత రోజుల్లో ఆ పేరే పీడీఎస్‌యూ విద్యార్థి సంఘంగా మారింది.** జార్జ్ రంగ ప్రవేశంతో ఉస్మాని యాలో కాంగ్రెస్ విద్యార్థి సంఘం బలం తగ్గింది. అప్పుడే బీజేపీ అనుబంధ ఏబీవీపీ పుట్టింది.

ఆ రోజులలో విశ్వవిద్యాలయాల్లో, అనుబంధ కళాశాలల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు ఉండేవి. అవి హింసాత్మకంగా జరిగేవి. దీంతో ఈ విద్యార్థి సంఘాల మధ్య తరచూ కొట్లాటలు విపరీతంగా జరిగేవి.

## ఉస్మానియా యూనివర్సిటీలో జార్జ్ :

విశ్వవిద్యాలయ రాజకీయాల్లో జార్జ్ రెడ్డి చురుగ్గా ఉండే వారు. కింది కులాలు, చిన్న ఉద్యోగులు, కొత్త విద్యార్థులు వంటి బాధితుల పక్షాన ఉండి జార్జ్ పోరాటం చేసేవాడు. ఎవరైనా వచ్చి తన కష్టం చెప్పుకుంటే ముందూ వెనకా చూడకుండా వారి తరపున వెళ్లి అవతలి వ్యక్తిని ఒప్పించో లేక భౌతికంగా కొట్టి అయినా సరే, బాధితుడికి న్యాయం చేసే తత్వం బాధితుల పక్షాన నిలబడే క్రమంలో తాను దెబ్బలు కొట్టాడు, దెబ్బలు తిన్నా వెనక్కి తగ్గే తత్వం కాదు.

"నాయకులు ముందుగా అనుచరులను పంపి వ్యవహారం చక్కబెట్టమని చెబుతుంటారు. కానీ జార్జ్ అలా కాదు. ప్రమాదం ఎక్కడ ఉంటే అక్కడ తానే ముందు ఉండేవాడు. తరువాతే అనుచరులను పిలిచేవాడు. అటువంటి లక్షణం చే గువేరాలో ఉండేది. ఉస్మానియాలో జీన్స్ వేసుకుని మెట్లు దిగుతూ జార్జ్ నడుస్తుంటే మేమంతా ఒక హీరో వస్తున్నట్టే చూసేవాళ్లం" అంటూ ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు సహచరులు.

"లైబ్రరీలో తల తిప్పేవాడు కాదు. అతనిపై చే గువేరా ప్రభావం ఉంది. జార్జ్ ప్రభావం మాలాంటి ఎందరిపైనో ఉంది. జార్జ్ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసేవాడు. అక్కడ పుస్తకాలు చదివే వాళ్లం. వాటిపై జార్జ్ మాకు చాలా విషయాలు చెప్పేవాడు. అంతర్జాతీయ రాజకీయాల నుంచి న్యూక్లియర్ ఫిజిక్స్ వరకూ ఎన్నో అంశాలు మాట్లాడుకునేవాళ్లం. రాజకీయ భావజాలం పరంగా మా ప్రత్యర్థులుగా ఉన్నవాళ్లు కూడా వచ్చేవారు. నేను విప్లవం కోసం అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నాను అనేవాడు జార్జ్. ముందు ప్రశ్నించడం మొదలు పెట్టాడు. బృందంగా చేరాం. పీడీఎస్ అనే పేరు ఉండేది.

## జార్జ్ హత్య రోజు ఏం జరిగింది?

"1972 ఏప్రిల్ 14న ఇంజినీరింగ్ కాలేజీ ఎన్నికలకు ఒక రోజు ముందు అక్కడి విద్యార్థులను కలవడానికి వెళ్లారు జార్జ్. అక్కడి క్యాంటీన్లో తెలిసిన వారిని పలకరించారు. ఈలోపు వేరే వాళ్లు పిలిస్తే పది నిమిషాల్లో వస్తానని వెళ్లారు. ఇక రాలేదు. సాయంత్రం ఎన్నికల ప్రచారానికి వెళ్లి తిరిగొస్తున్న సమయంలో ఒంటరిగా ఉన్న జార్జిపై 30 మందికి పైగా దుండగలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల మెట్లపై దాడిచేసి కత్తిపోట్లతో చంపేశారు.

❉

## గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన గణ సంతోషిణి రెడ్డి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనభై నాలుగు నెలలు పూర్తయిన సందర్భంగా ఎనభై నాలుగు సిరామిక్ టైల్స్‌ను ఎనభై నాలుగు సెకండ్లలలో బద్దలు కొట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పింది హైదరాబాద్ కు చెందిన పదమూడేళ్ళ సంతోషిణి రెడ్డి.




ఈ ఘనతను సాధించడానికి ఆరు నెలల సమయం సాధన చేసింది. అనుకున్నది సాధించి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. 2014 జూన్ 2 తారీఖున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. అప్పటి నుండి ఎనభై నాలుగు నెలలు కాలం అనగా జూన్ 2, 2021న ఈ ఘనత సాధించి గిన్నీస్‌బుక్‌లో చోటు సంపాదించుకుంది.

కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించి సాధన చేస్తున్న అక్క చెల్లెల్లు భవిష్యత్తుతో మరెన్నో ఘన విజయాలు సాధించాలని రెడ్డి జాగృతి అభిలాషిస్తుంది. ❉



## మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రా రెడ్డి జన్మదినం సందర్భంగా స్మారక న్యాసం

### కవర్ పేజీ కథనం

పట్లోళ్ల ఇంద్రారెడ్డి 4 అక్టోబర్ 1954 జన్మించారు. ఈయన భారతీయ రాజకీయవేత్త మరియు ఆంధ్రప్రదేశ్, మాజీ హోం మంత్రి. ఇంద్రారెడ్డి నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

తన పదవీకాలంలో, అతను విద్య మంత్రిగా, కార్మిక మరియు ఉపాధిమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ హోం వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.



అతను 1998 లో జై తెలంగాణ పార్టీని స్థాపించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలో కూడా ఉన్నాడు.

### జీవితం తొలి దశలో:

ఇంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో 1954 అక్టోబర్ 4 న జన్మించారు. ఇంద్రారెడ్డి సిటీ కాలేజీ నుండి M.A. మరియు ఉస్మానియా యూనివర్సిటీ నుండి LLB చదివారు.

### రాజకీయ జీవితం:

1985లో తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముందు ఇంద్రారెడ్డి తన గ్రామానికి సర్పంచ్‌గా ఉన్నప్పుడు తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఇంద్రారెడ్డి నాలుగు సార్లు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1985 లో మొదటిసారిగా తెలుగుదేశం పార్టీ టికెట్‌పై ఎన్నికయ్యారు మరియు ఎన్‌టి రామారావు క్యాబినెట్‌లో విద్య, కార్మిక మరియు ఉపాధి మంత్రిగా పనిచేశారు.

అతను 1989 మరియు 1994 సం॥ లలో తెలుగుదేశం పార్టీ టికెట్‌పై తిరిగి ఎన్నికయ్యారు. 1994-95 సమయంలో ఎన్‌టి రామారావు క్యాబినెట్‌లో ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి.

తెలుగుదేశం పార్టీలో ఆగష్టు 1995 సంక్షోభ సమయంలో, ఎన్ టి రామారావును తన అల్లుడు ఎన్. చంద్రబాబు నాయుడు పార్టీ, కుటుంబ తిరుగుబాటులో పడగొట్టినప్పుడు, ఇంద్రారెడ్డి ఎన్ టి రామారావుకు విధేయుడిగా ఉన్నారు.

1996 జనవరిలో ఎన్‌టి రామారావు మరణం తరువాత, రెడ్డి లక్ష్మీపార్వతి పార్టీ ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ (లక్ష్మీ పార్వతి) లో చేరారు, కానీ వెంటనే ఆమెతో విభేదించారు మరియు భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. భారత జాతీయ కాంగ్రెస్ టిక్కెట్‌పై సెప్టెంబర్ 1999 పోల్‌లో రాష్ట్ర అసెంబ్లీకి తిరిగి ఎన్నికయ్యారు.

**(తరువాత 29వ పేజీలో...)**

# ఆదర్శాలకు నెలవు - మానవత్వపు "కొలను"

జైల్ అంటే శిక్షాస్థలి అనే భావం నుండి శిక్షణా స్థలి అనేలా, క్షణికావేశంతో తప్పు చేసి, జైలు పాలయ్యేవారు తిరిగి సంఘజీవిగా జనంలో మనుగడ సాగించాలే తప్ప కర్కశ ధోరణితోనో, సంఘ వ్యతిరేకిగానో కాదంటూ మానవీయ పరిపాలనకు బాటలు వేసి, ఖైదీల మార్పుకు శ్రీకారం చుట్టిన మానవతా మూర్తి కొలను వెంకటేశ్వర్ రెడ్డి గారు. ఇలా మారిన మనుషులకు బంధువుగా, వారి కుటుంబాలకు ఆత్మ బంధువుగా నిలిచారు.



శిక్షణాకాలంలోనే 5 బంగారు పతకాలు సాధించిన ఆల్ టైం రికార్డ్, జైళ్ల శాఖలో కీలక మార్పులకు ఆద్యుడు.

ఉద్యమ సారథి కేసీఆర్ స్ఫూర్తితో మలిదశ తెలంగాణ ఉద్యమంలో యూనిఫాం సర్వీస్ జేఏసీ ఏర్పాటు. ఉద్యోగులు, ఖైదీల కుటుంబాల సంక్షేమానికి అవిశ్రాంత కృషి జైళ్ల శాఖకే వన్నె తెచ్చిన నిరంతర శ్రామికుడు. 1999లో ఏపీ జైల్ అధికారుల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికై, నిరాటంకంగా 15 సం॥లు తమ సేవలు అందించారు.

2009లో అఖిల భారత జైల్ అధికారుల సంఘానికి అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు. దేశంలో ఉన్న జైల్ సిబ్బంది కోసం వేదిక ఏర్పాటు చేసి, తోటి ఉద్యోగులపై ప్రేమాభిమానాలు చాటుకున్నారు. చర్లపల్లి జైలులో ఆర్గానిక్ ఫామింగ్‌ను పరిచయం చేసి, ఖైదీల ఆరోగ్యానికి, సమాజ సేవకు పాటుపడ్డారు.

2010లో ఈయన సలహా మేరకే జైళ్ల శాఖ ఆధ్వర్యంలో పెట్రోలు బంకులు మొదలయ్యాయి. వీటి ద్వారా జైళ్ల శాఖకు ప్రతి రోజు సుమారుగా 10 లక్షల ఆదాయం సమకూరుతుంది. 2010లో జైళ్ల శాఖలో మొదటిసారి ఖైదీలలో ఉన్న కళాత్మకతను వెలికితీస్తూ, వారిచే పేయింటింగ్స్ వేయించి, రవీంద్రభారతిలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన ఘనత కొలను వెంకటేశ్వర్ రెడ్డి గారి సొంతం.

జైళ్లశాఖలోగోను రూపొందిం చడంలో విశేష కృషి చేసిన ఘనత కూడా కొలను వెంకటేశ్వర్ రెడ్డిగారిదే జైళ్ల శాఖలో కానిస్టేబుల్ నుంచి ఐజీ వరకు అందరూ కంప్యూటర్ కోర్సులో నేర్చుకునేందుకు ప్రణాళిక. రెడ్డి హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి, పేద రెడ్డి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు చేయూతని ఇస్తున్నారు.

రెడ్డి బిజినెస్ నెట్ వర్క్ ను నెలకొల్పి, రెడ్డి వ్యాపారవేత్తలకు, నూతన వ్యాపార మార్గాలకు అవసరమైన శిక్షణ, వ్యాపారం వైపు ఆహ్వానిస్తూ యువతకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.

ఆ రెడ్డి గ్రూప్ ఫామింగ్ పేరుతో ప్రకృతి ఒడిలో నివాసయోగ్యమైన స్థలాలను అభివృద్ధి పరచడంతో పాటు ప్రకృతి సిద్ధంగా, కాలుష్యరహితమైన వాతావరణంలో గ్రూప్ ఫామింగ్ నెలకొల్పారు.

రెడ్డి జాతిలో సమైఖ్యత, సంక్షేమం గురించి, రెడ్డి జాతి అభివృద్ధికోసం రెడ్డి జాతిని ఒకే వేదికపైకి తెచ్చి రెడ్డి జేఏసీ ఏర్పాటు చేసిన ఘనత మన కొలను వెంకటేశ్వర్ రెడ్డి గారిదే. తమిళనాడులోని వెల్లూరులో

శిక్షణ పూర్తిచేసుకునే సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ఇచ్చే 7 మెడల్స్‌లలో 5 మెడల్స్ ఈయనకే దక్కడం విశేషం. ఇప్పటి వరకు ఆ రికార్డ్ ను మరెవరూ సాధించలేక పోయారు.

వరంగల్, అనంతపురం, మహబూబ్ నగర్, ముషీరాబాద్, చంచల్ గూడాలో డిప్యుటీ జైలర్ గా పనిచేసి 1988లో జైలర్‌గా ప్రమోషన్ పొందారు. 2006లో డీయస్పీగా, 2013లో ఎస్పీగా పదోన్నతి పొందారు. చర్లపల్లి సెంట్రల్ జైల్లో పర్యవేక్షణాధికారిగా విధులు నిర్వహిస్తూ జూన్ 2017లో పదవీ విరమణ చేశారు. పదవి విరమణ అనంతరం, రెడ్డి జాతి సంక్షేమం, అభివృద్ధి కొరకు నేను సైతం అంటూ... రెడ్డి బిజినెస్ నెట్ వర్క్ రెడ్డి హెల్ప్ లైన్, రెడ్డి గ్రూప్ ఫామింగ్ మరియు రెడ్డి జేఏసీ ఏర్పాటు చేయడం ద్వారా రెడ్డి జాతి అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఇవేగాక ఉన్నత ఆశయాలకు పేదరికం ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో ఉచితంగా కాంపిటేటివ్ పరీక్షలకు కోచింగ్, వసతి కల్పించి... ప్రగతి శిఖరాలకు చేర్చారు. రెడ్డి హాస్టల్‌లో అక్రమాలను ఎదురుతిరిగి ప్రశ్నించారు. పేద విద్యార్థులకు శిక్షణ, వసతి సదుపాయలతో సహా చూసుకుంటున్నారు.

రెడ్డి హక్కుల కోసం నిరంతరం అలుపెరుగని పోరాటం సాగిస్తున్న రెడ్డి జాగృతి సేవా భావానికి స్ఫూర్తిని అందించి, ప్రతీ రెడ్డి బిడ్డ సంక్షేమం కోసం, రెడ్డి హెల్ప్ లైన్ స్థాపించి ఎందరో రెడ్డి బంధువులకు నేనున్నాననే భరోసా కల్పించారు కేవీ రెడ్డి గారు.

❈

## రెడ్డి హెల్ప్‌లైన్

రెడ్డి హెల్ప్‌లైన్ స్థాపించి, ఎందరో రెడ్డి విద్యార్థులకు, వివిధ పరిస్థితులలో రెడ్డి బంధువులు ఎదుర్కొంటున్న సమస్యలకు మేమున్నామని భరోసా కల్పిస్తూ, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో తోడు నిలిచారు.

## రెడ్డి బిజినెస్ నెట్‌వర్క్

రెడ్డి యువత ఉద్యోగ అవకాశాలు లేక, ఉన్న పరిజ్ఞానంతో బిజినెస్ రంగంలో అడుగులేస్తున్న వేళ బిజినెస్ రంంలో లోతుపాతులను తెలుసుకోవడానికి అవసరమైన శిక్షణ, వ్యాపారరంగంలో కావలసిన సహకారాలను అందిస్తున్నారు.



## ఆర్గానిక్ ఫామింగ్

సకల సౌకర్యాలతో జీవనం సాగిస్తున్న ప్రశాంతత లోపించిన పట్టణ వాతావరణం నుండి దూరంగా , ప్రకృతిని ఏమాత్రం నష్టం కలిగించని రీతిలో నిర్మాణాలు చేపట్టే విధంగా ఆర్గానిక్ ఫామింగ్ విస్తరించిన వేళ ఆర్గానిక్ ఫామింగ్‌ని స్థాపించారు.

## రెడ్డి జాగృతి

రెడ్డి హక్కుల సాధనలో ముందుండి ఉద్యమాన్ని హక్కుల సాధన దిశగా నడిపించడానికి వెన్నుదన్నుగా నిలచి, రెడ్డి జాగృతి గౌరవాధ్యక్షులుగా కె.వి రెడ్డిగారు సేవలు అందిస్తున్నారు. ప్రతీ కార్యక్రమం ముందుకు నడిపించే ఊతమయ్యారు.

# అపర దాన కర్ణుడు – బుడ్డా వెంగళ రెడ్డి

బుడ్డ వెంకటరెడ్డి, కోవెల కుంటల తాలూకాలోని ఉయ్యాలవాడ లో నల్ల రెడ్డి, వెంకమ్మ దంపతులకు పద్దెనిమిది వందల ఇరవై రెండు లో జన్మించాడు. ఇతనికి చిన్నప్పటి నుంచి పేదప్రజల అన్నా, ఆపదలో ఉన్న సహాయ లను ఆదుకోవడం అన్న ఎంతో ఇష్టం. దారి దోపిడీలు చేసే దొంగలు సైతం ఇతని బోధనలు విని మంచిగా మారిపోయారని చెబుతారు.

బుడ్డ వెంకటరెడ్డికి అపరా దానకర్ణుడు అని పేరు. అతని దాతృత్వాన్ని కి గుర్తుగా అనేక సంఘటనలు జానపద గాథలలో బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఒక మండు వేసవిలో ఒక బ్రాహ్మణుడు వెంగల్ రెడ్డి ఇంటికి వచ్చి చాలా దాహంగా ఉంది. కొంచెం మజ్జిగ ఇవ్వమని కోరాడు అంట.



అదే సమయంలో పడుకొని ఉన్న వెంకటరెడ్డి భార్య లేవడానికి బద్ధకించి మజ్జిగ లేవు అని చెప్పిందట. దానితో బ్రాహ్మణుడు నిరాశతో వెళ్లిపోతుంటే అది చూసిన వెంగల్ రెడ్డి అతనిని ఆపి ఒక్క క్షణం అంటూ ఇంటిలోపలికి పోయి వెతికితే కొండ నిండుగా మజ్జిగ కనపడ్డాయి. దానితో జరిగిన తప్పు అర్థమై బ్రాహ్మణుని కాసేపు కూర్చోమని చెప్పి, అప్పటికప్పుడు వంట చేయించి, కడుపు నిండా అన్నం పెట్టడమే కాక, ఆవు దూడలను కూడా దానం ఇచ్చి పంపించాడు అంట. అలాగే ఒకనాడు బిచ్చగత్తె అయినా పకీరు స్త్రీ చినిగిన బట్టలతో రచ్చ బండ దగ్గర కూర్చున్న వెంకట్ రెడ్డి దగ్గరికి వచ్చి తనకు ఏదైనా ఒక పాత చీర దానం ఇవ్వమని వేడుకుంది. ఆమె దీనావస్థలో చలించిపోయి, ఇంటికి పోయి నేను ఇమ్మన్న అని చెప్పి తెచ్చుకో పో అని పంపించాడు.

కానీ ఇంటిలో అతని భార్య ఇప్పుడు పాత చీరలు ఏవి లేవు. ఇంకోసారి రా ఇస్తా అంటూ ఆమెను వెనక్కి పంపే సింది. విషయం తెలిసిన వెంగల్ రెడ్డి వెంటనే ఇంటికి వచ్చి పాత చీర లేకుంటే ఏమి కొత్త చీరలు ఉన్నాయి కదా అంటూ ఏకంగా పట్టు చీరే తీసుకొని వచ్చి బిచ్చగత్తె కు దానంగా ఇచ్చాడట.

ఒకనాడు బుడ్డ వెంకట్ రెడ్డి పని పడి పక్కనున్న గ్రామానికి రాత్రిపూట వెళుతూ ఉంటే, దారిలో కొందరు దొంగలు డబ్బు కోసం మారణాయుధాలతో దాడి చేసి చంప పోయారట. అప్పుడు వెంకటరెడ్డి మాత్రం భయపడకుండా చెరగని చిరునవ్వుతో దొంగతనం ఎంత తప్పు వారికి వివరించి చెప్పాడట. తాము చంప పోయింది, దానకర్ణుడు అయిన బుడ్డ వెంకటరెడ్డిని అని తెలిసి వాళ్ళు చాలా బాధ పడ్డారు అంట. వెంకట్రెడ్డి వాళ్ళతో మీ మొఖాలు చూస్తుంటే, ఎన్నాళ్ళ నుండో తిండికి మొహం వాచిపోయిన ట్లు తెలుస్తుంది, ముందు కడుపునిండా అన్నం తిందురు రండి అంటూ వాళ్ళని ఇంటికి తీసుకొని పోయి, కడుపు నిండా భోజనం పెట్టించి,

( తరువాత భాగం 20వ, పేజీలో )

# మన రెడ్ల చరిత్ర

సేకరణ: నల్లా సాయి రెడ్డి

**(2వ, భాగము)**

తమ్ముడు అన్నారెడ్డి కుమాళ్ళలో చురుకైన అనపోతారెడ్డిని ప్రోలయ వేమారెడ్డి దత్తు తీసుకున్నాడని అన్నవరం శాసనం చెబుతున్నది. అనపోతారెడ్డికి క్రీ.శ.1353లో రాజ్యభారం అప్పగించాడు. ఈయన అప్పటికే ప్రోలయ వేమారెడ్డికి సేనా నాయకుడు.

క్రీ.శ.1353 నాటికి శత్రురాజుల దాడులు నలువైపుల నుండి అధికమైనాయి. ఉత్తరం నుండి కళింగాంగులు, వాయువ్యం నుండి రాచకొండ వెలమలు, బహుమనీలు, దక్షిణం నుండి విజయనగర రాజులు, క్షత్రియులు, వెలమలు ఒకరి తరువాత ఒకరు అద్దంకి పైకి యుద్ధానికి రాగా వారందరినీ సమర్ధవంతంగా తిప్పికొట్టాడు. ఆయన పినతండ్రి మల్లారెడ్డి, మేనమామ నాగారెడ్డి గార్ల నుండి నేర్చిన యుద్ధవిద్య బాగా ఉపకరించింది.

ప్రతి సంవత్సరం యుద్ధాలు, గెలుపులు సాధించాడు. శాసనములలో అనపోతారెడ్డికి ''పట్టుపాలనకర్మణ'' అని విశేషణము ఉపయోగించబడినది. వినుకొండ, బెల్లంకొండ, కొండవీడు దుర్గములను శత్రుఅభేద్య దుర్గములుగా రచించెను. 1323 నాటి విప్లవంలో దేశంలో మహమ్మదీయుల చేతిలో వ్యవసాయము, వాణిజ్యము నశించెను. వాటిని మరల పునరుద్ధరించి అభయహస్తము నిచ్చాడు. వైదిక, స్మార్త, జ్యోతిష, ఆయుర్వేదాది విద్యలకు ప్రోత్సాహమిచ్చాడు. అందుచేత అనపోతారెడ్డి ప్రజారంజకుడైనాడు.

అనపోతారెడ్డికి మల్లన, సోమయ, కేతయమల్లీనాథవేమన మంత్రులుగా నుండిరి. మల్లన రామామాత్రప్రగడ వంశంలోనివాడు. సోమయ మంత్రి



శ్రీ వీరభద్రస్వామి దేవాలయం, మోటుపల్లి

మోటుపల్లి రేవును అభివృద్ధిలోనికి తెచ్చి ఎగుమతి, దిగుమతుల సరళీకృతం చేసి ఒక శాసనస్తంభం వేయించాడు. కేతయ మల్లినాథ వేమన అనపోతారెడ్డి కులక్రమాగతమైన మంత్రి సేనాపతి. ఇది చాల ముఖ్యమైన సరళి. ఈయన అనపోతారెడ్డికి కుడిభుజము. అల్లాయుద్దీన్ బహమనీ దండయాత్రలో పాల్గని వారిని ఓడించి తరిమికొట్టినాడు. ఈతడు ధరణికోట దుర్గమును పాలించుచుండెను. అమరేశ్వరుని పున్ణప్రతిష్ఠాపన ఈతనిచే చేయబడెనని 1360నాటి అమరావతి శాసనం చెబుతుంది. క్షత్రియులు, వెలమలు ప్రతిఘటించగా వారిని జయించుటకు ఈయన ప్రతి సంవత్సరం ఏదో ఒక

యుద్ధం చేయవలసి వచ్చింది. అన్నింటా గెలిచాడు.

మోటుపల్లి రేవు నుండి నౌకలపై వ్యాపారం బాగా సాగింది. మోటుపల్లి రేవుకు ముకుళపురం అని పేరుండేది. మోటుపల్లి రేవు నుండి విదేశాలతో వ్యాపారం ఎక్కువగా జరుగుతుండినది. శత్రురాజులు, సముద్రపు దొంగల బెడద ఎక్కువై వ్యాపారులకు ఎగుమతి, దిగుమతి వ్యాపారానికి వారి వ్యాపార వస్తువులు, ఆస్తులకు భయం గల పరిస్థితి వచ్చి వ్యాపారులకు అధిక రక్షణ కలిగించవలసి వచ్చింది. మోటుపల్లి ద్వారా విలువైన వజ్రాలు, వస్త్రాలు, ధాన్యం, సుగంధ ద్రవ్యాలు, నగలు, గుర్రాలు, ఏనుగులు వగైరా వ్యాపారం జరుగుతుండేది.

అంతకు మునుపే మోటుపల్లి రేవు ద్వారా వ్యాపారం గణనీయంగా ఉండి క్రీ.శ. 1244లో కాకతీయ గణపతిదేవుడు వ్యాపారుల కోసం వ్యాపారం కోసం అభయశాసనాన్ని మోటుపల్లిలో వేశాడు. వారి పాలన అనంతరం తిరిగి అనపోతారెడ్డి తన పాలనలో క్రీ.శ. 1358లో అభయశాసనాన్ని పునరుద్ధరించి, సంస్కృతం, తెలుగు, తమిళం భాషలలో మరొక అభయ శాసనాన్ని వేయించాడు.

వాటిని ఇప్పటికీ మోటుపల్లిలోని వీరభద్రాలయ మండపం రెండు స్తంభాలపై చూడవచ్చు. వ్యాపార సంబంధ విషయాలలో ఆరితేరిన సోమయ మంత్రి సలహాలు పాటించాడు అనపోతారెడ్డి ఆ శాసనంలోని వివరాలను బట్టి మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఇలా తెలిపారు. "మోటుపల్లి వచ్చి స్థిరపడి వ్యాపారం చేయాలనుకున్న వర్తకులకు సదుపాయాలను కల్పిస్తూ ప్రకటన జారీచేశాడు. అలాగే ఇతర రేవుల వర్తకులకీ, ద్వీపాంతర వర్తకులకీ వ్యాపార సౌకర్యాలు కల్పించాడు. ఎగుమతి దిగుమతులకు సుంకాన్ని నిర్దేశించాడు. శక సం. 1280లో అంటే క్రీ.శ. 1358లో విడుదలైన ఈ పత్రాన్ని మోటుపల్లి వీరభద్రస్వామి దేవాలయ మంటప స్తంభంమీద, తమిళ, తెలుగు భాషల్లో చెక్కించాడు" అని తెలిపాడు.

మల్లంపల్లి సోమశేఖర శర్మ, వి.వి. సుబ్బారెడ్డి మొదలైన చరిత్రకారులు వాటి చిత్రాలను తీయించి గ్రంథాలలో భద్రపరిచారు. అప్పటి పత్రాలన్నీ తెలుగు భాషలోనే ఉన్నాయని మల్లంపల్లి సోమశేఖర శర్మగారు సాక్ష్యాధారాలను పరిశీలించి అభిప్రాయం ఖాయపరిచారు. వ్యాపార స్వేచ్ఛను ఇచ్చాడు. కొన్ని పన్నులను రద్దు చేశాడు. దిగుమతి సుంకాలను తగ్గించాడు. అప్పటి వ్యాపార పత్రాలను చూస్తే మోటుపల్లి ద్వారా వ్యాపారం చేసేవాళ్ళలో ఎక్కువమంది తమిళు లని తేలింది.

రెడ్డిరాజుల కాలంలో అవచిదేవయ, తిప్పయశెట్టి కుటుంబం గొప్ప నౌకా వాణిజ్యం జరిపిన కుటుంబం. చైనా, సింహళం,గోవా, పంజార, జలనోంగి మరితర దేశాలు, ద్వీపాలతో పట్టుబట్టలు, ఏనుగులు, మణులు, గుర్రాలు, కస్తూరి, కర్పూరం, చందనం, కుంకుమ రజం మొదలైన వాటిలో వ్యాపారం ఎక్కువగా జరిగింది. రెడ్డి రాజ్యం సిరిసంపదలతో తులతూగింది.అనపోతారెడ్డి ఆస్థానంలో బాలసరస్వతి అనే కవీశ్వరుడున్నాడు. ఎర్రన ఈయన ఆస్థాన కవులలో ఒకరు.

అనపోతారెడ్డికి సైన్య సమీకరణ, దుర్గనిర్మాణం, రక్షణ వ్యూహాల్లో మంచి అనుభవం వుంది. యుద్ధాలలో విజయ పరంపరల వలన ఈయనకు "ద్వీపవిజేత" "వీరాన్నపోత" బిరుదనామాలచ్చాయి.

**తరువాతి వచ్చే సంచికలో...**

# చరిత్రకు నిలువెత్తు నిదర్శణం - కొండారెడ్డి బురుజు

రాయలసీమ ముఖద్వారం, చరిత్రకు నిలువెత్తు దర్పణం,చారిత్రక నిర్మాణ వారసత్వం, కొండారెడ్డి బురుజు...! ఈ కొండారెడ్డి బురుజుని ఎప్పుడు ఎవ్వరు నిర్మించారు అని చెప్పడానికి కచ్చితమైన శాసనాలు...లిఖిత ఆధారాలు లభ్యం కావడం లేదు. పరిశోధకులు నేటికిని అన్వేషిస్తూనే ఉన్నారు. ఒక చరిత్రకారుల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకే సామాన్య ప్రజల్లో గందరగోళం నెలకొని ఉన్నది. ఈ బురుజును కృష్ణరాయల కాలంలో వారి వంశస్థులు నిర్మించినట్టుగా కొందరు చరిత్రకారులు ఆధారాలు చూపెడుతున్నారు. ఈ ఆధారాలను మరికొందరు చరిత్ర కారులు తోసి పుచ్చుతున్నారు.

### ఇక వివరాల్లోకి వెళ్తే...

1503 నుండి 1509 వరకు కందనవోలు ప్రాంతాన్ని కృష్ణరాయల సోదరుడు తుళువ వీరనరసింహరాయలు పాలిస్తున్న సమయంలో ఈ నిర్మాణం జరిగి ఉండవచ్చనేది ఒక అంచనా. ఎందుకంటే వారి పాలనా సమయంలోనే ఇప్పటి కర్నూలు కందనవోలు ప్రాంతంగా చరిత్రలో కనిపిస్తుంది. కాగా కందనవోలు పేరు కనిపించినంత మాత్రానా అది ఆధారం కాదు అనేది వాదన.

నిర్మాణ శైలి , పురావాస్తు శాఖ అంచనా, వీటి ఆధారంగా కొండారెడ్డి బురుజు 500-600 సంవత్సరాల క్రితం నిర్మించబడింది. ఈ కాలానికి సంబందించిన చరిత్రలో వివిధ కోటలు, వాటి నిర్మాణం వెనుక కథలు, చాలా వివరించబడ్డాయి. కానీ ఆ చరిత్రలో ఎక్కడా కూడా "కొండారెడ్డి బురుజు" పేరు కనబడదు. ఈ పేరు కారణంగానే బురుజు చరిత్రపై గందరగోళం నెలకొని ఉన్నదని చరిత్ర కారులు ఏక త్రాటి మీద అభిప్రాయపడ్తున్నారు.

1509 నుండి 1529 వరకు శ్రీకృష్ణదేవరాయలు తన స్వర్ణ యుగాన్ని కొనసాగించిన తర్వాత ...రాయల సోదరుడు పినతల్లి కుమారుడు అచ్యుతరాయలు విజయనగర సామ్రాజ్య సింహాసనాన్ని అధిష్టించి 1529 నుండి 1542 వరకు పాలన కొనసాగించాడు. ఈ పాలనా సమయంలో కందనవోలు ప్రాంతంలో తమ యుద్ధతంత్రంగా శత్రు దుర్భేద్యంగా ఒక కోటను నిర్మించారనేది కూడా ఒక అంచనా..!

### ఆనాటి పాలనా వైభవం ఆధారంగా...

తుళువ వంశస్థులే ఈ కట్టడాన్ని నిర్మించారు అని చరిత్రకారులు ఖచ్చితంగా నిర్ధారణ చేయలేదు కానీ ఒక ప్రాథమిక అంచనాకు మాత్రం వచ్చారు.

విజయనగర సామ్రాజ్య పాలకులు శత్రువులను గమనించేందుకు వీలుగా ఈ బురుజును ఎత్తుగా కట్టుదిట్టమైన వ్యూహ రచనగా నిర్మించారు. కొండారెడ్డి బురుజు ఒక్కటే ఇప్పటికీ చెక్కు చెదరక పటిష్టంగా వుండగా మిగతా మూడు శిథిలం అయ్యాయి. వీటిలో ఒకటి ఎర్రబురుజు. ఇది విక్టోరియా థియేటర్ పక్కన ఉంటుంది. మరొకటి కుమ్మరి వీధి దగ్గర వున్న రామానాయుల బురుజు...ఇంకొకటి సాయిబాబా ఆలయం పక్కన వున్న బురుజు. మొత్తం ఈ నాలుగు కోటలు కందనవోలు పట్టణానికి నలుదిశలా నిర్మించారు.

### అసలు ఈ కొండారెడ్డి ఎవరు...?

మరి రాయల కాలంలో నిర్మించిన కోటకు కొండారెడ్డి బురుజు అనే పేరు ఎందుకు వచ్చిందనేది

వివరిస్తే....ప్రచారంలో చాలా కథలు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని బీజాపూర్ సుల్తాన్ అబ్దుల్ వహబ్(1602-1618). పాలిస్తున్నాడు. ఈ సుల్తాన్‌ను కొండారెడ్డి ధిక్కరించాడు. ఈ కారణంగా కొండారెడ్డి మీద సుల్తాన్ దాడి చేసి ఓడించి ఈ కోటలో వున్న చెరసాలలో బంధించాడు. కొండారెడ్డి అదే చెరసాలలో తనువు చాలించాడు కాబట్టి ఆ కోటను అప్పటి నుండి కొండారెడ్డి కోటగా పిలుస్తూ వచ్చారనేది ప్రతీతి.

ఆంగ్లేయులు భారతదేశాన్ని పాలిస్తున్న సమయంలో కర్నూలు పక్కన అలంపురంలో కొండారెడ్డి అసామి ఉండేవాడు. అతడు పరమ దేశభక్తుడు. ముందుండి ప్రజల్లో జాతీయభావాలను పెంపొందించడం మొదలెట్టాడు. ఆ కారణంగా ఆంగ్లేయులు అతడిని కోటలో బంధించి చిత్రహింసలకు గురి చేసారు. అయినా కొండారెడ్డి మారలేదు. ఆంగ్లేయుల హింసలకు అక్కడే మరణించాడు. అందుకే ఆ కోటకు కొండారెడ్డి కోట అనే పేరు వచ్చింది. అదే కాలక్రమంలో కొండారెడ్డి బురుజు అయ్యింది.

## కొండారెడ్డి బురుజు గురించి కథనాలు...


ఇదే క్రమంలో కర్నూలు పక్కన కల్లూరులో కొండారెడ్డి అనే ఒక వీరుడు ఉండేవాడు. అంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసేవాడు. ఆంగ్లేయులు దోచుకున్న సొమ్మునే తిరిగి తన అనుచరులతో కలిసి దొంగతనం చేసి, ప్రజలకు పంచేవాడు . అతడిని దొంగగా చిత్రిస్తూ ఆంగ్లేయులు పట్టి కోటలో బందించారు. ఇట్లా కొండారెడ్డిని బంధించడం వల్ల స్థానిక ప్రజలు కోటను కొండారెడ్డి కోటగా పిలిచారు. ఇది కాల క్రమంలో కొండారెడ్డి బురుజుగా పేరు గాంచిందనేది మరికొందరి వివరణ. మరొక గాథ ప్రకారం కర్నూలు దగ్గర పాణ్యం ప్రాంతంలో కొండారెడ్డి అనే భూస్వామి ఉండేవాడు. బీద సాదలను ఆదరించేవాడు. పాణికేశ్వరస్వామిని ఆరాధించేవాడు. ఈ క్రమంలో తురక రాజులు ఆ ప్రాంతంలోకి ప్రవేశించి హిందూ స్త్రీలను చెరబడుతూ, మత మార్పిడులకు తెగబడ్డారు. అది నచ్చని కొండారెడ్డి తురకలను ఎదురిస్తూ... పాణికేశ్వరస్వామిని తలుచుకుని దొరికిన తురకల చేతులు నరికి వేస్తాడు.


భీభత్సం గమనించి సాహెబ్ అనే తురకరాజు తన సైన్యంతో వచ్చి కొండారెడ్డిని బంధించి తీసుకు వెళ్లి కోటలో శిరిచ్ఛేధనం గావిస్తాడు. అప్పటి నుండి కోట కొండారెడ్డి బురుజుగా పిలవబడింది.

## రహస్య సొరంగమార్గం

కర్నూలు నుండి 52 కి.మీ దూరాన ఉన్న గద్వాలకు బురుజు నుండి సొరంగ మార్గం ఉన్నది.







తుంగభద్రా నది ప్రాంతం నుండి ఈ సొరంగమార్గం ఉన్నట్టుగా తెలుస్తున్నది.

గద్వాల పాలకుల్లో ఒకరైన నల్లా శోభనాద్రి లేదా పెదసోమ భూపాలుడు లేదా రాజా సోమశేఖర ఆనందరెడ్డి నిర్మించిన గద్వాల్ కోటకు ఈ సొరంగ మార్గం అనుసంధానం అయి వున్నది. శోభనాద్రి వారిని ప్రజలు సోమనాద్రిగా పిలుచుకునేవారు. నేటికినీ ఇదే పేరు స్థిరమై వున్నది. వీరి కాలం 1663 నుండి 1712 వరకు కొనసాగింది. ముస్లిం దురాక్రమణదారుల నుండి తప్పించుకోవడం కోసం 17వ శతాబ్దంలో శోభనాద్రి ఈ సొరంగాన్ని విరివిగా ఉపయోగించే వాడుగా తెలుస్తున్నది..అయితే కొన్ని ప్రతికూల పరిస్థితుల కారణంగా 1901 లో ప్రభుత్వం ఈ సొరంగ మార్గాన్ని మూసివేసినది. కోట ఎవ్వరు నిర్మించినప్పటికీ కొండారెడ్డి పేరు కోటకు స్థిరపడిపోయింది. ఆ కొండారెడ్డి ఎవ్వరు అయినప్పటికీ అతడు కారణజన్ముడే. అందుకే అతడి పేరు తరతరాల్లో నిలిచిపోయింది. జానపద కథలు గాథలు గేయాలను అనుసరించి, పరిశోధకులు చరిత్రకారులు ఖచ్చితంగా నిర్ధారణ చేయకపోయినా ఒక అంచనాకు వచ్చినా ప్రజల సందేహాలు నివృత్తి అవుతాయనేది

## మన వేమన శతకం – భావితరాలకు నేర్పిద్దాం

**అల్పుడెపుడుబల్కు నాడంబరముగాను**
**సజ్జనుండు బల్కు చల్లగాను**
**కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** తక్కువ బుద్ధి గలవాడు ఎప్పుడూ గొప్పలు చెప్పుచుండును. మంచి బుద్ధి గలవాడు తగినంత మాత్రమునే మాటలాడును. కంచు మ్రోగినంత పెద్దగా బంగారం మ్రోగదు కదా! అని భావం.

**ఉప్పు కప్పురంబు నొక్క పోలిక నుండు**
**చూడచూడ రుచుల జాడ వేరు**
**పురుషులందు పుణ్య పురుషులు వేరయా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** ఉప్పు, కర్పూరం చూడటానికి ఒకే విధంగా కనిపించును. కానీ పరిశీలించి చూసినచో వాటి రుచులు, గుణములు వేరు వేరుగా ఉండును. ఆ విధంగానే మానవులందరూ ఒకే విధంగా అవయవ లక్షణములు, ఆకారములు కలియున్ననూ మామూలు మనుషుల కంటే గొప్పవారి లక్షణములను పరిశీలించి తెలుసుకొనగలిగినచో అవి విలక్షణముగా ఉండునని భావం.



**గంగిగోవు పాలు గరిటెడైనా చాలు**
**కడివెడైన నేమి ఖరము పాలు**
**భక్తిగలుగు కూడు పట్టెడైనను చాలు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** ఓ వేమా! మంచి ఆవు పాలు కొంచమైనా ఉపయోగంగా ఉండును. కానివి కడవ నిండా ఉన్న గాడిద పాలు పని ఏమి? భక్తితో పెట్టిన భోజనం కొద్దిగా అయినా చాలును కదా! అని భావం.

https://reddyjagruthi.org.in/mana-vemana/ వెబ్‌సైట్‌లో మన వేమన విభాగంలో చూడండి.

# కన్‌స్ట్రక్షన్ రంగంలో రెడ్డి ఆడబిడ్డ... మరికంటి భవానీ రెడ్డి

సవాళ్లకు ఎదురీదడం ఆమెకు అలవాటు. అందుకే ఆడవాళ్లకు యాక్సెస్‌లేని ఆటోమోబైల్ రంగంలోకి అడుగుపెట్టింది. మెకానికల్ ఇంజనీరింగ్ చదివి.. ఆర్టీసీలో పనిచేసింది. అడుగు ముందుకు పడకుంటే అభివృద్ధే లేదు. అందుకే ఎడతెగని ప్రయాణం చేసింది. ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గానూ పనిచేసింది. మహిళలే లేని కన్‌స్ట్రక్షన్ రంగాన్ని ఎంచుకుని చాలెంజింగ్‌గా దూసుకుపోతోంది మరికంటి భవాని.

మెదక్ జిల్లా , కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ ముద్దుబిడ్డ. సమాజం పట్ల బాధ్యత.. సేవ చేయాలన్న దృక్పథం ఉన్న మనిషి. "చెట్టు పచ్చగ ఉంటే దానికింద ఒక పదిమంది చేరుతరు. పదిమందికి సేదదీర్చే పచ్చని చెట్టులా నేనూ ఉండాలనుకుంటున్నదే ఆశయం.



**మహా ప్రస్థానం:**

భవానిది నాగిరెడ్డిపల్లిలోని వ్యవసాయ కుటుంబం. తల్లి శారద, తండ్రి నాగిరెడ్డి, ఒక అక్క,తమ్ముడు. సంతోషమైన కుటుంబం. కానీ కరువు ప్రాంతం. తండ్రి ఊరికి పెద్ద పటేలేగానీ.. ఆర్థికంగా అంతంత మాత్రమే. అందుకే ఆ కుటుంబం మొదటినుంచి పాడిని నమ్ముకున్నది. బర్ల పాలమీద పిల్లలను చదివించారు. దానివెనుక భవానీ వాళ్లమ్మ పట్టుదల ఉంది. ఆ రోజుల్లోనే తాను ఇంటర్ చదువుకుంది. డాక్టర్ కావాలనుకుంది. కానీ... ఇంటర్మీడియట్ మధ్యలోనే పెళ్లి చేశారు. చదువాగిపోయింది. డాక్టర్ కావాలన్న ఆమె కల కలగానే మిగిలిపోయింది. అందుకే పెద్ద కూతురును డాక్టర్ చేయాలని, భవానీని ఇంజనీర్‌గా చూడాలని ఆశించింది. అందుకు తగ్గట్టుగానే భవానీ పెరిగింది. ఎంత కష్టపడైనా బాగా చదువుకోవాలని, కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని నిర్ణయించుకుంది. టెంత్ తరువాత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ రాసింది. అక్క ప్రోత్సాహం మేరకు.. అమ్మాయిలే లేని ఆటోమొబైల్ బ్రాంచ్ ఎంపిక చేసుకుంది.

**కఠినమైన శిక్షణ...**

డిప్లొమా అయిపోగానే సిద్ధిపేట్ డిపోలో జాబ్ వచ్చింది. అప్పటిదాకా అమ్మాయిలు అడ్మిన్, స్టోర్స్‌లో, కండక్టర్స్‌గా మాత్రమే ఉన్నరు. మెకానికల్‌లో అస్సలే లేరు. మెకానిక్‌లు అందరు మగవాళ్లు, పెద్దవాళ్లు. భవానీని ఆడపిల్లేగా అన్నట్టు చూసేవాళ్లు. ఎక్కడున్నా తనదైన ముద్ర వేయడం భవానీ ప్రత్యేకత. జ్ఞానం గౌరవాన్ని తెచ్చి పెడుతుందని నమ్మింది. ఫలితం.. ఆమె నాలెడ్జ్‌ను చూసే గౌరవం ఇచ్చారు. ఆర్టీసీలో ఉద్యోగం... జీవితానికి ఇంకే కావాలి.. అనుకుంటే అక్కడే ఉండేదేమో. కానీ ఓయూలో ఇంజనీరింగ్ చదవాలని... మెకానికల్ ఇంజనీరింగ్‌లో చేరింది.

చదువుకోవడానికి అక్క, తమ్మునితో కలిసి హైదరాబాద్‌లో ఉండేది. పొద్దున్న జాబ్‌కు సిద్ధిపేట్ వెళ్ళి సాయంత్రానికి హైదరాబాద్ వచ్చి...తొమ్మిది

వరకు కాలేజ్. ఇలా నాలుగేళ్లు చాలా కష్టపడింది. మెకానికల్ కోసం వన్ ఇయర్ ట్రైనింగ్. టాటా, అశోక్‌లేలాండ్ కంపెనీల్లో కఠినమైన శిక్షణ. నట్లు, బోట్లు, ఇంజన్, గేర్‌బాక్స్ నుంచి.. బస్సు విప్పి.. మళ్లీ మొత్తం సెట్ చేసేంత ట్రైనింగ్. దీంతో ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ కాలేజీకి వెళ్లలేకపోయింది. థర్డ్ ఇయర్‌లో ఉన్నప్పుడు సెకండియర్ సబ్జెక్టులు కూడా కలిపి 21 సబ్జెక్టులు ఒకేసారి రాసింది. ఆమెలోని పట్టుదలకు అది ఓ నిదర్శనం. భవానీతోపాటు వాళ్లక్క కూడా కష్టపడింది. తను ఎమ్మెస్సీ చేస్తూనే... జాబ్ చేస్తూ చదువుతున్న చెల్లెకు ఇబ్బంది కాకూడదని చెప్పి.. అన్ని పనులు తనే చూసుకునేది.

## విదేశీ పయనం...

కడుపు గాలితే ఏదైనా ఒకటి సాధించాలన్న కసి, పట్టుదల వస్తది. ఆస్తులు పాస్తులు ఉన్నయి... పొలాలు ఉన్నయి. కానీ 80 నుంచి 97 దాకా కరువు ఎక్కువగా ఉండే. అందుకే తన ఇంటికే కాదు... ఊరికేదయినా చేయాలని, ఐడియల్‌గా ఉండాలని అనుకుంది భవానీ. చుట్టాలంతా వెళ్లి అమెరికాలో స్థిరపడుతున్నారు. తానూ వాళ్లలాగే విదేశాలకు వెళ్లాలనుకుంది. డిగ్రీ అయిపొయ్యింది. ఆరువేల రూపాయల జీతం. కానీ ఈ మాత్రంతోనే తాను అనుకున్నవన్నీ సాధించలేదు. అందుకే ఇంకా చదవాలని నిర్ణయించుకుంది. ఆలోపే పెళ్లి. భర్త హన్మంతరెడ్డికి ఇన్ఫోటెక్‌లో జాబ్ అయినా ఆయన భవానీ ఆకాంక్షను పక్కన పెట్టలేదు.

ఎమ్ఎస్ చేయడం కోసం... ఇద్దరూ ఆస్ట్రేలియా పయనమయ్యారు. కష్టాన్ని నమ్ముకుంటే అదృష్టం దానంతట అదే వస్తుంది. అందుకే ఎమ్ఎస్ సెకండ్ ఇయర్‌లో ఉండగానే అక్కడ ప్రభుత్వ కంపెనీ 'ఆస్‌గ్రిడ్'లో జాబ్ వచ్చిందామెకు. భార్యాభర్తలిద్దరూ... ఒకే కంపెనీలో సమాన హోదాలో తొమ్మిదేళ్లపాటు పనిచేశారు. ఆస్ట్రేలియాలో వర్కింగ్ ఎన్విరాన్‌మెంట్ చాలా బాగుంటుంది. డిగ్నిటీ ఆఫ్ లేబర్ ఉంటుంది. అమ్మాయిలన్న చిన్నచూపు అస్సలే లేదు. అది ఆమెను మరింత ముందడుగు వేసేలా చేసింది.

## సక్సెస్‌ఫుల్ ఎంట్రపెన్యూర్...

తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయం... ఆస్ట్రేలియన్ తెలంగాణ వాసులంతా ఒక్కటై... 'ఆస్ట్రేలియన్ తెలంగాణ ఫోరమ్' ఏర్పాటు చేసుకున్నారు. భవానీ ఫౌండర్ మెంబర్. తెలంగాణ నుంచి ఆస్ట్రేలియా వచ్చిన వాళ్లకు సహాయం చేయడం. అకామిడేషన్ ఇవ్వడం, గైడెన్స్ ఇవ్వడం, ఉద్యోగాలు ఇప్పించడం. అన్నింటికీ మించి తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను మరవకపోవడం. 25 మందితో స్టార్ట్ చేసిన ఫోరమ్ ఇప్పుడు వేల మందికి చేరింది. అక్కడ ఉండగానే ఇక్కడి గ్రామాల్లోని స్కూళ్ల అభివృద్ధికోసం... తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్‌తో కలిసి పనిచేసింది భవాని. '

ఎన్ని రోజులని విదేశాల్లో ఉంటాం. అందుకే గతేడాది తిరిగి ఇండియాకు వచ్చింది. కొన్ని నెలలపాటు ఉద్యోగం చేసి.. తరువాత 'శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ' ప్రారంభించింది. కన్‌స్ట్రక్షన్ రంగంలో వన్ ఓన్లీ ఉమెన్. ఆ కంపెనీ ద్వారా వందమందికి ప్రత్యక్షంగా ఉపాధిని కల్పిస్తోంది. అంతేకాదు ఏడాదిలోనే పదికోట్ల టర్నోవర్ సాధించి సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదిగింది. ఏం చేశామన్నది ముఖ్యం... ఎంత సంపాదించామన్నది కాదు... సమాజానికి ఏం చేశామన్నది ముఖ్యం. అందుకే ఇండియాకు రాగానే తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ – ఇండియాతో కలిసి పనిచేయడం మొదలుపెట్టింది. జనరల్ సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్నది. గతేడాది

ఎక్కువగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులకు భరోసా ఇవ్వడం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం కోసం... టీడీఎఫ్‌తో కలిసి మూడు జిల్లాలు తిరిగింది. నిర్మల్, సిద్ధిపేట్, మహబూబ్‌నగర్‌లలో, జిల్లాకో పదిమంది రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించింది. అంతేకాదు... డిజిటల్ విలేజ్‌లో భాగంగా తన అత్తగారి ఊరును దత్తత తీసుకుంది. ఇప్పుడు అన్నీ ఆన్‌లైన్ అయిపోయినయి.

విద్యార్థుల అప్లికేషన్స్ నుంచి... ఏది నేర్చుకోవాలన్న ఇంటర్నెట్ అవసరం అవుతోంది. పిల్లలకు ఈ పరిజ్ఞానం అందించేందుకు ఇంటికొక్కరి చొప్పున వందమంది స్టూడెంట్స్‌కు ట్రైనింగ్ ఇస్తున్నారు. ట్రైనింగ్ ఖర్చులన్నీ తనే చూసుకుంటుంది. ఊర్లో ఒక్కరిద్దరు మంచిగైనా ఊరంతా బాగుపడుతుందని నమ్ముతుందామె. అమ్మాయిలకు సౌకర్యాలు తక్కువ. ఇంట్లో నలుగురు పిల్లలుంటే... ఆడపిల్లలను పక్కనపెట్టి... అబ్బాయిలనే చదివిస్తారు తల్లిదండ్రులు. అలాంటి చిన్నచూపు వద్దని... వర్ధన్నపేట మండలం కల్లెడకు చెందిన ఇద్దరు అమ్మాయిలను దత్తత తీసుకుంది. వారు ఎంత వరకు చదివితే అంతవరకు చదివించాలనుకుంటోంది.

### స్ఫూర్తిదాయకం...

ఎవరో ఒకరు వేసిన దారిలో నడవడం సులభం. కానీ... ముందు ఆ తొవ్వతీయడానికి, మునుం పట్టడానికి ఎవ్వరు రారు. తనూ అలాగే ఆర్టీసీలోనే ఉండి ఉంటే... ఇప్పుడు నెలకు ఇరవై, ముప్పైవేలు సంపాదిస్తుండే. 'నా పిల్లలు, నా కటుంబం' అన్నట్టు ఉంటుండె. రిస్క్ అయినా ఉద్యోగం వదిలి ముందడుగు వేసింది. ఎంతో ఎక్స్‌పోజర్ పెరిగింది. సమాజం పట్ల బాధ్యత, ఎంతో కొంత సేవ చేయాలన్న స్పృహ వచ్చింది. ఇప్పుడు కుటుంబం, వ్యాపారం, సేవ ... బ్యాలెన్స్ చేసుకుంటూ దూసుకుపోతున్న భవానీ.. ఈ తరం అమ్మాయిలకు స్ఫూర్తిదాయకం.

### పాలసీ తీసుకురావాలి

నేనే కాదు... తెలంగాణకు ఎంతో కొంత సేవ చేయాలనుకుంటున్న ఎన్ఆర్ఐలు ఎంతో మంది ఉన్నరు. వాళ్లు ఫండ్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నరు. కానీ ఇచ్చిన ఫండ్స్‌ను సరిగ్గా ఖర్చు పెడుతున్నరా? లేదా తెలియాలంటే... కచ్చితంగా ఓ సెల్ ఉండాలి. అందుకే ఎన్ఆర్ఐ సెల్ పెట్టాలని, ఓ పాలసీ తీసుకు రావాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నం. సెల్ పెడితే... చాలా మంది ప్రవాసులు ముందుకొస్తరు.

తమ గ్రామాల అభివృద్ధికి పనిచేస్తరు. ఇప్పటికే ఆంధ్ర ప్రభుత్వం ఎన్ఆర్ఐ కో ఆర్డినేటర్లను ఇద్దరినీ నియమించింది. ఒకరు మిడిల్‌ఈస్ట్ చూస్తుండగా.. మరొకరు యూఎస్ ప్రాంతంలో పనిచేస్తున్నారు. అలాగే తెలంగాణలో ఒకరిని నియమిస్తే.. ఒక పాలసీ తీసుకొస్తే బాగుంటుంది.

### బాగా చదవాలి

'ఎడ్యుకేషన్ మేక్స్ డిఫరెన్స్' నేను నమ్మే సిద్ధాంతం. అమ్మాయిలకు ఎన్ని సమస్యలైనా ఉండనీ.. కష్టపడి చదువుకోవాలి. చదువుకుంటేనే మనం బాగుంటం. ఇల్లు బాగుంటుంది. ఆర్థికంగా బలపడితే... మన బంధువులు, చుట్టుపక్కలు, తరువాత ఊరు మెరుగవుతుంది. ఇరవై ఏళ్ల కిందట ఇన్ని అవకాశాలు లేవు. . జీరోనుంచి స్టార్ట్ చేయడం కష్టం. చెట్టు పచ్చగా ఉంటే పదిమంది దాని కింద చేరుతరు. అమ్మాయిలు అట్లా చెట్టులా ఎదగాలి. ❋

రాజకీయ ప్రస్థానం గురించి వచ్చే సంచికలో

**( 11వ, పేజీ తరువాత భాగం )**

పాపం ఇళ్ళ దగ్గర మీ పెళ్ళాం బిడ్డలు ఆకలితో ఎంత బాధ పడుతున్నారో ఏమో అంటూ తల ఒక బియ్యం మూట దారి ఖర్చుల కోసం కొంచెం డబ్బులు ఇచ్చి పంపించాడు అంట, దాంతో మరల వాళ్ళు ఎప్పుడు దొంగతనాల జోలికి వెళ్ళలేదు అని





చెప్పుతారు.

ఇలా జానపద గాథలలో వెంకటరెడ్డి దాతృత్వాన్ని, మంచితనం గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. కానీ ఇవన్నీ ఒక ఎత్తయితే, దాత కరువులో అతడు చేసిన దానధర్మాలు మరో ఎత్తు. అతన్నిమహోన్నతడిగా నిలబెట్టింది. సంఘటనని.

కర్నూల్ ప్రాంతానికి కరువు తాకిడి మాములే. పూర్తిగా వర్షాధార మైన ప్రాంతం. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి అయినా కరువు బారిన పడేది పద్దెనిమిది వందల డెబ్బై ఆరు ప్రాంతంలో వచ్చిన ధాతు ఒకరు అత్యంత భయంకరమైనది. మనుషులు తిండి లేక చిక్కిపోయి చర్మం ఒంటికి అతుక్కుపోయి డొక్కలు కనపడటం తో దీనికి డొక్కలు కరువు అని పేరు వచ్చింది.

ఆకలికి తట్టుకోలేక పాపం జనాలు చెట్ల తెరలు వీళ్ళనే కాక మెత్తని జల్లెడ పట్టిన నల్లరేగడి మణులు కూడా తిన్నారు. పశువులకు గడ్డి లేక తుడిచిపెట్టుకు పోయాయి. జనం వలస బాట పట్టారు. తిండి లేక పని లేక సతమతం అయ్యారు. రోడ్లకి ఇరువైపులా ఎక్కడ చూసినా శవాలు పట్టించుకునే వారే లేరు. దాదాపు నలభై శాతం మంది ప్రజలు కరువులో మరణించినట్లు తెలుస్తూ ఉంది. దాంతో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. సాగునీటి పారుదల projectలు ఏర్పాటు చేయాలని నిశ్చయించుకుంది. Missionaryలు అనేక చోట్ల పనులు కలిపించి గంజి కేంద్రాలు తెరిచి ప్రజలను ఆదుకున్నాయి.

సమయంలో ప్రజల కోసం తన సర్వస్వం ధారపోసి తనకు చేతనైనంత వరకు ఆదుకొని అందరి చేత కొనియాడబడిన వ్యక్తి బుడ్డా వెంగల్ రెడ్డి. తన దగ్గర ఉన్న పన్నెండు పాత్రల ధాన్యం ఖర్చు చేసి కరువు పోయి వానలు పడేదాకా దాదాపు మూడు నెలలు పాటు పేద ప్రజలకు అన్నదానం చేశాడు. దీనికోసం తన దగ్గర ఉన్న ధనమంతా ఖర్చు పెట్టడమే కాక స్నేహితుల దగ్గర అప్పు కూడా తెచ్చాడు.

బనగానపల్లెకు వచ్చిన కలెక్టర్ కు విషయం తెలిసి బుడ్డా వెంకట్ రెడ్డి గారి దాతృత్వాన్ని స్వయంగా చూసి కదలిపోయి విషయం Governor కు చేర వేసాడు. అతడు విక్టోరియా రానికి విషయం తెలిపి

ఆమె అనుమతితో వెంకటరెడ్డి దాతృత్వాన్ని ప్రశంసిస్తూ ఇరవై తులాల బరువున్న బంగారు పతకాన్ని బహూకరించి సత్కరించారు.

అందులో ముందు వైపు ఆంగ్లంలోనే వెనకవైపు తెలుగులోనూ వెంకటరెడ్డి గొప్పతనం చెక్కబడింది. తెలుగులో ఏం ఉందంటే పద్దెనిమిది వందల అరవై ఆరవ సంవత్సరం లో సంభవించిన క్షామ కాలమందు నిర్ ఆధారముగా ఉండినా, మన స్వా దేశస్తుల పట్ల జరిగిన ఉత్కృష్టమైన ఔదార్యానికి గాను రాణి గారి వల్ల చేయబడిన శ్రేష్టమైన నాణ్యతకు ఆనవాలుగా బుడ్డా వెంకట్ రెడ్డి గారికి బహుమానం ఇవ్వబడినది అని పథకం పైన చెక్క బడింది.

పంతొమ్మిది వందల సంవత్సరం డిసెంబర్ ముప్పై ఒకటిన వెంగల్ రెడ్డి గారు స్వర్గ స్తులు అయిన ప్రాంత ప్రజల్లో అతని పేరు మాత్రం దాన కర్ణుడికి మరో రూపంగా శాశ్వతంగా నిలిచిపోయింది.

## మన వేమన పద్యాలు

**పని తొడవులు వేరు బంగారమొక్కటి**
**పరగ ఘటలు వేరు ప్రాణమొక్కటి**
**అరయ తిండ్లు వేరు ఆకలి యొక్కటి**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:

వృత్తి కళాకారుని పనితనంలో రూపొందే ఆభరణాలు ఎన్నో రకాలు, కానీ దానికి వాడే మూల వస్తువు బంగారం ఒక్కటే. శరీరాలు వేరు వేరు కాని వాటిలో కదలాడే ప్రాణం ఒక్కటే. ఆహారాలు అనేకమైనా వాటిని కోరే ఆకలి మాత్రం ఒక్కటే అని అర్థం.

## వ్యాపారవేత్త - పేదల పెన్నిధి

# కొవ్వూరి గంగిరెడ్డి

ఎదగాలని...ఎదిగి బతకాలని ఓ ఆరాటం!
గెలవాలని... గెలిచితీరాలని ఓ పోరాటం!
సాధించాలని...సాధించి నిలబడాలని ఓ సంకల్పం !
ఏదో చేయాలని...ఎందరికో చేయూత నివ్వాలని ఓ దృక్పథం !
కృషిని చమురుగా నమ్ముకుని, తన ఆశయాలకు ఆకృతి అందించిన రైతుబిడ్డ ...కొవ్వూరి గంగిరెడ్డి!

### వివరాల్లోకి వెళ్తే.....

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా ఆరవల్లి గ్రామంలో వెంకటరెడ్డి సూరమ్మ దంపతులకు 1926 , ఫిబ్రవరి 7 వ తేదీన కొవ్వూరి గంగిరెడ్డి జన్మించారు. వీరి తండ్రి వెంకటరెడ్డి ఒక సామాన్య రైతు. వీరిని గ్రామస్తులు వెంకన్నా అని పిలుచుకునే వాళ్ళు. బతికి ఉన్నన్ని రోజులు వెంకన్న గ్రామస్థులతో ఆత్మీయంగా మెలిగాడు. వెంకన్న ఒక్కడే కాదు అతడి కుటుంబం గ్రామంలో అందరికీ కావాల్సిన కుటుంబం.

### ఆరవల్లి ప్రత్యేకత

ఆరవల్లిలో రెడ్డి కులస్థులు ఎక్కువ. వీళ్లల్లో చాలామంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి వస్తుంటారు. గంగిరెడ్డి కూడా ఒకప్పుడు వలస వెళ్లినవాడే. సమీప భీమవరం పరిసర ప్రాంతాల్లో సంస్థలు నెలకొల్పి ప్రజలకు ఉపాధి కలిగిస్తున్న " రెడ్డి అండ్ రెడ్డి "యాజమాన్యం ఆరవల్లికి గర్వకారణం. సినీ దర్శకులు ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాత

**(తరువాత భాగం 23వ పేజిలో..)**

# కూచిపూడి నృత్యానికి తళుకులద్దిన డా॥ రాజా రాధా రెడ్డి

**కూచిపూడి రంగం లోనే కాక యావత్ కళాలోకానికి రాజా - రాధా రెడ్డిలుగా సుపరిచితులయిన రాజారెడ్డి, రాధారెడ్డి దంపతులు ఆదిలాబాదు జిల్లాకు చెందినవారు.న్యూ ఢిల్లీలో నృత్య తరంగిణి అను నాట్య పాఠశాలను ఏర్పరిచి ఔత్సాహిక నాట్య కళాకారులను తీర్చిదిద్దుతున్నారు. రాజా రెడ్డి గారి ద్వితీయ సతీమణి కౌసల్యా రెడ్డి రాజా రాధా రెడ్డిల కుమార్తె యామినీ రెడ్డి రాజా కౌసల్యా రెడ్డిల కుమార్తె భావనా రెడ్డి కూడా ప్రముఖ కూచిపూడి కళాకారులే.**

భారాతదేశామంతటా అనేక నృత్యప్రదర్శనలు ఇచ్చిన రాజా రాధా రెడ్డిలను భారత ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారంతో గౌరవించింది.

రాజా రెడ్డిగారు 1943, అక్టోబర్ 6న ఆదిలాబాద్ జిల్లా నర్సాపూర్ గ్రామంలో సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. రాధారెడ్డి 1952, ఫిబ్రవరి 15న జన్మించారు. వీరిది బాల్య వివాహం. వీరువురు వేదాంతం ప్రహ్లాదశర్మ గారి దగ్గర శిష్యరికం చేసారు. ఏలూరు లోని కళాక్షేత్రంనందు కూచిపూడి నృత్యాన్ని అభ్యసించారు.

రాజా రెడ్డిగారికి చిన్ననాటి నుండి కూచిపూడి భాగవతం పైన ప్రత్యేక శ్రద్ధ. ఏలూరులో చిన్న చిన్న నృత్య ప్రదర్శనలు ఇచ్చిన తరువాత 1967 వ సంవత్సరం ప్రభుత్వ స్కాలర్షిప్ సహాయంతో ఢిల్లీలోని మాయారావ్ కళాశాలనందు కూచిపూడి నృత్యనభ్యసించారు. తరువాత భారతదేశములోనే కాకా అమెరికా, క్యూబా, రష్యా, ఫ్రాన్స్ ఇలా ప్రపంచమంతటా నృత్యప్రదర్శనలిచ్చారు.

కృష్ణాసత్యలుగా, శివపార్వతులుగా ఈ దంపతుల లయబద్ధ నృత్యానికి నాటి ప్రధాని ఇందిరాగాంధీనే కాక క్యూబా అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రో వంటివారి నుండి ప్రశంసలు అందాయి. సంప్రదాయ నృత్యరీతులకు పెద్దపీట వేస్తూనే కూచిపూడి నృత్యానికి ఆధునిక సొబగులద్దారు.

**నాట్య తరంగిణి :**

తమ నాట్యప్రదర్శనలతో కూచిపూడి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేసిన వీరు న్యూ ఢిల్లీనందు నాట్య తరంగిణి అను కళాశాలను ఏర్పరిచి భావితరాలకు





శిక్షణ ఇస్తున్నారు. వీరి కుటుంబానికే చెందిన కౌసల్యా రెడ్డి, యామినీ రెడ్డి, భావనా రెడ్డిలు ప్రముఖ కూచిపూడి కళాకారులుగా వెలుగొందుతున్నారు.

కూచిపూడి సాంప్రదాయ ఒరవడిని కొనసాగిస్తూ ఇప్పటికీ దేశవిదేశాలలో అనేక ప్రదర్శనలు ఇస్తున్నారు.

**సత్కారాలు:**

కూచిపూడి నృత్యరంగానికి వీరు చేసిన కృషికిగాను

- 1984వ సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మశ్రీతోను,
- 1991వ సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డుతోను సత్కరించింది.
- 2000వ సంవత్సరంలో భారతదేశ తృతీయ అత్యున్నత పౌరపురస్కారమైన పద్మ భూషణ్ వీరిని వరించింది.
- 2010వ సంవత్సరంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం వారు రాజారెడ్డి రాధారెడ్డి గార్లను గౌరవ డాక్టరేట్ తో సత్కరించారు.

## మన వేమన పద్యాలు

**నీచగుణములెల్ల నిర్మూలమైపోవు**
**కొదవలేదు సుజన గోష్ఠి వలన**
**గంధ మలద మేనికంపడగినయట్లు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:

సుగంధ భరితమైన చందనాన్ని శరీరానికి పూసుకుంటే దేహానికుండే దుర్గంధం ఎలా పోతుందో అలాగే సుజన గోష్ఠి వలన మనలోని చెడు గుణాలన్నీ దూరమైపోతాయి. అందుచేత సదా సజ్జన సాంగత్యాన్నే కోరుకోవాలి అని అర్థం.

(21వ, పేజీ తరువాత భాగం)

అచ్చిరెడ్డి ఇక్కడి వాళ్ళే. ప్రతి ఏటా ఇక్కడి రెడ్లు వేమన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ మిగతా రెడ్లకు ఆదర్శంగా నిలుస్తుంటారు.

### రంగూన్ ప్రస్థానం

గంగిరెడ్డిది మొదటినుండి కష్టపడే మనస్తత్వం. తన 11 ఏండ్ల వయసులో కుటుంబ సంపాదన కోసం ఉపాధి వెదుక్కుంటూ బర్మా రాజధాని రంగూన్ వెళ్లడం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. రంగూన్ లో 1940 వరకు ఉండి తిరిగి భారతదేశానికి తిరిగి వచ్చాడు.

తర్వాత తన 20 ఏండ్ల ప్రాయంలో 1946లో తిరిగి రంగూన్ వెళ్లి లేబర్ కాంట్రాక్టర్ గా జీవితం ఆరంభించాడు. తను ఒక ఉద్యోగం చేస్తున్నప్పుడు కేవలం ఆ ఉద్యోగ ధర్మమే తన జీవితం కాదు, తన ఇష్టాఇష్టాలకు కూడా విలువ అందిస్తూ విశాలంగా బ్రతకడం గంగిరెడ్డికి అలవాటు.

బర్మాలో గంగిరెడ్డి జీవితం ఇట్లాగే కొనసాగింది. ఈ క్రమంలో అక్కడి సమాజంలో కలిసిపోయాడు. అక్కడి రెడ్డి సమాజంలో తన ఉనికి చాటున్నాడు. ఈ క్రమంలో రంగూన్ రెడ్డి యంగ్ మెన్ అసోసియేషన్ కార్యదర్శిగా 1950లో ఎన్నికయ్యాడు. 1950 నుండి 1959 వరకు తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాడు.

### గోదావరి వరదలు

1947 స్వాతంత్ర్యం తర్వాత గోదావరి నదికి 11 సార్లు పెద్ద వరదలు వచ్చాయి. 1953, 1986ల్లో వచ్చిన వరదలు జనజీవనాన్ని

(తరువాతి భాగం 31 పేజీలో...)

# "సోషల్ మీడియా మార్కెటింగ్" నేర్చుకుందాం

**రెండవ భాగము**


## సోషల్ మీడియా మార్కెటింగ్ అంటే...

ఒక ప్రోడక్ట్ ( వస్తువు ) తయారు చేసినప్పుడు, ఆ వస్తువు గురించి పూర్తి సమాచారాన్ని ఆ ప్రోడక్ట్‌ను గురించి తెలుసుకోవాలనుకున్న వ్యక్తికి సమాచారాన్ని చేరే విధంగా వివిధ మార్గాలను అనుసరించవచ్చు. ఉదాహరణ కు ఒక మంచి మొబైల్ కొందాం అనుకుందాం. ప్రతీసారి, ప్రతీ అవసరానికి తగిన విధంగా మొబైల్‌ను మార్చలేము కాబట్టి, మన అవసరాలకు తగిన విధంగా ఫీచర్స్ ఉన్న మొబైల్‌ను కొనలనుకుంటాం. దానికి ముందే...

1. మార్కెట్‌లో ఉన్న మొబైల్స్‌లో ఏది బెస్ట్ బ్రాండ్..?
2. అన్ని రకాల మల్టీమీడియల్ టాస్కులు చేయగలదా...?
3. బ్యాటరీ వర్కింగ్ ఏ విధంగా ఉంటుంది...?
4. ఫ్రంట్, బ్యాక్ కెమెరాల క్వాలిటీ ఎలా ఉంటుంది...?
5. ఇదే ధరలో మరో మొబైల్స్ బ్రాండ్స్ ఎలా ఉంది...?
6. ఫ్రెండ్స్ ఎవరైనా ఆ మొబైల్ వాడిన వాళ్లు ఉన్నారా? వాళ్ల సలహా ఏంటీ...?
7. ఆన్‌లైన్ మోడ్‌లో డిస్కౌంట్ ఎలా ఉంది? మార్కెట్ రివ్యూస్ ఎలా ఉన్నాయి?
8. మన అవసరాలకు ఈ మొబైల్ పనికొస్తుందా...?

ఇలాంటి మరెన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. ఇలా ప్రోడక్ట్స్ గురించి, ఏం వెతుకుతున్నారు. వారికి తగిన సమాధానాలు లభించే విధంగా తయారు చేసిన ఒక స్టోరీ, రిలేటెడ్ పోస్ట్ ద్వారా ప్రజల మధ్యకు సమాచారాన్ని చేరవేయడం ద్వారా...మన ప్రోడక్ట్‌ను కొనే విధంగా ప్రోత్సహించవచ్చు.

మరి ఇలాంటి సమాచారాన్ని ఎలా చేరవేయాలి...? దీనికోసం ఇంతకు ముందు న్యూస్ పేపర్ యాడ్స్, టీవీ యాడ్స్, పెద్ద పెద్ద హోర్డింగ్స్ ద్వారా జరిగేది. కానీ, ప్రస్తుతం కాలం మారిపోయింది. ప్రతీ ఒక్కరికి మొబైల్‌ఫోన్ నిత్యావసర వస్తువు అయింది. ఫోన్ ద్వారా కాల్స్ మాట్లాడటం ఒక్కటే కాదు... ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్... ఇలా మరెన్నో సోషల్ మీడియా సైట్స్‌ను ప్రతినిత్యం ప్రజలు వాడుతున్నారు. కారణం ఏదైనా మొబైల్ వాడకం ఘననీయంగా పెరిగింది.




ప్రస్తుతం...సోషల్ మీడియా వాడకం ఏ విధంగా ఉందని గమనించినట్లయితే...

| | | |
|---|---|---|
| స్కూల్ విద్యార్థులు | - | 12 శాతం |
| కాలేజీ విద్యార్థులు | - | 34 శాతం |
| యువత | - | 27 శాతం |
| పెద్దలు | - | 10 శాతం |
| పనిచేసే మహిళలు | - | 07 శాతం |
| గృహిణులు | - | 11 శాతం |

వాడుతున్నట్లు ఇటీవల అధ్యయనాలలో వెల్లడయిన విషయం. కాగా ప్రతీ రోజూ ప్రింట్ న్యూస్ పేపర్ చదివే అలవాటు ఉన్న వారి సంఖ్య నానాటికి తగ్గుతూ వస్తుంది. డైలీ న్యూస్ పేపర్లు సైతం ఈ విషయాన్ని గమనించి , ఆన్ లైన్ న్యూస్ యాప్స్, న్యూస్ వెబ్‌సైట్స్, ఆన్‌లైన్ న్యూస్ పేపర్లు తయారు చేస్తూ వస్తున్నారు.

అంటే ప్రస్తుతం సాంప్రదాయిక టీవీ, పేపర్, హోర్డింగ్

**రచన: నల్లా సాయి రెడ్డి**
**WhatsApp : 9160205677**

ఏర్పాట్లు అనుకున్నంతగా ఫలితాన్ని ఇవ్వలేవు. అందుకే యాడ్స్ ఇచ్చే విధానాలని కూడా మార్చుకోవలసిందే.

### ఒక్క నిమిషంలో నెట్‌లో ఏం జరుగుతుందంటే...

1. ఫేస్‌బుక్ సోషల్ మీడియా 1.3 మిలియన్ వాడకం

2.గూగుల్ సెర్చ్ ఇంజన్ ద్వారా 4.1 మిలియన్ సెర్చ్‌లు

3.మెసేజెస్ యాప్స్ నుండి 59 మిలియన్ల మెసేజెస్ పంపబడతాయి

4.190 మిలియన్ల ఈ మెయిల్స్ పంపుతున్నారు

5.1,94,444 మంది తమ ట్విట్టర్స్ పోస్ట్ చేస్తున్నారు.

6.ఇన్‌స్టాగ్రామ్ చూస్తూ 6,94,444 సార్లు స్క్రోల్ చేయబడతాయి

7.4 లక్షల కొత్త యాప్స్ డౌన్‌లోడ్స్ జరుగుతాయి.

8.4.7 మిలియన్ యూట్యూబ్ వ్యూస్

9.6,659 ప్రోడక్ట్స్ అమెజాన్‌కు ఆర్డర్ అవుతాయి.

10.జూమ్ మీటింగ్ ద్వారా 2,08,333 మంది పాల్గొంటారు.

ఇంతా జరుగుతుంది కేవలం 60 సెకన్ల వ్యవధిలో...అంటే ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్‌నెట్ వాడకం ఏ స్థాయిలో జరుగుతుందో తెలుసుకోవచ్చు. 1969 వ, సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లోని, కాలీఫోర్నియా యూనివర్సిటీలో ప్రారంభం అయిన ఇంటర్‌నెట్ మెసేజ్ సర్వీస్, 1986 ఆగస్ట్ 15న భారతదేశంలోకి వచ్చింది. ప్రస్తుతం భారత్ ఇంటర్‌నెట్ వాడకంలో 55.40 శాతం మంది ఇంటర్‌నెట్ యూజర్స్‌తో 2వ, స్థానంలో ఉంది.

### సోషల్ మీడియా మార్కెటింగ్ ఏ విధంగా...

మొదటగా మనం మార్కెటింగ్ చేయాలనుకున్న ప్రోడక్ట్ గురించి, పూర్తి సమాచారాన్ని ఇంటర్‌నెట్ ద్వారా, ప్రోడక్ట్ వెబ్‌సైట్ ద్వారా, ఇతర డిజిటల్ మార్గాల ద్వారా క్షుణంగా అధ్యయనం చేయాలి. అంటే మనం మార్కెట్ చేయాలనుకున్న వస్తువు లోటుపాట్లు తెలిసి ఉండాలి.

అనువైన కంటెంట్‌ను తయారు చేసుకోవడానికి ఔట్‌లైన్ పాయింట్స్ నోట్‌డౌన్ చేసుకోవాలి. తద్వారా ప్రోడక్ట్ గురించి ప్రాజెక్ట్ చేయాల్సిన కీవర్డ్స్ అర్థమవుతాయి. మనం పోస్ట్ చేయాలనుకున్న కంటెంట్ ఇమేజ్‌ని బేస్ చేసుకొని ఉంటాయి.

మనం సోషల్ మీడియా మార్కెటింగ్ కోసం అవసరమైన కాపీరైట్స్ లేని ఇమేజెస్, కంటెంట్ కీ పాయింట్స్, గ్రాఫిక్స్, గ్రాఫ్ స్మార్ట్‌ఆర్ట్ , చార్ట్స్ మరియు వీడియో కంటెంట్‌ను ఓపెన్ సోర్స్ ద్వారా, లేదా ప్రోడక్ట్ కంపెనీ ద్వారా సేకరించుకోవాలి.

సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలనుకున్న కంటెంట్‌కి అనువైన కలర్స్, కంటెంట్ కలర్‌తో సిద్ధం చేసుకొని అనువైన సమయంలో పోస్ట్ చేయడం లేదా షెడ్యూల్ పోస్ట్‌గా సెట్ చేయాలి. పోస్ట్‌రీచ్, ఎంగేజ్ ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు గమనించాలి.

మనం పోస్ట్ చేసిన సమాచారం ఎక్కువ మందికి రీచ్ అవుతుందా? లేదా? అనేది పేజీ ఇన్‌సైట్స్ ద్వారా గ్రాఫ్ రూపంలో పొందవచ్చు. ఈ విధంగా మనం ప్రోడక్ట్ కంపెనీకి, వినియోగదారునికి మధ్య వారధిగా సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్‌గా ముందడుగు వేయవచ్చు. ఈ ప్రతీ ఒక్క విషయం గురించి రాబోవు టాపిక్స్ కింద కూలంకషంగా వివరిస్తాను.

### సోషల్ మీడియా మార్కెట్ ఎందుకు...?

ట్రెడిషనల్ విధానంలో ( సాంప్రదాయిక ) మనం ఒక వస్తువు గురించి మనం చెప్పదలచుకున్న విషయాన్ని మాత్రమే చెప్పగలం తప్ప, న్యూస్ పేపర్‌లో ప్రకటన చూసిన వాళ్లకి వచ్చిన సందేహాలని తీర్చడం సాధ్యం కాదు. ప్రకటన చూసిన వారితో మనం ఇంటరాక్ట్ కాలేకపోతాము. ❉

**(మొదటి విభాగం కోసం సెప్టెంబర్ రెడ్డి జాగృతి సంచికలో చూడండి. www.reddyjagruthi.org.in చూడండి)**

**తరువాత భాగం వచ్చే సంచికలో...**

# ఎడారిలో ఆశా దీపం – పట్కూరి బసంత్ రెడ్డి

ఎడారి దేశాల్లో... ఎండమావుల తలాపున గుండెలవిసేలా ఏడ్చి ఏడ్చి ఇంకిపోయిన కన్నీళ్లకు కనుచూపు మేరలో ఓ కారుణ్యం.. ఎదురు చూసి చూసి ఇంకెవ్వరూ రారని అనాథై పోయిన జీవితాలకు దరిదాపులో ఓ శరణ్యం...దిక్కులేక అలసి సొలసి ఇకఇంతే అని ఆగమైపోయిన బతుకులకు నేనున్నాను అంటూ ఓ బాంధవ్యం పట్కూరి బసంత్ రెడ్డి !

**కుటుంబ నేపథ్యం :**

తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం, మనోహరాబాద్ గ్రామానికి చెందిన పాట్కురి తుక్కన్న – నర్సవ్వ దంపతులకు 10 మే, 1975 న మూడవ సంతానంగా బసంత్ రెడ్డి జన్మించాడు. వీరిది మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం. తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వీరి సోదరులు. గంగా జమున బసంత్ రెడ్డి సహచరి. వెనుకబడిన ఆర్థిక పరిస్థితుల మూలంగా బసంత్ రెడ్డి పెద్దగా చదువుకోలేదు. 10 తరగతి మాత్రమే పాసయ్యాడు.

ఈ పరిస్థితుల్లో సరైన ఉద్యోగం రాక కొన్నాళ్ళ వ్యవసాయం చేసాడు. కానీ కరువు వెంటాడింది. ఈ పరిస్థితిలో కష్ట కాలాన్ని ఎదురిస్తూ పెట్టుబడులు పెట్టి వ్యవసాయాన్ని నడిపించుకోలేక....ఉన్న ఊర్లో బతుకుదెరువు మృగ్యమై... కాలానికి ఎదురీదుతూ భార్యా పిల్లలను వదిలి 1996 సంవత్సరంలో గల్ఫ్ దేశం వెళ్ళాడు.

ఈ ప్రయత్నంలో భాగంగా ముందుగా పనికోసం బొంబాయి వెళ్ళాడు. అందుకు ప్రయాణ ఖర్చులు కూడా లేక ఆర్మూర్ సంతలో కూరగాయలు అమ్ముకుని వచ్చిన డబ్బులతో తన ప్రయాణం కొనసాగించాడు. తర్వాత అక్కడి నుండి గల్ఫ్ వెళ్ళాడు. గల్ఫ్ లో సాధారణ భవన నిర్మాణ కార్మికుడుగా పనిచేస్తూ అక్కడే ఆరు సంవత్సరాలు నివసించాడు. ఆ ఆరేండ్ల కాలంలో –

ఏజెంట్ల మోసానికి గురై... గల్ఫ్ దేశాల్లో చిక్కుకుని... నా అనే వారు లేక ఆకలిదప్పులతో అలమటిస్తూ... సొంత దేశం చేరడం కోసం సొమ్మసిల్లేలా రోదించే ఎందరో అభాగ్యుల రోదనల్ని ప్రత్యక్షంగా చూసాడు. చలించిపోయాడు.

అప్పుడే అక్కడి బాధితుల కోసం ఏదో చేయాలి అని కంకణం కట్టుకున్నాడు. ఆ సంకల్పమే ఇప్పుడు అతడిని ముందుకు నడిపిస్తున్నది.

**గల్ఫ్ బాధితుల భగవంతుడు :**

కులం లేదు...మతం లేదు....ప్రాంతం లేదు.... బాధితుల బాధ ఒక్కటే అతడికి వినిపిస్తుంది. బాధితుల కన్నీరు ఒక్కటే అతడికి కనిపిస్తుంది. అందుకే – బాధితుల పాలిట ఆపన్నహస్తమై సాగుతున్నాడు. సేవ ఒక్కటే మార్గంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న కార్మికులను స్వచ్ఛందంగా వారి సొంత గూటికి చేరుస్తున్నాడు. అందుకే బసంత్ రెడ్డిని కార్మికులు తమ ప్రత్యక్ష దైవంగా భావిస్తుంటారు.

" బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ బతుకులను కోల్పోయిన కార్మికులకు సహాయం చేస్తూ.... నిస్సహాయులైన కార్మికులు యజమానుల మధ్య సమస్యలను పరిష్కరిస్తూ... ఎన్నో కుటుంబాలను నిలబెట్టిన బసంత్ రెడ్డి సదా స్మరణీయుడు" అంటూ ప్రజలు ఏక కంఠంతో కీర్తించడం ఒక గొప్ప సత్కారాన్ని మించిన గౌరవం.

## తెలంగాణ గల్ఫ్ సంక్షేమ సంఘం :

గల్ఫ్ నుండి హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన బసంత్ రెడ్డి తన సేవాభావాన్ని ఆచరణలో పెట్టాడు. ఈ క్రమంలో కొంత మంది సహాయ సహకారాలు తీసుకుని ఒక టీంగా ఏర్పడి తెలంగాణ గల్ఫ్ సంక్షేమ సంఘం ఏర్పరిచాడు. సంఘం అధ్యక్షుడుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి, కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని గల్ఫ్ బాధితులకు సేవలందించడం ప్రారంభించాడు.



బసంత్ రెడ్డి నిర్విరామ కృషి , అంకితభావం, సంకల్పం, వీటి సమన్వయ ఫలితంగా, గత ఐదు సంవత్సరాల నుండి సుమారు 400 మంది వరకు విజయవంతంగా వారి కుటుంబాలకు తిరిగి వచ్చారు. వీళ్ళంతా తమ దేశాన్ని ఊరిని తమ వారిని ఇక చూడాలేమో అని ఆశలు వదులుకున్నవాళ్లు. ఇట్లాంటి వాళ్ళల్లో కొత్త ఆశల్ని చిగురింప జేస్తూ బసంత్ రెడ్డి తీసుకున్న చొరవ నిజంగా ఒక ఘన చరిత్ర. అంతేకాదు ....గల్ఫ్ దేశాల్లో చనిపోయి దిక్కులేని శవాలుగా పడివున్న మృతదేహాలను సైతం బసంత్ రెడ్డి సొంత ఊళ్లకు చేర్చాడు. ఇంతకన్నా మానవీయత ఉంటుందా? ఇంతకన్నా సేవ ఉంటుందా?

## ఎడారి జీవితాలు – న్యాయపరమైన పోరాటం :

ప్రస్తుతం వేలాది కార్మికులు ఎడారి దేశాల్లో అల్లాడుతున్నారు. మాతృదేశాన్ని దాటుకుని వెళ్లిన వాళ్ళ జీవితాలు అరణ్య రోదనగా మిగిలిపోతున్నాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో అక్కడి “ భారత రాయబార కార్యాలయాలు “ పెద్ద దిక్కుగా కనిపిస్తాయి. కానీ అక్కడ సరైన స్పందన లభించనప్పుడు జీవితాలు అగమ్యగోచరంగా తయారవుతాయి. ఈ క్రమంలో పట్టించుకునే నాథుడు కరువై అక్కడ భారతీయ తెలుగు ప్రజలు అనుభవిస్తున్న నరకయాతన వర్ణనాతీతం. గల్ఫ్‌లో పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలకు.... సహాయం చేసే ఎజెండాతో ముందుకు వెళ్తున్న ఇటువంటి సంస్థలు భారతదేశంలో లేక పోవడం గమనించవలసిన విషయం. ఈ నేపథ్యంలో బసంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గల్ఫ్ దేశాలలో అంతర్జాతీయ ప్రతినిధులను నియమించడం జరిగింది ఈ ప్రతినిధులు స్థానిక భారతీయ కార్యాలయాలతో సన్నిహిత సమన్వయంతో పని చేస్తారు.

## గల్ఫ్ దేశాల్లో తెలుగువాళ్ళు

ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో దాదాపు 90,00,000 మంది భారతీయులు నివసిస్తున్నారు. అందులో 6,00,000 మందికి పైగా కార్మికులు తెలంగాణ కార్మికులు ఉండగా , వాళ్ళల్లో నిజామాబాద్ కరీంనగర్ జిల్లాలకు చెందిన కార్మికులు ఎక్కువగా ఉన్నారు.

## సేవకు గుర్తింపు :

గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం బసంత్ రెడ్డి చేసిన ప్రయత్నాలను సేవలను సహకారన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. వివిధ ప్రతిష్టాత్మక పురస్కారాలు

బసంత్ రెడ్డిని వరించాయి.

■2015 సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ జాతీయ పురస్కార గ్రహీతగా ఎంపిక అయ్యాడు.

■2016 సంవత్సరంలో " డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విశిష్ట సేవా పురస్కార్ " అవార్డును అందుకున్నారు

■2017 సంవత్సరంలో తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు చేతుల మీదుగా " ఉత్తమ సామాజిక కార్యకర్త " పురస్కారంతో సత్కారం జరిగింది . పల్లెల్లో జనాలు పేదరికంలో మగ్గిపోతూ నాలుగు రాళ్ళు సంపాదించుకుందామని కలలు కంటారు. నకిలీ ఎజెంట్ల మాయ మాటలు నమ్ముతారు. అప్పులు తెచ్చి లక్షల రూపాయలు వాళ్ళ చేతుల్లో పెడుతారు . దూరపు కొండలు నునుపు అన్నట్టు గల్ఫ్ దేశాల్లో సంపాదన గురించి గొప్పగా ఊహిస్తారు. తీరా అక్కడికి వెళ్ళగానే ఏజెంట్ మోసం అర్థమై పోతుంది.

ఇంకేం చేస్తారు? ఉన్నా లేకున్నా ఊర్లో హాయిగా బతికిన జీవితాలు రోడ్డు మీద పడతాయి. పని లేక పస్తులు ఉంటూ మసీదుల్లో పడుకుంటూ.... ఇండ్లల్లో దొరికిన పని చేసుకుంటూ .... దుర్భర పరిస్థితిని అనుభవిస్తుంటారు. రోడ్ల మీద అట్టముక్కలు ఏరుకుంటూ... కొకకోలా సీసాలు ఏరుకుంటూ... బిచ్చగాళ్ల కంటే హీనంగా బతుకుతుంటారు.

కొందరు కార్మికుల పరిస్థితి చూస్తే వివిధ ఆరోపణల కింద గల్ఫ్ జైళ్లలో వేలాది మగ్గిపోతుంటారు. మరి కొందరు కార్మికులకు సరైన జీతాలు ఉండవు. వేధింపులకు గురవుతుంటారు. ఇండ్ల అద్దెలు చెల్లించుకోలేక ఎందరో వీధుల్లో నివసిస్తుంటారు. ఇంకొందరు కార్మికులతో కొన్ని యజమాన్యాలు వెట్టిచాకిరి చేయిస్తూ మానసిక శారీరక హింసలకు గురించేస్తున్నారు.

**అందరి ఆశీస్సులతో :**

" సల్లంగా ఉండాలి బిడ్డా " అంటూ గల్ఫ్ కార్మికుల కుటుంబాలు బసంత్ రెడ్డిని గుండెల నిండుగా ఆశీర్వదిస్తున్నాయి. కార్మికుల ఆశగా ,శ్రేయోభిలాషిగా ... బసంత్ రెడ్డి కలకాలం నిలవాలి. ❉

## మన వేమన పద్యాలు



**అనువుగానిచోట నధికులమనరాదు**
**కొంచెముండుటెల్ల కొదువ గాదు**
**కొండ అద్దమందు కొంచమై యుండదా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:** మనకు తగని ప్రదేశంలో గొప్పవారమని, ఎక్కువ అని అనుట మంచిది కాదు. మనకు గల గొప్పతనమును, ఆధిక్యతను ప్రదర్శించకపోయినంత మాత్రాన మన ఔన్నత్యమునకు భంగం కలగదు. కొండ ఎంత పెద్దదైననూ అద్దములో చూచినపుడు చిన్నదిగానే కనిపించును గదా! అని అర్థం.

(8వ,పేజీ తరువాత...)

### జై తెలంగాణ పార్టీ:

1998 ఎన్నికల్లో రాష్ట్రీయ జనతాదళ్ నేతృత్వంలోని జన మోర్చా (పీపుల్స్ ఫ్రంట్)లో భాగంగా ఇంద్రారెడ్డి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జై తెలంగాణ పార్టీ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. జై తెలంగాణ పార్టీ ఆంధ్రప్రదేశ్ నుండి బయటకు రావడానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసింది. 1998 ఎన్నికల తరువాత, అతను తన జై తెలంగాణ పార్టీని భారత జాతీయ కాంగ్రెస్‌లో విలీనం చేశాడు.

### మరణం:

22 ఏప్రిల్ 2000న, శంషాబాద్ సమీపంలోని పాల్మకూరు గ్రామంలో ఇంద్రారెడ్డి ప్రయాణిస్తున్న కారు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడితో పాటు, ఇద్దరు గన్ మెన్ మరియు డ్రైవర్ స్థిరమైన లారీని ఢీకొనడంతో ఇంద్రారెడ్డి కారు ప్రమాదంలో మరణించాడు.

అర్ధరాత్రి 12:00 గంటల తర్వాత ఒక వివాహ వేడుకకు హాజరైన రెడ్డి తన స్వగ్రామం చేవెళ్ల నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఘాట్, ఇంద్రారెడ్డి స్మారక చిహ్నం ఆంధ్రప్రదేశ్ లోని చేవెళ్లలో ఉంది.

ఇంద్రారెడ్డి సబితా ఇంద్రారెడ్డిని వివాహం చేసుకున్నారు, ఒక భారతీయ రాజకీయ నాయకుడు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మొదటి మహిళా హోం మంత్రి. సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం నుండి రెండుసార్లు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు మరియు ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి మంత్రి మండలి సభ్యురాలు మరియు గనులు భూగర్భ శాఖ మంత్రిగా మరియు హోంశాఖ మంత్రిగా పనిచేశారు.

ఇంద్రారెడ్డి మరియు సబితా రెడ్డికి ముగ్గురు కుమారులు, అంటే కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి మరియు కళ్యాణ్ రెడ్డి. అతని పెద్ద కుమారుడు కార్తీక్ రెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరారు మరియు మొదటిసారి చెల్వెల్లా లోక్‌సభ నియోజకవర్గం నుండి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ టిక్కెట్‌పై 2014 లో భారత జాతీయ కాంగ్రెస్ టిక్కెట్‌పై పోటీ చేశారు, కానీ తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. రేసులో సమస్య లేదు మరియు సులభమైన యుద్ధంలో గెలిచింది.



అతను 78,000 ఓట్లతో గెలిచాడు.

**వారసత్వం:**

ఇంద్రారెడ్డి జ్ఞాపకార్థం, పి ఇంద్రారెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల, 2002 లో మనీషా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా స్థాపించబడింది, దీనిని డాక్టర్ పటోళ్ల మహేందర్ రెడ్డి స్థాపించారు.

డాక్టర్ పటోళ్ల మహేందర్ రెడ్డి ఇంద్రారెడ్డి మేనల్లుడు. ఇంద్రారెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ కు అనుబంధంగా ఉంది మరియు దీనిని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంకేతిక విద్యను ప్రోత్సహించడానికి ఇంద్రారెడ్డి దృష్టి ఉంది, ఇది మనీషా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటుకు దారితీసింది మరియు చివరికి ట్రస్ట్ 2002 లో దివంగత ఇంద్రారెడ్డి జ్ఞాపకార్థం పి ఇంద్రారెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించింది.



**(23వ, పేజీలోని భాగం తరువాత )**

అతలాకుతలం చేశాయి. 1953 లో 30లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. పరిసర ప్రాంతాలను లంక గ్రామాలను వణికించే ఈ వరదల తర్వాత ప్రజాజీవనం కోలుకోవడానికి చాలా సమయమే పడుతుంది. 1953 వరదలు సమయంలో ఆస్తుల్ని కోల్పోయి అభాగ్యులుగా మిగిలిపోయారు ప్రజలు. ఈ విపత్కర పరిస్థితుల్లో గంగిరెడ్డి నడుం బిగించాడు.

అప్పటికి రంగూన్ లో ఉంటున్న గంగిరెడ్డి నాయకత్వంలో వరద బాధితులకు అందడం కోసం గట్టి ప్రయత్నం చేసాడు. ప్రయత్నం ఫలించి "రెడ్డి యంగ్ మెన్ అసోసియేషన్ " తరుపున వరద బాధితులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందింది. ఆ రోజుల్లో లక్ష రూపాయలు అంటే అది భారీ మొత్తం.

**గంగిరెడ్డి దృక్పథం :**

ప్రజా సంక్షేమంలో లాభాపేక్ష ఉండకూడదు.
ఉండి కూడా చేయి అందివ్వక పోవడమే పతనం.
వెళ్ళగలిగి కూడా వెనకడుగు వేయడం ఓటమి.
చేసే పనిలో అంకితభావం లేకపోవడమే భారీ నష్టం.

**వ్యాపారరంగంలో :**

జీవితంలో ఒడిదుడుకులు తెలిసిన మనిషిగా..బతుకు దెరువులో బాధల్ని అధిగమించిన అనుభవంతో సొంత దేశంలో వ్యాపారం మొదలెట్టి ఎందరికో ఉపాధి కలిపించాలి అనేది గంగిరెడ్డి ఆలోచన. ఈ ఆలోచనను తోటి వాళ్ళతో తరుచూ పంచుకునే వారు కూడా. ఈ క్రమంలో 1960 లో

**(తరువాత భాగం 38వ పేజీ )**

# తెలంగాణ – ఆంధ్రప్రదేశ్‌లో పాలనలో మన రెడ్లు

## తెలంగాణ మంత్రివర్గంలో రెడ్లు :

ఇంద్రకరణ్ రెడ్డి అల్లోల (నిర్మల్), విఠల్ రెడ్డి గడ్డం(ముథోల్),ఆశన్నగారి జీవన్ రెడ్డి(ఆర్మూర్), పోచారం శ్రీనివాస రెడ్డి (బాన్సువాడ), రూరల్ బాజిరెడ్డి గోవర్దన్ (నిజామాబాదు), వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ), దానరి మనోహర్ రెడ్డి (పెద్దపల్లి),పద్మా దేవేందర్ రెడ్డి (మెదక్), భూపాల్ రెడ్డి (నారాయణ్ ఖేడ్), మదన్ రెడ్డి (నర్సాపూర్), జగ్గారెడ్డి (సంగారెడ్డి), మహిపాల్‌రెడ్డి(పటాన్‌చెరు), సీహెచ్ మల్లారెడ్డి (మేడ్చల్), బేతి సుభాష్ రెడ్డి(ఉప్పల్), మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం), దేవిరెడ్డి సుధీర్ రెడ్డి (ఎల్.బి.నగర్), సబితా ఇంద్రా రెడ్డి (మహేశ్వరం)కె.మహేష్ రెడ్డి(పరిగి),

పి.రోహిత్ రెడ్డి(తాండూర్), పట్నం నరేందర్ రెడ్డి(కొడంగల్),ఎస్.రాజేందర్ రెడ్డి(నారాయణపేట), సీహెచ్.లక్ష్మారెడ్డి(జడ్చర్ల), ఆలె వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి(వనపర్తి), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి(గద్వాల్), మర్రి జనార్దన్ రెడ్డి (నాగర్ కర్నూల్), బీరం హర్షవర్దన్ రెడ్డి (కొల్లాపూర్), శానంపూడి సైదిరెడ్డి (హుజూర్ నగర్), జి.జగదీశ్ రెడ్డి(సూర్యాపేట), కంచర్ల భూపాల్ రెడ్డి (నల్గొండ), కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు), పైళ్ల శేఖర్ రెడ్డి(భువనగిరి), ఎం.యాదగిరి రెడ్డి(జనగాం), పెద్దిసుదర్శన్ రెడ్డి (నర్సంపేట), చల్లా ధర్మా రెడ్డి(పరకాల), గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి), కె.ఉపేందర్ రెడ్డి(పాలేరు).

## ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో రెడ్లు :

రెడ్డి శాంతి (పాత పట్నం ), తిప్పల నాగి రెడ్డి (గాజువాక ), అన్నం రెడ్డి అదీప్ రాజ్(పెందుర్తి ), డాక్టర్ సతి సూర్యనారాయణ రెడ్డి (అనపర్తి ), ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి (కాకినాడ ), చర్ల జగ్గి రెడ్డి (కొత్తపేట్ ), ఆదిరెడ్డి భవాని ( రాజమండ్రి సిటీ ), ఆళ్ళ రామకృష్ణ రెడ్డి ( మంగళ గిరి), గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( నరసరావుపేట ), కాసు మహేష్ రెడ్డి (గురజాల), పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి (మాచర్ల), బాలినేని శ్రీనివాస్ రెడ్డి (ఒంగోలు), మాగుంట మహిధర్ రెడ్డి (కందుకూర్), కుందూర్ నాగార్జున రెడ్డి (మార్కాపురం), రామిరెడ్డి ప్రతాప కుమార్ రెడ్డి (కావలి), మేకపాటి గౌతమ్ రెడ్డి (ఆత్మకూర్ ), నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి (కోవూర్), కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూర్ రూరల్ ), కాకాని గోవర్ధన్ రెడ్డి (సర్వేపల్లి), ఆనం రామనారాయణ రెడ్డి (వెంకట గిరి), మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి),మేడ వెంకట మల్లికార్జున రెడ్డి (రాజంపేట), గడికోట శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి), వైఎస్ జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల), పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (కమలాపురం), మూలే సుదీర్ రెడ్డి (జమ్మలమడుగు), రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి (పోద్దుటూర్), సెట్టిపల్లి రఘురామి రెడ్డి (మైదుకూరు), గంగుల బ్రిజేంద్ర రెడ్డి( ఆళ్లగడ్డ), శిల్ప చక్రపాణి రెడ్డి (శ్రీ శైలం), కాటంసాని రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), శిల్ప రవిచంద్ర రెడ్డి (నంద్యాల), కాటసాని రామి రెడ్డి ( బనగానపల్లె),

బుగ్గన రాజా రెడ్డి (ధోన్), కె. చెన్నకేశవ రెడ్డి (ఎమ్మిగనూర్), వై. బాలనాగి రెడ్డి (మంత్రాలయం), వై. సాయి ప్రసాద్ రెడ్డి (ఆధోని), కాపు రామచంద్ర రెడ్డి (రాయదుర్గ్),వై. వెంకటరమణ రెడ్డి (గుంతకల్), కె. పెద్ద రెడ్డి (తాడిపత్రి), అనంత వెంకట్రామి రెడ్డి (అనంతపూర్ అర్బన్), తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి (రాప్తాడు), దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి (పుట్టపర్తి), కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి (ధర్మవరం), పివి సిద్దా రెడ్డి (కదిరి), పెద్దిరెడ్డి ద్వారకానాద్ రెడ్డి (తంబల్లపల్లె ), చింతల రామచంద్ర రెడ్డి (పీలేరు), పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి (పుంగనూర్), డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి), భూమన కరుణాకర్ రెడ్డి (తిరుపతి), బియ్యపు మధుసూదన్ రెడ్డి (శ్రీకాళహస్తి).

**అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లుంది**

# మన వేమన పద్యాలు : భవిష్యత్తు తరాలకు అందిద్దాం



**ముష్టి వేపచెట్టు మొదలుగా బ్రజలకు**
**పరగ మూలికలకు పనికివచ్చు.**
**నిర్దయుండు ఖలుడు నీచుడెందులకగు?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:

విశ్వవృక్షమైన ముష్టి, అమిత చేదుగా ఉండే వేపాకు కూడా ఔషధ రూపంగానైనా లోకానికి ఉపయోగపడతాయి. దుర్మార్గుడు సంఘానికి ఏ విధంగానూ ఉపయోగపడడు, అంతేకాదు హాని కూడా చేస్తాడు.

**నీళ్ళలోన మొసలి నిగిడి యేనుగు బట్టు**
**బైట కుక్క చేత భంగ పడును**
**స్థానబల్మిగాని తన బల్మిగాదయా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:

ఓ వేమనా! నీళ్ళలో ఉన్న మొసలి చిన్నదైననూ ఏనుగును కూడా నీటిలోకి లాగి చంపగలదు. కానీ ఆ మొసలి తన స్థానమైన నీటి నుంచి బయటకి వచ్చినపుడు కుక్క చేత కూడా ఓడింపబడును. మొసలికి ఆ బలము స్థానము వలన వచ్చినదే కాని తన స్వంత బలము కాదు.

**వంపుకర్రగాచి వంపు తీర్చగవచ్చు**
**కొండలన్ని పిండిగొట్టవచ్చు**
**కఠినచిత్తు మనసు కరిగింపగా రాదు.**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:

వంకర కర్రను మంటలో వేడి చేసి తిన్నగా చేయవచ్చు, కొండలను పిండి చేయవచ్చు. కఠిన చిత్తుని దయావంతునిగా మార్చలేం.

# ఉదయించిన రాజీవ్ యువ కిరణాలు

నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి (జ. 1960, సెప్టెంబర్ 13) ఆంధ్రప్రదేశ్‌కి చెందిన రాజకీయ నాయకుడు. నిజాం కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయాల లో బీకాం, ఎల్ఎల్‌బీ చదివాడు. నిజాం కళాశాల విద్యార్థి సంఘ నాయకునిగా పనిచేశాడు.

రాష్ట్రం తరఫున రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లకు ప్రాతినిధ్యం వహించాడు. ఈయన కెప్టెన్‌గా ఉన్నప్పుడు జట్టులోని ప్రముఖులలో అజారుద్దీన్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హర్షా భోగ్లే – ప్రఖ్యాత క్రికెట్ వ్యాఖ్యాత ఉన్నారు. 2010–నవంబరు 25 న 16 వ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి 2014 ఫిబ్రవరి 19 వరకు పదవిలో కొనసాగినారు.



## వ్యక్తిగత జీవితం

కిరణ్ కుమార్ రెడ్డి 1960 సెప్టెంబరు 13న నల్లారి సరోజమ్మ, అమరనాథరెడ్డిలకు హైదరాబాదులో జన్మించాడు. రమణారెడ్డి కుమార్తె రాధికారెడ్డిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు కుమార్తె నీహారిక, కుమారుడు నిఖిలేష్ ఉన్నారు. నందమూరి బాలకృష్ణ, భారత క్రికెట్ జట్టు కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ ఈయనకు సహాధ్యాయులు.

కిరణ్ కుమార్ రెడ్డికి క్రికెట్ అంటే ఇష్టం. హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా రాణించాడు.

## రాజకీయ ప్రస్థానం

తండ్రి అమరనాథరెడ్డి 1987లో మృతి చెందిన తరువాత, 1988లో వాయల్పాడు ఉప ఎన్నికల్లో తల్లి నల్లారి సరోజమ్మ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయింది. 1989 సాధారణ ఎన్నికల్లో కిరణ్ పోటీ చేసి గెలిచాడు. 1994 లో భారీ తేడాతో ఓటమి చవిచూచినా, 1999, 2004, 2009 ఎన్నికల్లో వరుసగా గెలిచి హ్యాట్రిక్ నమోదు చేశాడు. 2004లో ప్రభుత్వ చీఫ్ విప్‌గా, 2009లో అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికయ్యాడు.

2004లో దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకత్వ పగ్గాలు చేపట్టిన తర్వాతే రాష్ట్ర మీడియా దృష్టిని ఆకర్షించారు. గత ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఎన్నికై వైఎస్ఆర్‌కు నోట్లో నాలుకలా మెలిగారు. ప్రధానంగా అప్పటి ఆర్థిక మంత్రి రోశయ్యకు కుడి భుజమైతే కిరణ్ కుమార్ రెడ్డి ఎడంభుజంగా ఉన్నారు. రాజకీయంగా నేదురుమల్లి జనార్ధనరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి లతో సన్నిహితంగా వుండేవాడు. వై.యస్.రాజశేఖరరెడ్డితో మొదట్లో విరోధమున్నా, తర్వాత ఆయనకు సన్నిహితమయ్యాడు.

## ముఖ్యమంత్రిగా

2010 (సెప్టెంబర్ 25–2014 (ఫిబ్రవరి 19) ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి. కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు.

1. **దరల నియంత్రణకు పర్యవేక్షణ కమిటీ** : ఇది

మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో పనిచేస్తుంది...

**2. మీ సేవ** : ఐటీ పరిజ్ఞానం ద్వారా సామాన్యుడికి పారదర్శకంగా, సులభంగా, వేగంగా సేవలందించే పథకం. 12 సేవలతో ప్రారంభమైన ఈ పథకం వచ్చే ఏడాది మార్చి 31 నాటికి 50 సేవలను అందిస్తుంది.

**3. రచ్చబండ 1, 2** : ఎలాంటి అండ లేని నిరుపేదలకు ప్రభుత్వ పరంగా సహాయం అందేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనివల్ల దాదాపు కోటి మంది పేదలకు ప్రయోజనం కలుగుతుంది.

**4. విద్యా పక్షోత్సవాలు** : రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ధ్యేయంతో రూ. 3,500 కోట్ల వ్యయంతో గత జూన్ మాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**5. రాజీవ్ యువ కిరణాలు** : (మూడేళ్లలో 15 లక్షల ఉద్యోగాలు)... 2014 నాటికి 15 లక్షల మంది యువతకు నైపుణ్యం కల్పించటం, పబ్లిక్, ప్రైవేట్ రంగాలతో అనుసంధానం చేసి ఉపాధి కల్పించటం, పరిశ్రమలకు అవసరమయ్యే విధంగా పాఠ్యాంశాలను తీర్చిదిద్దటం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**6. ఇందిర జలప్రభ** : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు చెందిన 10 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావటానికి రూ. 1,800 కోట్లతో అక్టోబరు రెండు నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల కుటుంబాలను పేదరికానికి దూరం చేయాలన్నది సంకల్పం.

**7. రూపాయికేకిలో బియ్యం** : రాష్ట్రంలో నిరుపేదలందరికీ కడుపు నిండా భోజనం పెట్టాలన్న సంకల్పంతో ప్రారంభించిన ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 7.50 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అంచనా.

**8. స్టేట్ మిల్క్ మిషన్** : రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.

**9. సాగురైతుల రక్షణకు చట్టం** : కౌలు రైతులకు మేలు చేకూరే విధంగా భూమి లైసెన్సు పొందిన సాగుదారుల ఆర్డినెన్స్‌ను చట్ట రూపంలోకి తెచ్చారు.

**10. పంట రుణాలకు జీరో వడ్డీ** : లక్ష రూపాయల దాకా రుణం తీసుకున్న రైతులు సకాలంలో దాన్ని చెల్లిస్తే జీరో వడ్డీ పథకం వర్తింపజేస్తారు. దీనివల్ల 95 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

1.16 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్... వచ్చేనెల చివరికల్లా 1,16,000 ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను పూర్తిగా నోటిఫై చేస్తారు. ఏపీపీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, ఉపాధ్యాయుల డీఎస్సీ నియామక సంస్థ వంటివి ఉద్యోగాలను భర్తీ చేస్తాయి... స్త్రీనిధి మహిళా బ్యాంక్... మహిళలు చిన్న చిన్న అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్ సంస్థలను ఆశ్రయించకుండా తక్కువ వడ్డీతో 24 వాయిదాలలో తీర్చుకునే వెసులుబాటు కల్పించారు..

## మన వేమన పద్యాలు

**మేడిపండు చూడ మేలిమై యుండును**
**పొట్ట విచ్చి చూడ పురుగులుండు**
**పిరికివాని మదిని బింకమీలాగురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

ఓ వేమనా! పైకి మేడిపండు ఎర్రగా పండి చక్కగా కన్పించుచుండును. దానిని చీల్చి చూడగా పొట్టలో పురుగులుండును. పిరికివాడు పైకి గాంభీర్యముగా ప్రదర్శించినప్పటికీ పిరికి తనము కలిగియుండును.

# మానవతా వాది, మృదు స్వభావి - డి.కె. వెంకటేశ్వరమ్మ

ఆమె.....

రాజకీయంగా ఏ పదవి చేపట్టలేదు... సామాజిక స్థాయిలో ఏ సంస్థను నడపలేదు.... తెగించి పోరాటాలు చేయలేదు.... భరించి ఉద్యమాల్లో పాల్గొనలేదు.. అయినప్పటికీ ప్రజలమనిషిగా, పేదల పెన్నిధిగా, జనం చేత జై కొట్టించుకుంది.

**ఆ మహిళా తేజం ..... డీకే వెంకటేశ్వరమ్మ!**

**వివరాల్లోకి వెళ్తే...**

గద్వాల దగ్గర అనంతపురం గ్రామంలో రంగారెడ్డి రామలింగమ్మ దంపతులకు వెంకటేశ్వరమ్మ 1926 లో జన్మించింది. తల్లిదండ్రులకు వెంకటేశ్వరమ్మ ఏకైక సంతానం. రంగారెడ్డి భూస్వామ్య రైతు. వీరి పూర్వికులు నాడగౌడలుగా పనిచేశారు. నాడగౌడ అంటే మండలాధిపతి అని అర్థం.

గద్వాల, ఆత్మకూరు, సంస్థనాదీశులు మొదట నాడగౌడరికం చేసిన వాళ్ళే. వెంకటేశ్వరమ్మ హిందీలో విశారద పరీక్ష ఉత్తిర్ణురాలు అయ్యింది. రామాయణ మహాభారతం గ్రంధాలు విద్యాభ్యాసంలో భాగంగా కంఠస్తం చేసింది. పురాణాల మీద చిన్నతనం నుండే మంచి పట్టు సాధించింది.

చిన్నతనం నుండి శ్రద్ధ దేశ భక్తి, ఈ మూడు నియమాలను అనుసరించిన వెంకటేశ్వరమ్మ, తన జీవితం చివరి వరకు వాటినే అనుసరిస్తూ బతికింది. అందుకే గద్వాల రాజమాతగా నేటికి ప్రజల నాలుకల్లో బతుకుతున్నది.

**డీకే సత్యారెడ్డి జీవన సహచరిగా....**

వెంకటేశ్వరమ్మ వివాహం ధర్మవరపు కొట్టం సత్యారెడ్డితో 1940 వ దశకంలో జరిగింది. వివాహం నాటికి సత్యారెడ్డి నిజాం వ్యతిరేక పోరాటానికి మద్దతుదారుడుగా ఉన్నాడు. ఈ పోరాటాలు మనకెందుకు అంటూ ఆమె ఏనాడు భర్తకు అడ్డు చెప్పలేదు. జనం కోసం పోరాడటమే లక్ష్యంగా భర్తకు అన్నీ విధాలా సహకరించింది.

ఒకవైపు సత్యారెడ, పాగా పుల్లారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, గడియారం రామకృష్ణశర్మ, తదితరులతో కలిసి నిజాం వ్యతిరేక పోరాట కార్యక్రమాల్లో పాల్గొంటూ తీరిక లేకుండా గడిపే వాడు. నిజాం ప్రయివేటు సైన్యం రజాకార్ల ఆగడాలకు అడ్డంకులు సృష్టంచేవాడు. మరోవైపు సత్యరెడ్డి ఇంటికి అజ్ఞాతవాసం గడుపుతున్న ఉద్యమ కారులు వచ్చి వెళ్లేవారు.

వచ్చిన ప్రతి ఒక్కరికి సత్యారెడ్డి ఇంట్లో రక్షణ... భోజన వసతి...దొరికేది. వెంకటేశ్వరమ్మ అన్నీ దగ్గరుండి సహనంతో చూసుకునేది. ఆ సమయంలోనే వెంకటేశ్వరమ్మకు తెలంగాణ రాజకీయ సామజిక ఆర్థిక పరిస్థితుల పట్ల ఒక అవగాహన ఏర్పడింది. తర్వాత ఆ పరిస్థితులపై గట్టి పట్టు ఏర్పడటం మాత్రమే కాదు, కాలక్రమంలో మంచి వాగ్ధాటి కూడా ఏర్పడింది. అనేక మంది ఉద్యమకారులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇంట్లో ఏర్పాటు చేసుకునే సమావేశల్లో పాల్గొనడం మొదలెట్టింది.

ఇటువంటి పరిస్థితిల్లో డీకే సత్యారెడ్డి మీద ప్రభుత్వం నుండి కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఆ తర్వాత కొంత కాలానికి పట్టుబడినప్పటికీ కాల్చివేత అమలు చేయకుండా (

**( తరువాతి భాగం 46వ, పేజీలో )**

# రెడ్డిగారి కోట

- నల్లా సాయి రెడ్డి

మీరు... ఎందరికి దాతలుగా ఎన్నో పుణ్యకార్యాలకు సాయం అందించారు. ఏ దైవమో మీ కోసం మంచి చేస్తుంది. మరలిపోయిన ఆ కాలం తిరిగి మళ్లీ మన ముందుకు వస్తుంది. సింహంలా మీరు తిరిగి మా ముందుకొచ్చే రోజొకటి ఉందయ్యా..." మల్లయ్య మాటలేవి రాఘవ రెడ్డికి వినిపించనట్లు నిస్తేజమైన చిరునవ్వు..

ఇంకా ఎన్ని రోజులు నెట్టుకొచ్చేయమంటావు... నీతో ఇంకెంతకాలం ఇలాగే అబద్దాలు మాట్లాడించ మంటావు మల్లయ్యా...! ఎందుకో తెలియదు... ఈ రోజు సూర్యాస్థమయం తరువాత మళ్లీ వచ్చే సూర్యోదయాన్ని చూడగలను అనిపించట్లేదు. కానీ, నాకు ఇంతకాలం తోడున్న నిన్ను చూడకుండా వెళ్లి పోవాల్సిన కాలం వస్తుందని అనుకున్నాను... కానీ, అదృష్టమో, దురదృష్టమో కానీ, నువ్వు ఇప్పటి వరకు మాత్రమే నా వెంట రాగలవు. ఇంతకన్నా ముందుకు నాతో రాలేవు... మాటలలో ఏదో నీరసత్వం ఇంతవరకు లేని దైన్యత. ఒకప్పటి పరిస్థితులు గుర్తొచ్చి ఉంటాయి.

" మీకు ఏం కాదయ్యా...మీరు అందరి మేలు కోరుకున్న వారు. ఆ చల్లని ఆశీర్వాదాలే మిమ్మల్ని దీవిస్తాయి..." పొంగుతున్న దైన్యాన్ని గొంతులో దాచి, ఓదార్పు మాటలు వినిపించాలన్నా కూడా, భయం కలిగేంత నిశ్శబ్ధం... గాలి కదులుతున్నా కూడా తెలిసేంత ప్రశాంతత నిండిన వాతావరణం. మంద్రంగా కదులుతున్న గాలులు. రెపరెపలాడుతున్న దీపం... గణపతి మండపంలో నిలచేందుకు చేసే విఫల యత్నం. కాళ్లు, చేతులు కదిలేందుకు కూడా నిరాకరిస్తూ... శరీరంలో నిండిన నిస్సత్తువ. గొంతులో ఉన్న కాస్తంత తడి ఆరిపోతూ... గాలి పీల్చుకునేందుకు కూడా నిరాకరిస్తున్న శరీరం... పరిస్థితి గమనించి...కాసిన్ని మంచినీళ్లు తాగించడానికి చేసిన ప్రయత్నం కూడా... విఫలమే అయింది. "అయ్యా...రాఘవయ్యా... ఏమయింది...హా...ఎందుకు ఇలా...ఒరిగిపోతున్నారు..." కూర్చోబెట్టే ప్రయత్నం చేసినా..తిరిగి పడిపోయే..స్థితిలో...సింహం విగ్రహానికి ఆనించి కూర్చొబెట్టే ప్రయత్నంలో మల్లయ్య చేసిన ఏ ప్రయత్నం ఫలించలేదు.

రాజసింహం ముందు..మరో సింహం నేలకొరిగినట్లు... సింహం విగ్రహం నీడలో..రాఘవ రెడ్డి జీవం లేని ఓ బొమ్మయ్యాడు. అన్ని బాధల నుండి, బంధాల నుండి తెంచుకున్న చివరి క్షణం దు:ఖం నుండి ఆనందంలో విహరించే పక్షిలా...మల్లయ్య కంటిలో నీటి చుక్కలా...

❋❋❋

తూర్పున సూర్యుడు ఉదయించాడు... ఎప్పటిలాగే...ఎలాంటి మార్పులేదు. కొండ మీద ఆలయంలో సుప్రభాతం వినిపిస్తుంది మంద్రస్థాయిలో... పక్షుల కిలకిలరావాలు, పంటపొలాలకు బయలుదేరే రైతుల సందడి మొదలయింది. బంగారు రంగులో మెరిసే సూర్యకిరణాలు భూదేవి ఒడిని చేరుతున్న వేళ మిళమిళ మెరిసే పంటపొలాలు, ఆకుపచ్చని తివాచీలు పరుచుకున్న జిలుగురంగులతో మెరిసే పంటకాలువల సోయగాలు...

అంతా సాధారణంగానే ఉన్నాయి...ఏం తెలియనట్లు గ్రామం పనులలో నిమగ్నమైంది. రెడ్డిగారి కోట తలుపులు ఇంత సమయమైనా, ఇంకా తెరుచుకోలేదు. ఎత్తైన ఆ కోట లాంటి బంగళాలోకి గాలి కూడా వెళ్ళడానికి తటపటాయిస్తుంది. పూలమొక్కలు దిగాలుగా తలవాల్చుకొని ఉన్నాయి.

(తరువాత భాగం వచ్చే రెడ్డి జాగృతి సంచికలో...)

# క్యాలిక్యులేటర్‌ను మించిన వేగంతో లెక్కలు

**అంకెలలో ఎన్నైనా లెక్క పక్క కూడికలు, తీసివేతలు భాగహారాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎంత పెద్ద లెక్కలైనా అతని ముందు బలాదూర్ దీనికోసం పేపర్, పెన్ అసలు అక్కర్లేదు. ఎంత క్లిష్టమైన లెక్క నైనా చిటికలు చేయగల సమర్ధత అతనిది. అతని మేధస్సుకు ప్రపంచ రికార్డులు సైతం పాదాక్రాంతం అవుతున్నాయి.**

వేద గణిత పోటీలో తిరుపతికి చెందిన జయప్రకాష్ రెడ్డి ప్రపంచ రికార్డ్ ను నమోదు చేశాడు. ఇరవై పాతికలు ఎంతో చెప్పాలంటే మనం పేపర్ , పెన్నుతో కుస్తీ పట్టాల్సిందే. అది కాదు అనుకుంటే కాలిక్యులేటర్‌ను ఆశ్రయిస్తామని కానీ యాభై అంకెల సంఖ్యను ఇరవై ఐదు తో గుణించాలి అంటే కాలిక్యులేటర్‌కి కూడా ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం.

కానీ తిరుపతికి చెందిన జయప్రకాష్ రెడ్డి కేవలం ముప్పై మూడు సెకన్ల వ్యవధిలో యాభై అంకెల సంఖ్యను ఇరవై ఐదుతో గురించి సమాధానం చెప్పాడు. అంతే కాకుండా ఇప్పటివరకు ఉన్న యాభై సెకనుల గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును బద్దలు కొట్టి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. తిరుపతిలో బ్రిటన్ సంస్థ రిపబ్లిక్ హెూల్డర్స్ రికార్డ్స్ నిర్వహించిన పోటీలో జయప్రకాష్ రెడ్డి కేవలం ముప్పై మూడు సెకన్లలో రికార్డ్ సృష్టించాడు. చిన్నప్పటినుంచి గణితంపై మక్కువ పెంచుకున్న జయప్రకాష్ రెడ్డి విద్యార్థి దశలోనే వేద గణితంపై పట్టు సాధించాడు. పెన్ను కాగితంతో పని లేకుండా ఎంత పెద్ద లెక్క నైన ఇట్టే చేయగల సామర్థ్యాన్ని సాధించాడు. తాజాగా వేద గణితంలో జయప్రకాష్ రెడ్డి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. కేవలం ముప్పై మూడు సెకన్లలో యాభై అంకెల సంఖ్యను ఇరవై ఐదు తో గురించి అంతకు ముందు ఉన్న యాభై సెకన్ల రికార్డ్‌ను బద్దలు కొట్టాడు.

వేద గణితం ద్వారా క్లిష్టమైన గణిత శాస్త్రాన్ని ఇష్టంగా మార్చుకోవచ్చు అన్నారు జయ ప్రకాష్ రెడ్డి విద్యార్థులను మేధస్సుకు పదును పెడితే ఎన్ని రికార్డులు అయినా నెల కోల్పోవచ్చు అన్నారు. సాధనతో పాటు పట్టుదల, కృషి ఉంటే రికార్డులను



సొంతం చేసుకోవడం పెద్ద కష్టమేమి కాదు అని విద్యార్థుల్లో వేద గణితాన్ని ప్రోత్సహించే అందుకు ప్రయత్నిస్తాను అంటున్నారు.

విజయాన్ని నా తల్లిదండ్రులకి, నా గురువులకు అంకితం చేస్తున్నాను. విద్యార్థులను ఇదే విధంగా ఇతని లాగా తయారుచేయాలని ఆశయం. ఏవైతే క్లాసుల ద్వారా మన విద్యార్థుల్లో తెలియని శక్తి ఉంటుంది. అసలైతే వేదిక్ మ్యాథ్స్ భారతీయుల సొత్తు.

కాకపోతే ఇది విదేశాలలో ఎక్కువగా బయటకు దేశాలు ఎక్కువగా ప్రచురణకి చెందింది. దానికి నేను మన భారతదేశంలో మళ్లీ తీసుకొచ్చి మళ్ళీ మన భారతదేశానికిదానికి ఏం చేయాలి అనుకుంటున్నాం. ప్రపంచ రికార్డు తనపై మరింత బాధ్యత పెంచింది అని, విద్యార్థుల్లో గణితంపై ఉన్న ఆందోళనను తొలగించేందుకు కృషి చేస్తానని జయప్రకాష్ రెడ్డి అంటున్నారు. ❉

## మన వేమన పద్యాలు

**నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు**
**తళుకు బెళుకు రాళ్ళు తట్టడేలా?**
**చాటు పద్యమిలను చాలదా యొక్క**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:
ఓ వేమనా! నిజమైన మంచి నీలమణి ఒక్కటైనా చాలును. అంతేగానీ ఊరక మెరిసే గాజురాళ్ళు తట్టెడు ఉన్ననూ వ్యర్థమే. చాటు పద్యము ఒక్క దానిని విన్ననూ చాలును గదా! అనేక రసహీన పద్యములను విన్ననూ నిరుపయోగమే కదా! అని భావం.

(31వ, పేజీలోని భాగం తరువాత )

రంగూన్ నుండి భారతదేశానికి తిరిగి వచ్చిన గంగిరెడ్డి, అనుకున్న ప్రకారం వ్యాపార రంగంలో అడుగుపెట్టాడు. మొదట ఆరవల్లి దగ్గర మంచిలిలో చక్కెర కార్మాగారంలో భాగస్వామ్యం తీసుకున్నాడు. తర్వాత విశాఖపట్నంలో వి. బీ. వి. రెడ్డి సారధ్యంలో నడుస్తున్న " ధనరెడ్డి అండ్ కంపెనీ షిప్పింగ్ ఏజెన్సీ " లో ఎగుమతి దిగుమతి వ్యాపారరంగంలో భాగస్వామ్యం అయ్యాడు. అనుకున్నట్టుగానే ఈ రెండు చోట్లా గంగిరెడ్డి తరుపున ఎందరో ఉపాధి పొందారు.

విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలలో కొవ్వూరి గంగిరెడ్డి అంటే తెలియని వాళ్ళు లేరు. ఎందరో జీవితాలు అక్కడ నిలబడ్డాయి. వ్యాపారం చేస్తున్నాను అనే ఆలోచనతో కాదు, ఇక్కడ ప్రజలు బతుకుతున్నారు అనే అంశానికి కట్టుబడి వ్యాపారం కొనసాగించిన హృదయశీలి గంగిరెడ్డి.

### రాజకీయరంగంలో

1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాడు గంగిరెడ్డి. ఎన్టీఆర్ తో వీరికి ప్రత్యేక అనుబంధం ఉన్నది. నమ్మకానికి నమారుపేరైన గంగిరెడ్డి గారికి ఎన్టీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవారు. ఈ క్రమంలో 1984 మే 27, 28, 29... పోర్టు జింఖానా మైదానం, విశాఖపట్నంలో జరిగిన మహానాడు కార్యక్రమాలకు ఆహ్వాన సంఘం ఛైర్మన్‌గా గంగిరెడ్డిని ఏరికోరి నియమించడం జరిగింది. అంకితభావానికి మారుపేరైన గంగిరెడ్డి, మహానాడును జయప్రదం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాదు రాజకీయంగా అనేక విషయాల గురించి ఎన్టీఆర్ ❉

# జనహృదయ యువ నేత - చామల కిరణ్ కుమార్ రెడ్డి

చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ పేరు అన్ని రాజకీయ పార్టీ ముఖ్యనేతలకు సుపరిచితం.

**నేపథ్యం :**

చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి స్వస్థలం శాలిగౌరారం ఊరు, మండలం నల్గొండ జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం. చామల వాసుదేవ రెడ్డి, చామల అరుణ రెడ్డి పుణ్య దంపతులకు 1974 జులై 23వ తేదీన జన్మించారు.





వ్యవసాయ కుటుంబంలో పుట్టడంచేత ఒక రైతు జీవనం ఎలా ఉంటుందో చిన్నప్పటి నుండి దగ్గరగా చూసాడు, స్కూల్ విద్యను అభ్యశించడానికి నల్గొండలో సెయింట్ ఆలఫెన్స్ హైస్కూల్ లో 10వ,తరగతి వరకు చదివి ఆ తర్వాత ఇంటర్మీడియట్ కోసం నెల్లూరు నారాయణ కాలేజీ లో పూర్తి చేసుకున్నాడు. డిగ్రీ సమయంలోనే విదేశాలకు వెళ్లి యూరోప్‌లో కొంత కాలం, గ్రాడ్యుయేషన్ కోసం మళ్ళీ ఆస్ట్రేలియాకి వెళ్లి అక్కడ 1993 నుండి 2000 వరకు ఉండడం జరిగింది, విద్యార్థి దశలోనే స్కూల్, కాలేజీ లలో పలు కార్యక్రమాలకు న్యాయకత్వం వహించడం జరిగింది అప్పటినుండే తనలో అంతర్మధనం మొదలయి ఎప్పటికైనా రాజకీయాల వైపు అడుగు వేయాలని నిర్ణయించుకున్నాడు.

**రాజకీయ రంగ ప్రవేశం :**

2000 సంవత్సరం తర్వాత ఇండియా కి తిరిగి వచ్చి అప్పటి పరిస్థితులను గమనిస్తూ 2005 లో మొదటి సారిగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చేరి పని చేస్తూ 2006 లో శాలిగౌరారం మండల జిల్లా పరిషత్ టికెట్ ఆశించడం అది రాకపోవడం అటు తర్వాత ఇండిపెం డెంట్‌గా నామినేషన్ వేయడం ఉపసంహరించుకోవడం జరిగింది.

2006 లో మండలంలో యువజన కాంగ్రెస్ అధ్యక్ష కమిటీ లో సెక్రటరీగా నియమిచడం జరిగింది. జిల్లా స్థాయిలో పనిచేయాలన్న కోరికతో చోటుకోసం ప్రయత్నించండం అక్కడ కొంత నిరాశ కలగడం అంతలోనే 2006 లో సౌత్ ఇండియా నుండి మంచి వాక్ చాతుర్యం, హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడే వ్యక్తి, చురుకుగా పనిచేసే నాయకుడికోసం INC వెతుకుతున్న క్రమములో అల్ ఇండియా యూత్ స్టూడెంట్ విభాగంలో జనరల్ సెక్రటరీ ఇంచార్జి గా ఫస్ట్ తన పేరును తీసుకోవడం జరిగింది.

2007 సంవత్సర సమయంలో రాహుల్ గాంధీ గారు సూచన మేరకు డిస్కవరీ ఇండియా టూర్ పెట్టడం జరిగింది ఆ టూర్లో ఫస్ట్ రాష్ట్రానికి వచ్చింది ఒరిస్సా అప్పుడు ఆ టాస్క్ ఫోర్స్ లో

ఇండియా యూత్ స్టూడెంట్ విభాగంలో జనరల్ సెక్రటరీ ఇంచార్జి భాధ్యతలు తీసుకొని రాహుల్ గాంధీ గారు ఒరిస్సా రాకముందే అక్కడికి వెళ్లి అక్కడ అందరితో కోఆర్డినేటర్ చేస్తూ అక్కడి పరిస్థితులను తెలుసుకొని రాహుల్ గాంధీకి వివరిచడం చేస్తూ కర్ణాటక, ఛత్తిస్‌గడ్, ఒరిస్సా మూడు రాష్ట్రాలని



అప్పగించిన క్రమములో వాటిని చూసుకోవడం జరిగింది.

ఆమ్ ఆద్మీ సిపాయ్ అనే ప్రోగ్రాం పెట్టడం జరిగింది. మొదటి ప్రోగ్రాం ఇండియాలో వికాస్ స్కూల్ భాచుపల్లి హైదరాబాద్ లో జరిగింది అప్పుడు రాహుల్ గాంధీ గారు 3 రోజులు హైదరాబాద్ లో ఉండటం జరిగింది అప్పుడు డిస్కవరీ ఇండియా టూర్ లో తన పనితనం నచ్చి ఆమ్ ఆద్మీ సిపాయ్ ప్రోగ్రాంకి నేషనల్ కోఆర్డినేటర్ గా నియమించి 5 రాష్ట్రాలకి ఇంచార్జి ఇవ్వడం జరిగింది.

అ తర్వాత 2008 లో ఇండియా స్థాయిలో పొలిటికల్ జనరల్ సెక్రటరీ చేయడం మొదటి దశలో గోవా, మహారాష్ట్ర, దాద్రనగర్ హవెలి ఇంచార్జి గా తర్వాత దశలో 2009లో కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జి గా నియమిచడం జరిగింది.

చామల్ కిరణ్ రెడ్డి గారు తనకు అప్పగించిన పని చేయడంలో 100% తన ఆలోచనతో ఎలా ముందుకెళ్తాడో అదే విధంగా తన ముక్కుసుటి తనం కొంతమందికి ఇబ్బందిగా అనిపించడం ఆ ఇబ్బంది 2010-11లో రాహుల్ గాంధీ గారికి దూరం చేయడంలో ఒక కారణంగా ఉన్నది,

ఆ సమయంలో ఇండియా స్థాయిలో యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ కి సనాహాలు జరుగుతున్నపుడు సభ్యత్వం చెప్పట్టి ఆ సభ్యుల ద్వారా ఎలక్షన్ జరిపి యూత్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేయాలనీ నిర్ణయిస్తున్న క్రమములో కిరణ్ రెడ్డి గారు వ్యతిరేకించడం జరిగింది ఇలా చేస్తే యూత్ స్థాయిలోనే గ్రూప్ రాజకీయాలు మొదలవుతాయి, డబ్బులు ఖర్చుచ్చేసే అవకాశం ఏర్పడుతుంది ఇలా ఇంకా కొన్ని కారణాలు ఉత్పనమావుతాయి అని చెపుతూ డబ్బులు పెట్టాల్సి వచ్చినపుడు ఇంట్లో ఎవ్వరు ఒప్పుకోరు అసలు ఆ వయసులో వాళ్లకు డబ్బులు ఎక్కడినుండి వస్తాయి సామాన్య, మధ్య తరగతి వాళ్ళు అసలు ఆసక్తి చూపించరు ఇప్పటికే మన స్కూల్ లలో టీచర్ నువ్వు డాక్టర్ అయితావా ఇంజనీర్ అయితావా ఇంకేమ్మనా అయితావా అని అడుగుతారే తప్పా నువ్వు రాజకీయ నాయకుడివి అవుతావా ప్రజలకు సేవ చేయగలవా అని అడగరు అని కిరణ్ గారు అంటుంటారు రాజకీయ అంటేనే అదొక అంటరాని వృత్తి అక్కడ అంతా స్వార్థమే ఉంటది అని సమాజంలో చిత్రికరించబడుతుంది యువత రాజకీయాలలోకి రావాలని చామల కిరణ్ రెడ్డి గారు బలంగా కోరుకుంటారు.

ఇలా ఎలక్షన్స్ ద్వారా యూత్ కాంగ్రెస్ కి ఎంపిక చేయడం కొంత కష్టం అంటూ వివరిస్తూ ఉ






దాహరణకి ఒక పదవికి 5గురు పోటీ చేస్తే ఒక్కడే గెలుస్తాడు మిగతా నలుగురు గెలిచినవాడి కింద పనిచేయాలి వాడు నేను నీతో సమానంగా పోటీ చేసిన వాడిని అని ఒక భావనతో అతడు సరిగా గెలిచినా వాడితో పని చేయలేడు అప్పుడు పార్టీకి నష్టం జరుగుతది అని అదే విషయం రాహుల్ గాంధీ గారికి నేరుగా వివరించడం రాహుల్ గాంధీ గారు తర్వాత ఆలోచిందా అంటున్న క్రమములో కొంతమంది కిరణ్ రెడ్డి గారికి వ్యతిరేకంగా కిరణ్ గారి ఆలోచనని వక్రీకరించి రాహుల్ గారికి చెప్పడం అలా కొంత పార్టీకి దూరం జరగడం తనకున్న పదవి పోవడం జరిగింది అతర్వాత యూత్ కాంగ్రెస్ నుండి వెళ్లిపోవడం జరిగింది.

మళ్ళీ 2016 లో అంతకుముందు ఉన్న తనతో పనిచేసిన సహచర నాయకులు ఇప్పుడు మంచి స్థాయిలో ఉంటూ రాహుల్ గాంధీ గారికి చామల కిరణ్ కుమార్ రెడ్డి గురించి చెప్పడం రాహుల్ గాంధీ గారు కూడా వెంటనే స్పందించి అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఫోన్ చేసి వెంటనే చామల కిరణ్ కుమార్ గారిని పార్టీకోసం మళ్ళీ పని చేయమని చెప్పడం జరిగింది.

2017లో రేవంత్ రెడ్డి గారితో కలవడం అతనితో కలిసి పనిచేయడం అదే క్రమములో 2018 ఎలక్షన్స్ ప్రచారంలో హెలికాప్టర్ టూర్ మొత్తం కోఆర్డినేటర్ గా బాధ్యతలు తీసుకొని నిర్వహించడం జరిగింది. 2019లో USA లో జరిగిన TDF మీటింగ్స్ కి రేవంత్ రెడ్డి గారితో, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారితో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

2021లో అస్సాంలో జరిగిన జనరల్ అసెంబ్లీ ఎలక్షన్ ప్రచారంలో ప్రియాంక గాంధీ గారి న్యాయకత్వంలో ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా పనిచేయడం జరిగింది. ❄

**జీవిజంపుటెల్ల శివభక్తి తప్పుటే**
**జీవునరసి కనుడు శివుడె యగును**
**జీవుడు శివుడను సిద్ధంబు తెలియరా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

శివుడికి, జీవుడికి మధ్య బేధం లేదు. తరచి చూస్తే జీవుడే శివుడు, శివుడే జీవుడు. ఏ జీవినీ హీనంగా చూడరాదు. జీవిని చంపడమంటే శివభక్తి తప్పడమే. జీవహింస మహాపాపం అన్నారు పెద్దలు.

## తెలంగాణ సాయుధ పోరులో

# రెడ్ల నాయకత్వాన్ని, చరిత్రని కనుమరుగు చేసే ప్రయత్నం

తెలంగాణ ప్రజల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రారంభించి ముందుండి నడిపించిన రావినారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సిహ్మారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి లను విస్మరించి గ్రామస్థా యిలో పని చేసిన చాకలి ఐలమ్మకు మొన్న వర్ధంతి, నిన్న జయంతి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపడం అంటే రెడ్ల చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నమే కాకుండా రెడ్ల చరిత్రని కించపరచడమే.

ఒకవేళ ఐలమ్మ మహిళ కావడం వల్ల ఈ ప్రత్యేక గుర్తింపు అనుకుంటే మంచిదే కానీ ఆరుట్ల కమలాదేవిని ఎందుకు విస్మరిస్తున్నట్టు తెలంగాణ సాయుధ పోరులో రెడ్ల నాయకత్వాన్ని, చరిత్రని కనుమరుగు చేసే ప్రయత్నం కాకపోతే మరేమిటి? ఆరుట్ల కమలాదేవి పోరాటం త్యాగం. తన కోసం,తన భూమి కోసం చేస్తే వీరనారి అయితే? ఉన్నతంగా బతికే ఆస్తులు, అంతస్తులు.

అవకాశం ఉన్నా వాటన్నింటినీ త్యాగం చేసి దీర్ఘకాలిక పోరాటం చేసిన కమలాదేవి ఏం అవుతుందో మీరే చెప్పాలి? ఆరుట్ల కమలాదేవి పోరాటం ముగిసిన తర్వాత శాసనసభ్యురాలుగా కూడా ఉన్నారు కదా? ఎందుకు వీరి జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరవడం లేదు? మా ప్రశ్నకు సమాధానం కావాల్సిందే...

తెలంగాణ వీరనారి... రోషమున్న పోరుదారి...
బందూకు ఎత్తిన మగువ... నిజాంను ఎదురించిన
తెగువ...విరిసిన ఎర్రమందారం
తరతరాలకు చెదరని శౌర్య సిందూరం...



ఆరుట్ల కమలమ్మ తెలంగాణ నేల కోసం నెత్తురు చిందించిన నిజమైన కథ...!

రాక్షస రజాకార్లకు ఎదురు తిరిగి పోరాడింది. తన రౌద్రం నెత్తురుగా చింది వీరగాథను లిఖించింది. మరో రుద్రమగా కీర్తింపబడింది. సాహస ముద్రగా స్థిరపడింది. అయినా అధికారిక గుర్తింపు లేదు. ఎందుకు? పోరాటానికి కూడా కులం మరకలు అంటి స్తున్నారా? స్ఫూర్తిదాయక మహిళాశక్తిని కులం పేరుతో మరుగున పడేస్తున్నారా?

### కమలమ్మ జననం :

నల్లగొండ జిల్లా ఆలేరు తాలూకా మంతపురిలో పల్లా వెంకటరామిరెడ్డి లక్ష్మీనరసమ్మ దంపతులకు 1920 లో కమలాదేవి జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు రుక్మిణి.ఆ రోజుల్లో గ్రామాల్లో పాఠశాలలు లేవు . ఆడపిల్లలు చదువుకుంటారనే ఆలోచనలేదు. చదువుకునే

అవకాశాలు లేవు . అందువల్ల ఇంటి పనులు , వంటపనులు చూసుకుంటూ అందరు ఆడపిల్లలలాగే పెరగసాగింది. కానీ చదువుకోవాలనే ఉత్సాహం ఆమె నరనరానా నిండి ఉన్నది.

### బాల్య వివాహం - విద్యాభ్యాసం :

తన పదకొండేళ్ల వయస్సులో కొలనుపాక గ్రామానికి చెందిన మేనమామ కుమారుడు ఆరుట్ల రామచంద్రారెడ్డితో వివాహం జరిగింది. వివాహం సమయంలోనే వీరి పేరు కమలాదేవిగా మార్చబడింది. చదువుకోవాలన్న ఉత్సాహంతో ఉన్న కమలాదేవి తపననుభర్త,అత్తింటివాళ్ళు, ఆదరించగా, వివాహం అనంతరం హైదరాబాదులోని మాడపాటి హనుమంతారావు స్థాపించిన ఆంధ్రా గర్ల్స్ హైస్కూలులో విద్యనభ్యసించింది. అప్పటికి రామచంద్రారెడ్డి హైదరాబాద్ లోని రెడ్డి హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. ఆ సమయంలో దేశమంతా స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా శాసనోల్లంఘనోద్యమం, అతివాద ఉద్యమాలు కొనసాగుతున్నాయి. రామచంద్రారెడ్డి జాతీయద్యమ ప్రభావితుడై ఉన్నాడు.

### వెదేరే - ఆరుట్ల

ఆరుట్ల అనేది గ్రామం. ఆరు బాటలు కలిసే చోట ఉంది కాబట్టి అక్కడున్న గ్రామం పేరు ఆరుట్లగా స్థిరపడింది. రామచంద్రారెడ్డి ఇంటిపేరు వాస్తవానికి వెదిరె. కానీ ఆరుట్ల ఊరి పేరుతో చరిత్రలో నిలిచారు.



1952 ఎన్నికల తర్వాత

### కమలాదేవీ పేరు వెనుక కథ :

ఆ రోజుల్లో జాతీయోద్యమ నాయకురాలు కమలాదేవి చటోపాధ్యాయ పేరు బహుళ ప్రచారంలో ఉండేది.. ఆ స్ఫూర్తితోనే రుక్మిణి కమలాదేవిగా మారింది. కాలక్రమేణా వీరనారిగా ఎదిగిన కమలమ్మ తెలంగాణ చరిత్రను చరితార్థం చేశారు .

ముఖ్యంగా వీళ్ళది విప్లవ భావజాలం వేళ్ళూనుకుపోయిన కుటుంబం కాబట్టి బాల్యం నుండే విప్లవ వాతావరణాన్ని ఒంటబట్టించుకుంది. అట్లా ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన కమలమ్మ , భర్త సహకారంతో అలనాడు ప్రజలకు అండదండగా నిలిచిన ఆంధ్రమహాసభలకు హాజరై ఉత్తేజాన్ని పొందింది. సంఘహితానికై జరిగిన ఉద్యమాల్లో పాల్గొంది.

### సాయుధపోరాటంలో

ప్రజల కోసం , వెట్టిచాకిరి విముక్తి కోసం, దోపిడీ వ్యవస్థను తుద ముట్టించడం కోసం, కమలాదేవి తన సగ జీవితాన్ని త్యాగం చేసింది.

1944 లో ఆరుట్ల దంపతులకు కొడుకు పుట్టాడు. 1946 లో నల్లగొండ జిల్లాలో మార్షల్ లా విధించారు. ఆంధ్రమహాసభ నాయకులపై నిర్బంధం పెరిగింది. ఈ సమయంలో పురిటి బిడ్డను తన పుట్టింటిలో వదిలి, భర్తతోపాటుగా రహస్య జీవితంలోకి వెళ్లవలసి వచ్చింది . భువనగిరి , ఆలేరు మొదలైన తెలంగాణ

ప్రాంతాల్లో కమలాదేవి సాయుధ దళాల్లో పనిచేసింది దొరల కుటుంబంలో జన్మించిన కమలాదేవి అన్ని భోగాలను త్యాగం చేసింది. ఆనాటి దయనీయ దీన జనుల కోసం సాగించిన గెరిల్లా పోరాటం.... కొనసాగించిన అజ్ఞాతవానం.... ఆమెను సంపూర్ణముగా ప్రజలమనిషిగా చూపెడుతున్నాయి.

### ఆయుధ శిక్షణలో

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో కమలాదేవి స్థానం సుస్థిరమైనది. ఆరోజుల్లోనే మగవాళ్లకు ధీటుగా ఆయుధ శిక్షణలో ఆరితేరింది. గురి చూసి కొట్టడంలో శిక్షకులను ఆశ్చర్యానికి గురిచేసింది.

### మహిళా గెరిల్లా దళాలు నడిపిన ధీశాలి :

వీడనలా వీడకలలా ....దుస్థితిలా దుస్సత్యంలా...తెలంగాణ అట్టుడుకుతున్న సమయంలో విమోచనోద్యమంలో నిర్భయంగా పాల్గొన్నది. పోరాటంలో భాగంగా ఊరు విడిచి అడవుల్లో గడిపింది..

సాహసంతో వ్యూహంతో 1946-48లో రజాకార్ల ఎదుర్కోడానికి మహిళా గెరిల్లా దళాన్ని ఏర్పాటుచేసింది. అందులో మహిళలకు ఆయుధశిక్షణ అందించింది.తన దురాగతాలతో చెలరేగిపోయిన నిరంకుశ నిజాం సర్కారుకు సింహ స్వప్నంలా మారింది.

### చల్లూరు ఘటన :

చలూరు గ్రామం గెరిల్లా దళాలకు ముఖ్యకేంద్రం. ఈ విషయం నిజాం సర్కారుకు తెలుసు. ఈ క్రమంలో అదునుచూసి చల్లూరు-వెంకటాపురం గుట్టలను రిజర్వు పోలీసులు చుట్టుముట్టారు.

గెరిల్లా దళాలను మట్టుపెట్టాలని తుపాకీగుళ్ళవాన కురిపించారు. ఈ సమయంలో జరిగిన గెరిల్లా దళాలు నిర్వహించిన ఎదురుకాల్పుల్లో కమలాదేవి చూపించిన సాహసం అనితర సాధ్యం. భర్త ఆరుట్ల రామచంద్రారెడ్డితో కలిసి తమ దళాలకు ఎలాంటి నష్టం కలగకుండా తెలివిగా తమదైన వ్యూహంతో ఎదురొడ్డి పోరాటం చేసింది..

ఈ సమయంలో ఈ దంపతులు అమెరికన్ రైఫిల్స్ వాడారు. ఆయుధ శిక్షణలో ఆరితేరిన దంపతుల ఈ వీర ఘట్టం సాయుధ పోరాట చరిత్రలోనే విరోచితమైనది.

### జైలు జీవితం :

1948 లో సంవత్సరంలో కమలాదేవికి తీవ్రజ్వరం సోకింది. కొంత కాలం విశ్రాంతి అవసరం అయ్యింది. ఆ పరిస్థితిలో కమలమ్మను తల్లిగారింట్లో దించడానికి రామచంద్రారెడ్డిగారు రహస్యంగా తీసుకెళ్తున్నాడు . ఆలేరు వద్ద పోలీసులు వీరిని గుర్తించి అరెస్టు చేశారు. రామచంద్రారెడ్డిని ఖమ్మం క్యాంపుకు పంపించారు.

కమలమ్మ జ్వరంతో ఉన్నప్పటికీ కనికరం లేకుండా నిర్దాక్షిణ్యంగా వరంగల్ జైలుకు పంపారు తర్వాత వరంగల్ నుండి ఔరంగాబాద్ , సికింద్రాబాద్ జైలల్లో ఉంచారు. అట్లా రెండున్నర సంవత్సరాలకు పైగా కఠిన కారాగారవాసాన్ని అనుభవించిన కమలాదేవి 1951 చివరిలో విడుదలయ్యారు. “ సంకెళ్ళు నాకు గడ్డి పరకలు “ అంటూ జైలు జీవితం గడిపిన కమలమ్మ చరిత్ర సాహసానికి మారుపేరు.

### రాజకీయ జీవితం:

ప్రజాసేవకు ఉద్యమం ఉదయువ్మై నడిపించగా....ఆ అనుభవాల విప్లవ చురకత్తియై రాజకీయంలోకి అడుగు పెట్టి 1952 ఎన్నికలలో భువనగిరి నుంచి హైదరాబాదు శాసనసభకు ఎన్నికైనది. ఆ తర్వాత వరుసగా మూడు పర్యాయాలు ఆలేరు నుంచి కమ్యూనిస్ట్ పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎనికై విజయ భావుటా ఎగురవేసింది.

శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ ఉప నాయకురాలిగా.... పుచ్చలపల్లి సుందరయ్య చికిత్సకోసం విదేశాలకు వెళ్ళినప్పుడు ప్రతిపక్ష నాయకురాలిగా....సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించింది.

1964లో కమ్యూనిసు పార్టీలో చీలిక వచ్చింది. అప్పుడు కమలాదేవి సిపిఐ శాసన సభాపక్షం తొలి మహిళా నాయకురాలిగా కొనసాగారు. ఒక మహిళ శాసనసభాపక్ష నాయకత్వం వహించడం అనేది చారిత్రాత్మకం. ఆతర్వాత ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మరే మహిళకు ఈ పదవి దక్కలేదు. మొదలు, చివర, రెండూ కమలాదేవిగారే !

### గౌరవ డాక్టరేట్ :

కాకతీయ విశ్వవిద్యాలయం కమలాదేవి ధైర్య సాహసాలకు గౌరవ డాక్టరేట్ అందించింది. ఈ సమయంలో ప్రశంసాపత్రంలో " కమలాదేవి అపర రుద్రమదేవిగా కీర్తించడంలో ఆమె గుండెధైర్యం అర్థం అవుతుంది.

### తెలంగాణ తొలి విడత ఉద్యమంలో :

1947-48 సాయుధ పోరాట ఉద్యమంలో తెగువ చూపించిన కమలమ్మ , 1969 తెలంగాణ తొలివిడత ఉద్యమంలో నూ తన శక్తిని నిరూపించుకుంది. అప్పటికి ఆమె రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు.

తెలంగాణ ఉద్యమంలో భాగంగా అరెస్టు కాబడి చెంచల్ గూడా జైలులో కారాగారం అనుభవించింది.

### కాలధర్మం:

జనవరి 1, 2001 లో తన 81 సంవత్సరాల వయసులో కమలమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించింది.ఆదర్శానికి అసలు పేరు, వీరత్వానికి పూర్తిపేరు కమలాదేవి !

## మన వేమన పద్యాలు



**ఉదధిలోన నీళ్ళు ఉప్పులుగా జేసె**
**పసిడి గలుగు వాని పిపిన జేసె**
**బ్రహ్మదేవు సేత పదడైన సేతరా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

బ్రహ్మదేవుడు అపారమైన సముద్రాన్ని సృష్టించాడు. కానీ దానిలోని నీరు తాగటానికి వీలులేకుండా ఉప్పుగా ఉంచాడు. అలాగే ఒక సంపన్నుడిని పుట్టించి పిసినిగొట్టు వానిగా మార్చాడు. బ్రహ్మదేవుడు చేసిన పని బూడిదతో సమానం అని అర్థం.

( 35వ పేజీ తరువాతి భాగం )

గుల్బర్గా జైలుకు పంపించారు.

సత్యారెడ్డి జైలుకు వెళ్లిన తర్వాత వెంకటేశ్వరమ్మ అధైర్య పడలేదు. ఆ సమయంలో కూడా ప్రభుత్వానికి పట్టుబడకుండా వివిధ ప్రాంతాలు తిరుగుతున్న పోరాటవీరులను ఎప్పట్లా ఆదరించింది. భర్త సత్యారెడ్డి జైలులో ఉన్న బాధ , చిన్నవాళ్లయిన సంతానం, వెంకటేశ్వరమ్మకు సహజంగా ఇబ్బందిని కలిగించింది. అయినప్పటికీ తన ఇంటికి పోరాట కార్యక్రమాలకు దూరంగా ఉంచలేదు. మొండి పట్టుదలతో తన చంటిబిడ్డను ఎత్తుకుని పోరాట వీరుల కోసం వంటచేసి పెట్టేది.

**సమభావమే సమాజంగా...**

గద్వాల ఇలాఖలో డి.కె.సత్యారెడ్డి గురించి తెలియని వాళ్ళు లేరు. వీరు గద్వాల శాసనసభ్యులుగా 1957లో స్వతంత్ర అభ్యర్థిగా .....1978లో జనతా పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. వివిధ కాలాల్లో పంచాయితీ ప్రెసిడెంట్ గా,గద్వాల కళాశాల కరస్పాండెంట్ గా గద్వాల పురపాలక సంఘము చైర్మెన్‌గాను, పనిచేశారు. గద్వాల మార్కెట్ యార్డు వీరి హయాంలోనే వచ్చింది. ఆ సమయంలో ఎందరికో ఉపాధి అవకాశాలు కలిగించి ప్రజలమనిషిగా ముద్ర వేసుకున్నాడు.

ఇట్లా మొదటి నుండి సత్యరెడ్డి కుటుంబానికి గద్వాల ప్రాంతంలో ఒక స్థానం ఉంది. ఆ ఇంటి పిల్లలతో మాట్లాడ్డానికి ఒక భయం ఉంది. కానీ వెంకటేశ్వరమ్మ చాలా సహజంగా ఉన్నతంగా ఆలోచించింది. పాఠశాలలో పిల్లల మధ్య ఎక్కువ తక్కువలు ఉండకూడదని, తన బిడ్డలకు అందరి పిల్లల్లాగే సాధారణ యూనిఫామ్స్ కుట్టించి సాధారణంగానే పాఠశాలకు పంపింది.

**సాయిబాబా మందిర నిర్మాణం**

వెంకటేశ్వరమ్మలో భక్తి భావం ఎక్కువ. గద్వాలలో సాయిబాబా మందిరం కట్టించి ఎందరో భక్తులకు బాబాని దర్శించుకునే అవకాశం కలిగించారు.

**సమాజ సేవలో**

నిరుపేద మహిళలకు తన సొంత ఖర్చులతో కుట్టు మిషన్లు కొనియ్యడం ఒక కార్యంగా కొనసాగించింది. పేదల పెండ్లిళ్లకు, పేద పిల్లల చదువులకు, ఆర్థిక సహకారం అందించింది. వీరు కొనసాగించిన సహాయ కార్యక్రమాలు అన్నీ దాదాపుగా గుప్త దానాలు అని చెప్పవచ్చు.

గద్వాల రిక్షా, టాంగా, హమాలీ కార్మిక లోకానికి ఏ ఆపద వచ్చినా " అమ్మ ఉన్నది " అనే ధైర్యం ఉండేది. చెప్పాలంటే గద్వాల ఎన్నికల సమయాల్లో వెంకటేశ్వరమ్మ ఎవ్వరికీ చెబితే కార్మికలోకం వారికి ఓటు వేసేది అంటే... కార్మికలోకంపై వెంకటేశ్వరమ్మ ప్రభావం అర్థం చేసుకోవచ్చు.

**మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ గారితో సాన్నిహిత్యం..**

గద్వాల సంస్థానాన్ని పాలించిన చివరి పాలకురాలు, కవులను మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మతో వెంకటేశ్వరమ్మకు మంచి సాన్నిహిత్యం ఉండేది. మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ఆగస్టు 18, 1953న మరణించే వరకు ఇద్దరి మధ్య స్నేహపూర్వక వాతావరణం కొనసాగింది. వెంకటేశ్వరమ్మ సేవా దృక్పథాన్ని లక్ష్మీదేవమ్మ కొనియాడేది.

**కుటుంబం**

వెంకటేశ్వరమ్మ సత్యారెడ్డి దంపతులకు ఐదుగురు సంతానం. ఇద్దరు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు.

మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి, ప్రస్తుత తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్న డీకే అరుణ గారి భర్త భరతసింహారెడ్డి వీరి కుమారులు. ప్రస్తుత గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వీరి కూతురి సంతానం. చెప్పాలంటే డీకే సత్యారెడ్డి కాలం నుండి కూడా గద్వాల రాజకీయాల్లో వీరి కుటుంబానిది పై చేయి.

**కాలధర్మం**


2009 లో వెంకటేశ్వరమ్మ కాలధర్మం పొందినది. అవకాశం రాలేదు కానీ, రాజకీయంగా అవకాశం వచ్చి ఉంటే వెంకటేశ్వరమ్మ తెలుగు ప్రాంతాల రాజకీయ చరిత్రలో ఒక ఉత్తమ నాయకురాలుగా మిగిలిపోయేది.



**కుండ కుంభ మండ్రు కొండ పర్వత మండ్రు**
**యుప్పు లవణ మండ్రు యొకటి గాదె?**
**భాషలింతె వేఱు పరతత్వమొకటే**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

సంస్కృతంలో కుండను కుంభం అంటారు. ఉప్పును లవణం అంటారు. కొండను పర్వతం అంటారు. ఇక్కడ భాష మాత్రమే వేరు కాని అసలు పదార్థం ఒక్కటే. అలాగే మీరు రామ అనండి, ఏసు అనండి, అల్లా అనండి, నానక్ అనండి. కేవలం పేర్లు మార్పే కాని పరమాత్ముడు ఒక్కడే. భాష వేరైనా భావమొక్కటే. మతాలు వేరైనా మనుష్యులు ఒక్కటే అని అర్థం.



**పసుల వన్నె వేరు పాలెల్ల ఒక్కటి**
**పుష్పజాతి వేరు పూజ ఒకటి**
**దర్శనంబులారు దైవంబు ఒక్కటె**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

మనుష్యులంతా ఒక్కటే. పశువులు వేరువేరు రంగులలో ఉన్నప్పటికీ అవి ఇచ్చే పాలు మాత్రం తెల్లగానే ఉంటాయి. అలాగే మనుషులు వివిధ వర్ణాల వారైనా మనసులు ఒకటిగా మసలుకోవాలంటాడు వేమన. పూవులు వేరువేరు రంగులతో ఉన్నా పూజకు వినియోగపడటంలో అవన్నీ ఒక్కటే గదా! అని అర్థం.

# "యాది"మరచిన తెలంగాణ

ఇంటికి వెళ్తే తల్లి ప్రేమ తన నిర్ణయం మారుస్తుందని భయపడి ఆమెను చూడకుండనే ఢిల్లీ రైలు ఎక్కినట్లు యాదిరెడ్డి రాసిన సూసైడ్ నోట్‌లో ఉన్న ప్రతి అక్షరం పచ్చి నిజం. దాన్ని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు సదా స్మరణ చేసుకోవాల్సిందే.

**ఆత్మహత్యకు ముందు యాదిరెడ్డి రాసిన పూర్తిలేఖ..**

జై తెలంగాణ

హైద్రాబాద్లో ట్రేన్ ఎక్కే ముందు ఎన్నో విధాలుగా ఆలోచించిన, నేనేప్పుడో అనుకున్న 17- 07- 2011 లోపు ఎలాంటి ప్రకటన రాకుంటే ఢిల్లీ వెళ్లి ప్రాణత్యాగం చెయ్యాలని, నేను ఇప్పుడు ఢిల్లీలో ఉన్న, ఎందుకో నా మనసు శాంతంగా ఉంది. అమ్మతో మాట్లాడిన, చెల్లితో కూడా మాట్లాడినా, ఇక్కడికి వచ్చేముందు అమ్మను చూసి, అమ్మ చేతివంట కడుపు నిండా తిని, అమ్మ ఆశీర్వాదం తీసుకుని వచ్చా మనుకున్నా, కానీ నా లక్ష్యం కోసం ఎక్కడ వెనుక డుగు వేస్తానో అని భయం వేసి వెళ్లలేదు. నేను హైద్రా బాలో ట్రైన్ ఎక్కేసరికి ఏమీ అర్థం కాలే.

ఈ ప్రాంతాన్ని వదిలి పోతున్న. నేను ఎన్నో కలలు కన్న నా తెలంగాణను వీడిపోతున్న. మనసంతా అడ. నిజం చెప్పాలంటే నాకు తెల్వకుందనే ఇక్కడికి వచ్చిన. మనసులో ఒక్కటే ఉన్నది. ఇంకేం ఆలోచిస్తలేదు. నేను అనుకున్నది సాధిస్తా. అనుకున్నది చేస్తా. తెలంగాణ విముక్తి కోసం నేను ఉద్యమంలో ఒక బిందువు నైతా. తెలంగాణ ప్రజలు ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నరు. అదే సీమాంధ్రలో ఎవడో చెబితే చేస్తున్నరు. ఇక్కడ తెలంగాణ వాళ్లకు ఒక్కటే తేడా, తెలంగాణలో ఉద్యమం తెలంగాణ కోసం చేస్తున్నరు. సీమాంధ్రల చేసిస్తున్నరు. స్వచ్ఛందంగా చేయడం లేదు. ఎవడో లగడపాటిలాంటి కుక్కలు ఉసిగొలిపితే చేస్తుంద్రు వారు.

తెలంగాణ ఎందుకు కావాలంటే ఎన్నో కారణాలు ఉన్నాయి. అదే సమైక్యాంధ్రకు కారణం ఒకటే చెబుతరు. అభివృద్ధి ఇది తప్ప వాళ్ల దగ్గర ఇంకేమీ ఉండదు. రుచి మరిగిన కుక్కలు ఊరి అనే వడులుతాయా, తరిమి కొట్టాలే. తరిమి తరిమి కొట్టాలి. అప్పుడే తెలంగాణకు శాంతి.

తెలంగాణకు న్యాయం జరగాలంటే తెలంగాణ వేరు కావాల్సిందే. మా భూమి, మా కొలువులు, మా నీళ్లు మాకు న్యాయంగా దక్కాలె. కాని ఇప్పుడు జరుగుతుంది వేరు. అనుబవించుడు వాళ్లు. అభివృద్ధి చేసినం అని చెప్పుంద్రు. అన్యాయంగా జోరుకునుడు



తప్పితే, ఏం లేదు. తెలంగాణ రావాలని తెలంగాణ మొత్తం ఎదు రుచూస్తున్నది. దొంగ దానం నాగేందర్, సర్వే, జైపాల్ రెడ్డి లాంటి ద్రోహులు తప్ప, వీళ్లు దొంగలల్ల కలి సింద్రు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం. బయటి కన్నా ఇంటి దొంగలే ఎక్కువ మోసం, జైపాల్‌రెడ్డి గారూ, మీరు నా నియోజకవర్గం అని

చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నా. తెలంగాణ కోసం మీరు రాజీనామా చేసి ఉంటే మిమ్మల్ని దేవుని లెక్క చూస్తుండె.

తెలంగాణ ప్రజల ప్రాణాల కంటే మీకు పదవి ఎక్కువైంది. మీకు ఓట్లు వేసిన ప్రజలే మీ పేరు చెబితే చీదరించుకుంటున్నారు. ఇప్పటికైనా రాజీనామా చెయ్యాలె. మిగితావాళ్లను చేసే విధంగా ఒప్పి య్యాలె. తెలంగాణ కన్నా ఏదీ ఎక్కువ కాదు.

దానం నాగేందర్, ముఖేశన్నకు నా విజ్ఞప్తి. మీరు తెలంగాణ ద్రోహులుగా ముద్రపడ్డారు. ఇప్పటికన్నా ఇక్కడి ప్రజల ఆకాంక్షను మీరు గుర్తించండి. మనల్ని మనమే తిట్టుకుంట సీమాంధ్ర నాయకులకు తొవ్వ చూపిస్తున్నము.

తెలంగాణ కోసం నేను నా ప్రాణం ఇస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. నేను కోరుకునేది ఒక్కటే. అందరూ ఒక్కటి కావాలె, తెలంగాణ సాధించాలి. తెలంగాణ కోసం ముందుకు రాని వాళ్లను ఎవరూ ఏమనొద్దు. కానీ తెలంగాణ దెబ్బ ఎట్లుండాలంటే వాళ్లు మల్లా ఎనుంటి పదవి కాదు. వాళ్ల రాజకీయమే నాశనం అయ్యేటట్లు చెయ్యాలె.

తెలంగాణ వాళ్లు ఓట్లు వెయ్యకపోతే సీమాంధ్ర నుండి ఇక్కడికి వచ్చిన వాళ్లు ఓట్లు వేస్తరని మీరు అనుకో వచ్చు. కానీ వాళ్లు కూడా తెలంగాణకు అనుకూలం అని మీరు మరిచిపోకుండ్రి.

**సోనియాగాంధీజీ :**

సోనియాగాంధీ గారు మీరు తెలంగాణ ప్రాంతంలో సీమాంధ్ర నాయకులు అడ్డంగా సంపాదించిన ఆస్తుల గురించి ఆలోచిస్తున్నరు. మీరు మౌనం వీడండి, తెలంగాణ ఇవ్వండి. నాకు చాలా భయంగా ఉంది. మీ పార్టీ తెలంగాణల రోజుకో డ్రామా ఆడుతున్నరు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇప్పటికీ నమ్మే పరిస్థితి లేదు.

వాళ్లు రాజీనామా చేసినా, నిరాహార దీక్ష చేసినా మీరు చేసి స్తున్నరని అందరి అనుమానం. తెలంగాణల ఇప్పటి వరకు 800 మందికి పైన విద్యార్థులు తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిండ్రు. మిగితా సోదర సోద రీలను కలిపితే ఆ సంఖ్య వెయ్యి దాటుతదేమో. సీమాంధ్రులతో మేము ఇంకా అయిదు, పది ఏండ్లు ఉంటే మా తెలంగాణ

ఉనికికి ప్రమాదం.. తెలంగాణ ఇనా ఎక్కడి తెలంగాణ, ఆంధ్ర ఆంధ్రప్రదేశ్ అని అనే పరిస్థితి వస్తది. తెలంగాణ సంస్కృతి, తెలంగాణ చరిత్ర మంటగలిసి పోతది. తెలంగాణ, తెలంగాణ ప్రజలు బాగుండాలంటే తెలంగాణ ఇచ్చి తీరాల్సిందే, తెలంగాణ వనరులు తెలంగాణ ప్రజలకు దక్కాలంటే తెలంగాణ వేరు కావాల్సిందే.

**తెలంగాణల ఉద్యమం :**

మీ పార్టీ చేతులకు పోతదేమో అని భయంగా ఉంది. నాయకులు, తెలంగాణ ప్రజలు మొత్తం తెలంగాణ కావాలని కోరుకుంటున్నరు. అలుపెరుగని ఉద్యమం చేస్తున్నది మా తెలంగాణ మాకు ఇవ్వండి. మాకు విముక్తి ఇవ్వండి

**ప్రధానమంత్రిగారూ,**

మా తెలంగాణను అడిగితే అంతమంది పోలీసులు ఎందుకు ? మరి తెలంగాణ పాకిస్థాన్ బార్డరా ? బంగా దేశ్ బార్డరా ? మేము వేరే దేశం అడుగుతలేం. భారత రాజ్యాంగానుసారం మా హక్కును అడుగుతున్నం. మా హక్కుని అడిగితే

**( మిగతా భాగం 57 పేజీలో )**

# గల్లీ నుండి ఢిల్లీదాకా స్వశక్తితో ఎదిగిన బీజేపీ నేత రాకేష్ రెడ్డి

ఆయన విమర్శ చేస్తే ప్రతివిమర్శలు చేయడానికి ప్రత్యర్థులకు పదాలు దొరకవు. అంత వాడి ఆయన వాగ్ధాటి కి ఆయన ఉపన్యాసం మొదలుపెడితే అన్ని మర్చిపోయి వింటూ ఉండాల్సిందే. అంత లోతు, ఆయన మాటలకు వయసులో యువకుడు అయినా అరవై ఏళ్ల అనుభవానికి కూడా సవాల్ విసిరే గల రాజకీయ పరిజ్ఞానం ఆయన సొంతం.



వాడి వేడి మాటలతో పదునైన విమర్శలతో తనదైన దారిలో రాజకీయం చేస్తూ **BJP**లోని కొత్త రక్తానికి యువ శక్తికి దిక్సూచిగా తెలంగాణ హిందూ యువతకు ప్రతినిధిగా ఆ చాణక్య రాజకీయం చేస్తారు ఆయన. ఆయన ఎవరో కాదు భారతీయ జనతా పార్టీ యువనేత ఏనుగుల రాకేష్ రెడ్డి.

ప్రస్తుతం వరంగల్ జిల్లాలో పేరు మారుమోగుతోంది. తెలంగాణ భారతీయ జనతా పార్టీ కి కొత్త నెత్తురు అవసరమైన నీటి సమయంలో రాజకీయ ఆవశ్యకతను తీర్చేందుకు **BJP** యువత పాలిట దిక్సూచిగా మారారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా **BJP** ప్రభ వెలిగిపోతున్న వేల ప్రజల్లోకి వెళ్లే అత్యంత అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ యువతను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నాడు రాకేష్ రెడ్డి.

కేంద్రంలోని **BJP** ప్రభుత్వ విధానాలతో పాటు తెలంగాణలో **BJP** సత్తాను ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో ప్రస్తుతం ఆయన నిమగ్నమై ఉన్నారు. సందర్భంగా రాకేష్ రెడ్డి గురించి నాలుగు మాటలు.

## బాల్యం విద్యాభ్యాసం

ఏనుగుల రాకేష్ రెడ్డి వరంగల్ లోని మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రాకేష్ రెడ్డికి పేదల కష్టాలు బాగా తెలుసు. ఆయన కుటుంబానికి **RSS** సంఘ పరివార నేపథ్యం ఉండటంతో ఆయనకు చిన్నప్పటి నుంచే దేశభక్తి అలవడింది. అందుకే నిత్యం తన చుట్టూ ఉన్నవారిలో దేశభక్తిని నింపే ప్రయత్నం చేసేవారు. క్రమంలోని school/college సమయంలోనే తన తోటి విద్యార్థులను చైతన్య పరిచే ప్రయత్నం చేసేవారు.

భారతదేశ ఖ్యాతిని ఖండాంతర వ్యాప్తి చేసిన స్వామి వివేకానందుడు అంటే రాకేష్ రెడ్డికి పంచప్రాణాలు. అందుకే వివేకానందుడి గురించి తోటి విద్యార్థులకు చెప్పి ఉత్సాహపరిచే వారు. ఆయన ఎక్కడ ఉన్నా సంఘ శాఖలు ఏర్పాటు చేసేవారు. అలా బాల్యం నుంచే ఆయనకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది.

పదవ తరగతిలో అద్భుత ప్రతిభ కనబరిచిన రాకేష్ అప్పటిదాకా వరంగల్ సరిహద్దులు దాటినా దాఖలాలు లేవు. వరంగల్ దాటితే ఎలా ఉంటుందో తెలియదు. అయినా కానీ ఏదో సాధించాలన్న తపన, పుట్టిన గడ్డ పేరు నిలబెట్టాలి అన్న తపనతో విద్యాభ్యాసం కోసం గుంటూరులోని విజ్ఞాన కళాశాలలో చేరడం, ప్రాంతం మారడంతో ఇబ్బందులు ఉన్న తన కలగలుపుగా

తనం, విశాల మనస్తత్వంతో అందరికీ దగ్గర మంచి మార్కులు సాధించి నేటి యువతకు కల లాంటి రాజస్థాన్లోని బిట్స్ పిలానీలో సీటు సంపాదించారు. బిస్మిల్లా నీలో చదువుతో పాటు అన్యాయాన్ని ఎదిరించడంలో, ప్రశ్నించడంలో ఓరుగల్లు పౌరుషాన్ని నరనరానా నింపుకున్న రాకేష్ రెడ్డి సహజంగానే నాయకత్వ లక్షణాలు ఓరుగల్లు గాలి, నేల, నీరు పీల్చడం ద్వారా వచ్చినట్టు ఉన్నాయి.

అక్కడ జరిగే విద్యార్థి సంఘం ఎన్నికల్లో Universityలో గత అరవై ఏళ్ల చరిత్ర లో ఎవరు సాధించలేని భారీ Majorityతో విజయం సాధించారు. ఇప్పటికీ Record ఎవరు అందుకోలేని స్థాయిలో అంటే అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులను ఆయన ఇంతలా ప్రభావితం చేసే వారు.

ఆయన మీద విద్యార్థులకు ఎంత అపారమైన నమ్మకం ఆయనను ఎంతల ఆదర్శంగా తీసుకునేవారు. చెప్పాలంటే మాజీ జే డి లక్ష్మీనారాయణ గారి కుమారుడు, ప్రస్తుతం IAS officer అయిన సాయి ప్రణీత గారు బిట్స్ పిలానీ లో చదువుతున్న సందర్భంలో విద్యార్థి ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచాక ఒక పత్రికకు ఇచ్చిన Interview నాకు మా Senior అయినా ఏనుగుల రాకేష్ రెడ్డి గారి ఆదర్శం అనే అంతల ప్రభావితం చేశాడు.

కేవలం నాయకత్వంతో నడిపించడం కాక చదువుల్లో అందరికి ఆదర్శంగా నిలుస్తూ Economy లో Gold Medal సంపాదించి Professorలు సైతం ఆయన మేధస్సుకు దేశం గర్వించదగ్గ దేశం గర్వించదగ్గ మేధావి మన మధ్య ఉన్నాడని విద్యార్థులకు చెబుతూ రాకేష్ రెడ్డి గారిని మెచ్చుకునేవారు. అలా యుక్త వయసు నుంచి ఆయన తనలోని నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చాటారు ఎంతోమందికొంతమంది సహచర విద్యార్థులను, ఇతర విద్యార్థులను ఉత్తేజ పరిచారు.

బిట్స్ పిలానీ లో చదువంటే తరువాత జీవితం ఎలా ఉంటుందో మనకి తెలియంది కాదు. ఉన్నతమైన ఉద్యోగం, ఇంకా ఉన్నతమైన స్థాయి, దాంతోపాటే పెద్ద జీవితం. ప్రతి విద్యార్థి కలగ అనేది ఇది. కానీ రాకేష్ రెడ్డి కల ఇది కాదు. తనలో ఉన్న చైతన్యాన్ని, తనలో ఉన్న దేశభక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి అనుకున్నారు. తనతో పాటు మరి కొంతమంది యువతను ఉత్తేజపరిచింది మంచి బాటలో పై నింప చేయాలనుకున్నారు. అంతే బెంగుళూరు City Bank లో చేస్తున్న ఉద్యోగాన్ని అమెరికా నుంచి వచ్చిన పెద్ద offerలను నిర్లక్ష్యంగా వద్దనుకున్నారు.

విలాసవంతమైన జీవితం అవసరం లేదని పుట్టిన గడ్డకు సేవ చేయడం కంటే అమెరికా సుఖాలు పెద్దగా సంతృప్తిని ఇవ్వమని నిశ్చయించుకుని నారు సరిగ్గా అప్పుడే తన ఉద్యోగ జీతానికి విలాసవంతమైన భవిష్యత్తుకు ముగింపు చెప్పారు. ప్రజా జీవితంలోనే తృప్తిని వెతుక్కోవాలి అని బాటసారి గా పైన మొదలుపెట్టాడు. అలా రాజకీయ పరంగా ప్రవేశం చేశారు. BJP లో ప్రవేశం చిన్ననాటి నుండి సహజంగానే దేశభక్తి, జాతీయభావాలు కలిగి ఉండటంతో BJP సిద్ధాంతాల వైపు ఆకర్షితుడై యువ నాయకుడిగా అరంగేట్రం చేశారు.

BJP అధిష్టానం రాకేష్ రెడ్డి గారి స్థాయికి తగ్గట్టుగా ఆలోచన చేసి యువకుల్లో పట్టణ సంగతి పసిగట్టి BJP అయ్యం రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. యువత రాజకీయాల్లోకి రావాల్సిన ప్రాధాన్యత పై అవగాహన కల్పిస్తూ యువతలో BJP

భావాలను, సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకు వెళ్తూనే, ఇంకోవైపు ప్రజా సమస్యలపైన, నిరుద్యోగుల సమస్యలపై రైతుల సమస్యలపైన నిత్యం ధర్నాలు, దీక్షలు Collectrate ముట్టడి లు, ర్యాలీలు, రాష్ట్ర రూపాలతో వరంగల్ గడ్డ పైన ఉద్యమ స్ఫూర్తి ఎన్నటికైనా సజీవంగానే ఉంటుందని నిరూపించిన రాకేష్ రెడ్డి గారి పోరాట పటిమను BJP సిద్ధాంతాల పైన , Party విధానాల పైన ఉన్న పట్టును గమనించిన BJP అధిష్టానం రాకేష్ రెడ్డి గారికి BJP రాష్ట్ర అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించారు.

BJP రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తన దైన రీతిలో మునుపటి కంటే రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లడం మొదలుపెట్టిన రాకేష్ రెడ్డి గారు ఆనాటి కాలంలోనే TV debateలో ప్రత్యర్థి Party ల నాయకులకు తన మాటల తూటాలతో పట్టపగలే చుక్కలు చూపించడం మొదలు పెట్టారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ఒక్క Notification లేక నిరుద్యోగ సమస్య తో పూట గడవని స్థితిలో ఉన్న నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలన్న దృఢసంకల్పంతో నిశ్శబ్ద విప్లవం పేరుతో నిరుద్యోగ సమస్యలపై లోతుగా అధ్యయనం చేసి, అన్ని University లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులను ఏకం చేసి అధికార యంత్రాంగం Pending లో ఉన్న Postలు భర్తీ, నూతన Notification లు వచ్చేలా కృషి చేయడం జరిగింది. సొంత గడ్డపై ఉన్న ప్రేమతో ఎలాగైనా వరంగల్ కి పూర్వ వైభవం తేవాలన్నా అంతిమ లక్ష సాధనకు ప్రణాళికలు సిద్ధం చేసిన రాకేష్ రెడ్డి గారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే Indus Foundation ఏర్పాటు చేసి కాకతీయుల ఆరాధ్య దైవం అణువణువునా కొలువుదీరిన పరమశివుని పోల్చుకోవడం దానికి మహాశివరాత్రి పర్వదినాన ఒక మంచి ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం కోసం మహాశివరాత్రి వేడుకలను నలభై వేల మంది భక్తులు వీక్షించే ఎలా ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక, యోగ, సంగీత, భక్తి భజన, సినీ ప్రముఖుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఓరుగల్లులో పూర్వపు శివ తత్వాన్ని, ప్రయత్నం చేయడం వరంగల్ ప్రజలకు మరింత దగ్గర చేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

పుట్టిన గడ్డ ఓరుగల్లు కోసం కాకతీయుల రాజధానికి పూర్వవైభవం తేవాలని సంకల్పంతో విలాసవంతమైన జీవితాన్ని అమెరికాలో ఐదు ఇంక ల వేతనాన్ని వదిలేసి ఓరుగల్లు ప్రజలకు సేవ చేయాలని వచ్చిన రాకేశ్ రెడ్డి గారి అంతిమ లక్ష్యం.

ఓరుగల్లును పూర్వం కాకతీయుల రాజధానిగా చేసుకొని విధంగా అయితే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారో అదే విధంగా పునర్వైభవం స్థితికి తేవాలని తెలంగాణలో రెండవ రాజధానిగా పిలవబడే ఓరుగల్లు గడ్డ కోసం జీవితాన్ని సర్వస్వం అర్పించి ఇక్కడ యువతకు, పేద ప్రజలకి, సబండ వర్గాల ప్రజలకు సేవ చేయాలని తపిస్తూ ఉన్న BJP యువనాయకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి గారు. ❊



# సాయుధ పోరాటంలో రెడ్లు

**తెలంగాణ సాయుధ ప్రజా పోరాటంలో ఎందరో రెడ్లు ప్రాణాలకు తెగించి పోరాడారు. వీరి త్యాగాలు మరుగున పడిపోవడం బాధాకరం.** సాయుధ ప్రజా ఉద్యమకారుడు కల్లూరి భద్రారెడ్డి స్వయంగా తన జీవిత చరిత్రలో "ఈ అమర వీరుల గురించి ఏ కమ్యూనిస్టు రచయితలు వ్రాసిన దాఖలాలు లేవు " అనడం ఈ కఠోర వాస్తవాన్ని మనం అర్థం చేసుకోవచ్చు.

1. రాపోలు కొండల్ రెడ్డి (నల్గొండ జిల్లా సైదాపురం)
2. క్యాసారం ముత్యంరెడ్డి
3. దుంబాల రాంరెడ్డి
4. కొండి రాంరెడ్డి (యాదాద్రి జిల్లా ధర్మారెడ్డి గూడెం )

## చరిత్ర వివరాల్లోకి వెళ్తే...

సైదాపురం గ్రామపెద్దలు మాలీ పటేల్ రాపోలు కొండల్ రెడ్డి , క్యాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి గార్లు గ్రామంలో శాంతి భద్రతలు, ఐక్యత, వీరి లక్ష్యం. ఈ క్రమంలో మొదటినుండి కూడా గ్రామంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా, ముగ్గురిలో ఎవ్వరో ఒకరి ఇంటి తలుపులు తట్టేవారు. కాదనకుండా లేదనకుండా సాయం కోరి వచ్చిన ప్రజలకు పెద్దలు వెన్నుదన్నుగా నిలబడేవారు ఈ పెద్దమనుషులకి సర్కారుతో స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. కానీ ఇది తటస్థం.

1947 డిసెంబర్ నాటికి సాయుధ పోరాటం క్రమంగా ఊపందుకుంటున్నది. క్రమంగా పరిసర ప్రాంతాల్లోనే కాదు సైదాపురం గ్రామంలోనూ రజాకార్ల ఆగడాలు చెదురు మదురుగా ఆరంభం అయ్యాయి. గ్రామాల్లో రజాకార్లు సృష్టించే అలజడికి చేసే అల్లర్లకు, పాల్పడే దొంగతనాలకు, దగా పడ్డ ప్రజలను పెద్దమనుషులు ఎప్పటికప్పుడు తమ వంతుగా ఆదుకుంటున్నారు.



రాపోలు కొండల్ రెడ్డి బంగ్లా.

సాయుధ దళాలకు సహకరించడానికి పెద్దమనుషులు మొదట ఒప్పుకోలేదు. ఆంధ్రమహాసభతో సంబంధం లేకుండా తమ గ్రామంలో రక్షణ దళాలు ఏర్పాటు చేసుకోవాలి అనుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సైదాపురం ప్రాంతంలో దళాలు తమ కార్యకలాపాలు జరుపుకోవాలి అంటే గ్రామపెద్దల అండదండలు కావాలి. అందుకే సైదాపురం దళంలో ఉన్న పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కల్లూరి భద్రారెడ్డి గార్లచొరవతో ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు గ్రామపెద్దలను కలిసాడు. ప్రభుత్వం తీరు తెన్నులను వివరిస్తూ సుధీర్ఘ మంతనాలు చేసాడు. ఫలితంగా" ప్రజల క్షేమం కోసం" ముగ్గురు గ్రామ పెద్దలు ఆరుట్ల రామచంద్రారెడ్డి దళానికి వెన్నుదన్నుగా నిలబడ్డారు.

## సాయుధ పోరాటంలో తమ వంతుగా...

ప్రభుత్వం తరుపున అధికారులు ఎప్పట్లా దౌరాలకు వస్తున్నారు. బలవంతపు ఎప్పట్లా వసూళ్లకు

పాల్పడుతున్నారు. ఎప్పట్లా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇందుకు పెద్దమనుషులు ఒక నిర్ణయానికి వస్తూ గ్రామాల్లోకి వచ్చే అధికారులను ఉద్దేశ్య పూర్వకంగా దూరం పెట్టడం మొదలెట్టారు. ప్రజలకు ధైర్యాన్ని నూరిపోస్తూ, గ్రామ రక్షణ కోసం యువకులను సంఘటితం చేయసాగారు.

## ప్రభుత్వ పన్నిన పన్నాగం

గ్రామపెద్దలు ఆంధ్రమహాసభకు సహకరిస్తున్నారు అనే విషయం రాజాకార్లకు అర్థం అయ్యింది ..అగ్గిమీద గుగ్గిళం అయ్యారు. విషయం ప్రభుత్వం దాక




కూడా వెళ్ళింది.. కాగా అప్పటికకే నిర్ణయాలు తీసుకోవడానికి.. అమలు చేయడానికి.... ప్రభుత్వం రజాకార్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఉన్నది. ఈ క్రమంలో సైదాపురం ముట్టడించాడానికి రజాకార్లు సన్నద్దులు అయ్యారు. సైదాపురం కొరియర్ ద్వారా దళానికి వార్త చేరింది. అట్నుంచి ఊరి పెద్దమనుషులకు వర్తమానం అందింది. రజాకార్లు వస్తున్నారు అని తెలిసి అందరూ అప్రమత్తం అయ్యారు. రజాకార్లు గ్రామంలోకి ప్రవేశించే మార్గాన్ని ఆఘమేఘాల మీద మూసేశారు. ఇందులో భాగంగా ఊరికి మైలు దూరంలో కట్టు కాల్వ దగ్గర దారికి అడ్డంగా తాటి చెట్లు , కంప చెట్లు, నరికి వేశారు.అయినప్పటికీ దొంగమార్గాల నుండి రజాకార్లు ఊర్లోకి ప్రవేశిస్తే ఊరి కచేరి దగ్గర వున్న బురుజు మీద నుంచి గాని, కొండల్ రెడ్డి గారి బంగ్లాపై నుంచి గాని పసిగట్టి నాటు తుపాకులతో ఎదిరించాలని సిద్ధపడ్డారు. కానీ ఆరోజు రజాకార్లు ఊర్లోకి రాలేదు. మరుసటి రోజున ఉదయం లారీలపై పెద్దఎత్తున తరలి వచ్చారు. అడ్డంకులని తొలగించుకొన్నారు .

వరదలా దూసుకు వచ్చిన రజాకార్ల సైన్యాన్ని చూసిన ఊరి జనం ఒక్కసారిగా భయపడింది బతుకు జీవుడా అనుకుంటూ ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని సమీపంలో ఉన్న గుట్టలవైపు చెట్లల్లోకి దౌడు తీసింది. దళ సభ్యులు ప్రతి దాడికి బందూకులతో సిద్ధంగా వున్నాం .కానీ రజాకార్లు తెలివిగా ప్రవర్తిస్తూ ప్రభుత్వం తరుపున రాయభారానికి వచ్చినట్టుగా తహసీల్దార్ సమక్షంలో నమ్మించారు. అప్పటికి వేరేచోట గ్రామ ప్రజలతో కలిసి ఉన్న కొండల్ రెడ్డి , ముత్యంరెడ్డి ,రాంరెడ్డి గార్లు సర్కారు వాళ్ళ రాయభారం ఏమిటో తెలుసుకోదలిచారు. దళం కూడా సర్కారు రాయభారంగా నమ్మింది. కానీ రజాకార్ల పన్నాగాన్ని పసిగట్టలేక పోయింది.

గ్రామ పెద్దలు,రజాకార్లు, తహసిల్దారు ఆతని సిబ్బంది , కొందరు సాయుధులుఅందరూ కొండల్ రెడ్డి బంగ్లాలోకి వెళ్లారు. కొండల్ రెడ్డి తహశీల్దారుకు ఆత్మీయ స్వాగతం పలికాడు. తహశీల్దారు మాత్రం కోపంగా ఉన్నాడు..

కొండల్ రెడ్డిని సూటిగా కొర కొరా చూస్తూ ఉర్దు భాషలో ఆగకుండా అడ్డమైన భూతులు తిట్టాడు.అప్పటికి చల్లారని కోపంతో రజాకార్లకు సైగ చేసాడు. వాళ్ళు వెంటనే కొండల్ రెడ్డిని తాళ్లతో బంధించి ప్రక్కకు తీసికెళ్ళి రకరకాలుగా భయంకరంగా హింసించారు. ఒక్కడైన కొండల్ రెడ్డి ఎదురు తిరిగే ప్రయత్నం చేసినప్పటికీ అసహాయుడు అయ్యాడు. తర్వాత అనుకున్న ప్రకారం తహసీల్దార్ ఆ ముగ్గురిని రాజద్రోహులుగా ముద్రవేసాడు.

అదేరోజు ఆలేరు పోలీసు ఠాణాకు పట్టుకుపోయారు.

నమ్మించి మోసం చేసిన నిజాం సర్కారు మోసానికి ప్రజలు ఆందోళన చెందారు. ఇంకేం విపరీతం జరుగుతుందో అనే భయం అనివార్యంగా మొదలయ్యింది. బిక్కు బిక్కు మనసాగారు. ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి. ఏ అర్ధరాత్రి రజాకార్లు విరుచుకు పడుతారో అంచనా వేయలేని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో ఒక్కసారిగా మారిపోయిన గ్రామ వాతావరణాన్ని తట్టుకోలేక ప్రజలు గుట్టల్లోనే తలదాచుకున్నారు. మరోవైపు గ్రామ పెద్దలు రాజద్రోహులుగా హింసించబడటం సాయుధ దళాలను తీవ్రంగా క్రుంగదీసింది.

## ఠాణాలో పెద్ద మనుషులు

గ్రామపెద్దలు ముగ్గురులో దుంబాల రాంరెడ్డిని ప్రభుత్వం ముసిరాబాద్ జైలుకు పంపింది. రాపోలు కొండల్ రెడ్డి , క్యాపారం ముత్యంరెడ్డి ఇద్దరిని ఠాణాలో బంధించి ఉంచారు. అదిచూసి పెద్దమనుషులు తమను వదిలి పెడుతారు అనుకోలేదు. ఠాణాలో పరిస్థితులను బట్టి ఏదో విపరీతం ఖచ్చితంగా జరగబోతుంది అంచనా వేసుకున్నారు. అయినా భయపడలేదు. "ప్రజలకు మద్దతుగా ఉన్న ఆంధ్రమహాసభకు సహకరించాం. మంచిని ప్రోత్సహించాం కాబట్టి మంచి జరుగుతుంది "లోలోపల భావించారు.

గ్రామ ప్రజలు మాత్రం విషయం తెలిసి మరింత భయపడ్డారు. బాధ పడ్డారు. తమకు గ్రామంలో అన్ని విధాలా అండదండలు అందించే తమ పెద్ద మనుషులకు రాజాకార్లు కీడు తల పెట్టవద్దని ఇష్ట దైవాలని మొక్కుకున్నారు. దళాలు మాత్రం ఏ మాత్రం అవకాశం ఉన్నా కొండల్ రెడ్డి ముత్యం రెడ్డిలను పోలీసుల నుండి తప్పించాలని ప్రయత్నం చేసింది. కానీ విఫలం అయ్యింది.

## కొండల్ రెడ్డి, ముత్యంరెడ్డిల సజీవదహనం

అనుకున్న సమయానికి రజాకార్లు పెద్దమనుషులు ఇద్దరిని నల్గొండ జిల్లా కొలనుపాక సమీపాన గల వెంకటాపురం , గ్రామం శివారుకు తీసుకు వెళ్లారు. అక్కడ గడ్డివాములు ఉన్నాయి. వెంకటాపురం ప్రజలు నిస్సహాయులై ఎక్కడో దూరంగా నిలబడి ఉన్నారు. ఆక్రోషాన్ని ఆవేశాన్ని లోలోపలే చంపుకుంటున్నారు.

"గ్రామాన్ని ఏకత్రాటి మీదనడిపించే సత్తా ఉన్న వాళ్ళు తమ చేయి దాటిపోతే ఎంత ప్రమాదమో , చేయి దాటిన వాళ్ళను క్షమించి వదిలి పెడితే అంతకన్నా ప్రమాదం " అని భావించిన ప్రభుత్వ కఠిన నిర్ణయం ప్రకారం రజాకార్లు తమ దాష్టీకానికి అక్కడ అంతా సిద్ధం చేసుకుని ఉన్నారు.



క్షణాలు గడుస్తున్నాయి.... పెద్దమనుషులకి పరిస్థితి మొత్తం అర్థం అయ్యింది. తమ చుట్టూ పరుచుకున్న మృత్యువలయాన్ని నిశ్శబ్దంగా మనసుతోనే స్పృశించుకున్నారు. రజాకార్లు యమదూతలై ముందుకు వచ్చారు. తాళ్లతో పెద్ద మనుషుల కాళ్ళు చేతులు మరింత బిగించి కట్టారు. ఆ తర్వాత.. ప్రకృతి సాక్షిగా.. వణుకుతున్న ప్రజల సాక్షిగా.. ఇద్దరినీ ఎత్తి గడ్డివాములోకి

పడవేశారు. ఆ తక్షణం కరాళకేళి మొదలవుతూ గడ్డి వాములు భగ్గుమన్నాయి. చావు కేకలు పరిసరాల్లో ప్రతిధ్వనిస్తుంటే పెద్దమనుషులు ఇద్దరూ ఘోరంగా సజీవ దహనం అయ్యారు. ఇది తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో తొలి సజీవ ప్రాణ త్యాగం.

కొండల్ రెడ్డి కుటుంబం త్యాగాలకు పెట్టింది పేరు కొండల్ రెడ్డి కుటుంబం మొదటి నుండి పోరాటాలకు పెట్టింది పేరు. కొండల్ రెడ్డి మనవడు వీరరాజారెడ్డి. జమ్మూ కశ్మీర్ లో కెప్టెన్ గా పనిచేస్తూ పాకిస్తాన్ సైనికుల తుపాకీ తుపాకీ తుటాలకు బలై పోయాడు. రాజరీ జిల్లా వద్ద జూలై 31,2002న పాకిస్తాన్ శత్రు మూకలు దేశంలోకి జరబడి దొంగ దెబ్బ తీసే ప్రయత్నం చేసాయి. ఆపద పసిగట్టిన రాజారెడ్డి అప్రమత్తం అయ్యాడు.

నిర్భయంగా ఎదురుతిరిగాడు. పోరాట సూరీడై చండప్రచండంగా చెలరేగిపోయాడు. 50 తుటాలు తన శరీరాన్ని చిదిమేసినా ఆత్మస్థయిర్యాన్ని వీడక చివరి శ్వాసవరకు పోరుసలిపాడు. నెత్తుటి చినుకులు శరీరాన్ని తడిపిన ఆ ఉద్రిక్త క్షణాల్లో భారతమాత ఒడిలో అజేయమై ఒదిగిపోతూ...అమరమై నేలకు ఒరిగాడు. ప్రస్తుతం హబ్సిగూడలో వీరుడి స్మారక స్తూపం ఉన్నది.

## దుంబాలరాంరెడ్డి-కొండి రాంరెడ్డిల వీరమరణం

దుంబాల రామిరెడ్డి జైలు నుండి తప్పించుకున్నాడు. ఇప్పుడు అతడిలో కసి ఉన్నది. అట్లాగే అతడిపై నిఘా ఉన్నది. ఈ పరిస్థితిలో గ్రామంలో నెలకొన్న విషాదం, సదరు కుటుంబాలను కమ్మేసిన తీరని వ్యథ, ఇటువంటి పరిస్థితుల్లో గ్రామానికి వెళ్తే రజాకార్ల నుండి ప్రాణాపాయం తనకు ఎట్లాగూ తప్పదు అని పూర్తిగా సాయుధ దళాల్లో కలిసిపోయాడు. కల్లూరి భద్రారెడ్డి సహచర్యంలో దళాల కార్యకలాపాల్లో పాల్గనసాగాడు. ఆయుధ శిక్షణ కూడా తీసుకున్నాడు.

9-7-1948 ఆరుట్ల రామచంద్రారెడ్డి, కుర్రారం రాంరెడ్డి, కల్లూరి భద్రారెడ్డి ఆధ్వర్యంలో యాదగిరి గుట్ట సమీపంలో మంగలిగుట్ట ప్రాంతంలో పోరాట వ్యూహరచన సమావేశం ఒకటి రహస్యంగా తలపెట్టారు. 25 మంది పాల్గన్న సభలో దుంబాల రాంరెడ్డి, ధర్మారెడ్డి గూడెంకు చెందిన కొండి రాంరెడ్డి కూడా ఉన్నారు.

నిజాం పోలీసులకు సమాచారం అందింది. రజాకార్లతో కలిసి అధునాతన ఆయుధలతో మంగలిగుట్టను ముట్టడించారు. పోరాట వీరులు ఎదురు తిరిగారు. వీరోచితంగా ఎదురు కాల్పులు మొదలయ్యాయి. దుంబాల రాంరెడ్డి, కొండి రాంరెడ్డి పోలీసులకు పట్టుబడ్డారు. ఇద్దరినీ బంధించి జీపు ఎక్కించుకుని రాయగిరి క్యాంపుకు పట్టుకుపోయారు.

క్యాంపులో వీరులు ఇద్దరినీ రాత్రంతా తీవ్రంగా హింసించారు. ఎముకలు విరగొట్టి.... శరీరం మొత్తం రక్త సిక్తం చేసి.... జీవశ్చవాలుగా మార్చారు. అప్పటికి వారి కసి నెరవేరలేదు.

తెల్లవారు జామున రాయగిరి రైల్వే స్టేషన్ పక్కన ఉన్న వేప చెట్ల కిందకు తీసుకొచ్చారు. కొనప్రాణాలతో కొట్టుమిట్టడుతున్న ఇద్దరినీ తుపాకులతో కాల్చారు. ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోగానే అక్కడే గోతి తీసి పూడ్చిపెట్టారు. ఇద్దరి ఆచూకీ గురించి మొదట గందరగోళం నెలకొన్నది. తర్వాత అస్సలు విషయం బయటపడింది.

ఇది.. ప్రజల మనుషుల మీద పగ తీర్చుకున్న రజాకార్ల రాక్షస ప్రవర్తన! రాపోల్ కొండల్ రెడ్డి.... క్యాసారం ముత్యంరెడ్డి.... ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రాణాలు కోల్పోయారు. వారి గురించి సాయుధ పోరాట విరమణ తర్వాత ఎవ్వరూ పెద్దగా పట్టించు కోలేదు. వారి చరిత్రకు సందర్భానుసారంగా తప్పిస్తే పెద్దగా ప్రాముఖ్యత ఇవ్వలేదు. ❊

( 47వ,పేజీ తరువాత భాగం )

అణిచివేస్తుండ్రు. ఇదెక్కడి న్యాయం. తెలంగాణ ప్రజలు భారతీయులు కారా ?

తెలంగాణ ప్రజలు తమకు అన్యాయం జరిగింది కాబట్టే మా తెలంగాణ మాకు ఇయ్యమని అడుగుతున్నరు. అయినా కొత్తగా రాష్ట్రం అడుగతలేము. ఉన్న తెలంగాణను ఇయ్యమంటున్నం, మీరు మమ్మలను సంతోషంగా బతకాలని కోరుకుంటే వెంటనే తెలం గాణ ఇయ్యండి. సీమాంధ్ర ప్రజలు మా తెలంగాణల స్థిరపడిన వాళ్లు తెలంగాణల పూర్తి స్వేచ్ఛగా బతుకు తున్నరు. ఉంటరు. కొందరు బొంగ నాయకులు వాళ్లకు లేనిపోని మాయమాటలు చెప్పి భయభ్రాంతులకు గురిచేస్తున్నరు.

వాళ్ళు సంఘ విద్రోహులకింద లెక్కనే. సీమాంధ్ర నాయకులకు గాని అధికారులకు గాని వాళ్ల పెట్టుబడులు న్యాయబద్ధం అయితే భయమెందుకు? వాళ్లు అన్యాయంగా ఆస్తులు సంపాదిం చిండ్రు. అందుకే భయం. ఇగ వాళ్ల మీడియా తెలం గాణ సింగపూర్ లెక్క ఉన్నదని చూపిస్తరు. వాస్తవం ఏంది అనేది వాళ్లకు తెలుసు. తెలంగాణ ప్రజలు అసలు సిసలైన భారతీయులు. అందుకే శాంతియు తంగా గొప్ప మార్గంలో ఉద్యమిస్తున్నరు.

ఎవరన్నా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే వాళ్లను ఏమీ అనడం లేదు. ఇప్పటి వరకు మా నాయకులనే మేము అన్నంగానీ వాళ్లను గుడ్లతో, టమాటాలతో కొట్టలేదు. ప్రధానమం త్రీగారూ... మా తెలంగాణ మాకు ఇవ్వండి. తెలంగా జను విముక్తి చేయండి.

సీమాంధ్రవాళ్లు మా కొలువలల్ల అన్యాయంగా ఉన్నరు. మా నీళ్లను మళ్లించుకున్నరు. మా వనరు లను దోచుకున్నరు. మా తెలంగాణ పదవులు వాళ్లే అనుభవిస్తున్నరు. తెలంగాణ భూములలో 60 శాతం వాళ్ల చేతులల్లనే ఉన్నయి. ఇది పెద్దమనుషుల ఒప్పం దాన్ని ఉల్లంఘించి చేసింది. అయనా ఇప్పటివరకు తెలంగాణకు దేంట్లో న్యాయం జరిగిందని? ముల్కి నిబంధనలు అమలు కాలే, దొంగ జీవో 610 అమ లుకాలే. తెలంగాణకు అన్యాయం జరిగింది. జరుగు తూనే ఉన్నది.

ఇప్పటికన్నా తెలంగాణ ఇవ్వకపోతే తెలంగాణ మనుగడే ప్రశ్నార్థకం అయితది. వాళ్లు మా ప్రాంతంను కల్లా చేసింద్రు. మా కుటుంబాలను కూడా కూడా చేస్తున్నరు. నా కుటుంబంలనే ఒక ఆంధ్రది వచ్చింది. మా నాయన సావుకు కారణ మైంది.

నా నాయనమ్మకి విషమిచ్చి చంపించింది. ఇప్పుడున్న మా నాన్న తమ్ముడిని ఏదో ఒక రోజున సంపుతది. మాకు వాళ్ల ఆస్తి అక్కరలేదు. ఆయన బాగుంటే చాలు. హైద్రాబాద్ లో ఉన్న భూములు ఎక్కడికి పోయాయి. ప్రభుత్వ భూములు ఎట్లా అన్యా ఇంతం అయ్యాయి. అవి ఎవరి చేతుల్లో ఉన్నాయి. హైద్రాబాద్ సీమాంధ్రతో కలిసినప్పుడు ఎలాంటి షర తులు విధించింద్రు. అవి ఎంతవరకు అమలు జరిగి నయి. తెలంగాణకు ఇప్పటి వరకు ఏ అభివృద్ధి మండలి న్యాయం చేసింది.

ఇప్పటి వరకు ఎన్ని కమి టీలు వేసింద్రు. ఏ కమిటీ అమలు కాలే, తెలంగాణకు అన్యాయమే జరిగింది. 610 అన్నరు. ముల్కి అన్నరు. ఏవీ అమలు కాలేదు. సీమాంధ్ర నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా తెలంగాణ ఇయ్యాల్సిందే, మాకు ఏ అభివృద్ధి మండలి వద్దు. తెలంగాణ కావాలే, హైద్రాబాద్ రాజధానిగా ఉండాలె. హైద్రాబాద్ తెలం

గాణ సొత్తు. సీమాంధ్ర నాయకులు తెలంగాణ అభి వృద్ధి చెందింది అని అంటున్నరు. మరి అభివృద్ధి మండలి ఎందుకు అంటే వాళ్లే చెబుతున్నరు తెలంగాణ వెనుకబడి ఉన్నదని, మాకు ఏ మండలి వద్దు, ఏ ప్యాకేజీ పదు. తెలంగాణ కావాలే..

సీమాంధ్ర ప్రజలంటే తెలంగాణ వాళ్లకు ఎలాంటి ద్వేషంకాని, పగకాని లేవు. అట్లుంటే ఉ ద్యమం ఇంత తీవ్రంగా ఉన్నప్పుడు కూడా వాళ్లతో కలిసిమెలిసి ఎట్లుంటరు? వాళ్ల దగ్గర పనికి ఎందుకు పోతరు ? వాళ్లతో కలిసి దందాలు ఎందుకు చేస్తరు? సీమాంధ్రుల మీద నిజంగా కోపం ఉంటే వాళ్లు మా హైద్రా - బాయ్ ఉండేటోల్లా ప్రతీ సీమాంధ్ర నాయకులకు ప్రజలకు తెలుసు హైద్రాబాద్ తెలంగాణ గుండె అని, సీమాంధ్ర ప్రజలకు కూడా వాళ్లక సొంత రాజధాని కావాలని ఆకాంక్ష ఉన్నది. కానీ కొందరు దొంగ నాయకులు సీమాంధ్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నరు.

సీమాంధ్ర ప్రజలు ఇప్పటికైనా మీరు సొంత రాజధానిని నిర్మించుకొండి. మీరు మా శత్రువులు కాదు. మీరు అంతో ఇంతో చాలా బాగున్నరు. మీ నాయకులు మాకు అడ్డుపడకుండా వాళ్లను నిలదీయండి. మద్రాసు నుండి హైద్రాబాద్, ఇక్కడి నుండి ఇంకో దగ్గరికి ఎందుకు? ఇట్లా మీకు సొంత రాజధాని ఉంటే చాలా బాగుంటది.

హైద్రాబాద్ తెలంగాణ సొత్తు, తెలంగాణ రక్తం, తెలంగాణ శ్రమతో నిర్మిచలు డ్డది. తెలంగాణ నుండి హైద్రాబాద్ వేరు అనే ఊహ కూడా భరించలేం. తెలంగాణల మీ డ్రామా ఆమె య్యండి. తెలంగాణ కోసం ఇంకో ఒక్క చావు. నేను బూడిదవుతున్నాను. తెలంగాణల ఒక్క ప్రాణం పోకూడదు. అట్ల పోకూడదంటే తెలంగాలు జయ్యండి. తెలంగాణ కోసం నాదే చివరి బలిదానం కావాలె. ఇంక –ఎవ్వరూ ప్రాణం తీసుకోవద్దు. తెలంగాణను మీరు ఎంత తొందరగా ఇస్తే అంత మంచిది... నేను ఇద్దరిని క్షమించమని అడుగుతున్న అమ్మా నన్ను క్షమించు, నేను తెలంగాణ కోసం వెళ్లి పోతున్నాను. నిన్ను నేను చాలా బాధపెట్టిన..

ఇందు నన్ను మన్నించు. ఇన్ని రోజులు నాకు తోడుగా ఉన్నావు. నీకు అన్యాయం చెయ్యలేను. నాకు ఏం చెయ్యాలో అర్థం అయిత లేదు.

**జై తెలంగాణ**



**తల్లిదండ్రి మీద దయలేని పుత్రుడు**
**పుట్టనేమి వాడు గిట్టనేమి**
**పుట్టలోని చెదలు పుట్టవా గిట్టవా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం:**

ఓ వేమనా! తల్లిదండ్రులపై ప్రేమలేని కుమారుడు పుట్టిననూ, చచ్చిననూ ఒక్కటే. పుట్టలలో పుట్టి ఎవరికీ ఉపయోగం లేక ఆ పుట్టలోనే చచ్చెడు చెదపురుగుల వలె తల్లిదండ్రులపై ప్రేమ లేని కుమారుని జన్మము వ్యర్థం కదా! అని భావం.

# విజయదశమి శుభాకాంక్షలుతో...

చెడు మీద మంచిని సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారు. మనిషి తనలోని కామ, క్రోద, మధ, మత్సర, మోహ, లోభ, స్వార్ధ, అన్యాయ, అమానవత, అహంకార అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రులలో అమ్మ వారి శరణుజొచ్చి తమలో ఉన్న దుర్గుణాలను తొలగించు కునుటకు ఆధ్యాత్మికంగా ఉత్తమైన మార్గం శరన్నవరాత్రులు. ముందు నవరాత్రులు దుర్గ పూజ ఉంటుంది.



**చరిత్ర చెబుతున్నదేమిటి..**

విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆచారం. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకున్నారు.

మహిషాసురుడిని వధించిన అమ్మవారు బ్రహ్మదేవుని వరాలవలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్ర పదవిని చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె పదునేనమిది చేతులను కలిగి ఉంది.

ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడపాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు.

ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరపున యుద్దానికి వచ్చిన ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడినది.

విజయదశమి రోజునే శమీ పూజ ఈ యుద్దములో ఆదేవి వాహనమైన సింహం శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము, మానవ

రూపముతో భీకరముగా పోరు. చివరకు మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.

ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము దసరా పర్వదినంగా పిలవబడింది. అదే విజయదశమి కూడా. విజయదశమి రోజునే శమీ పూజ కుడా నిర్వహిస్తారు. శ్రీరాముని వనవాస సమయంలో కుటీరం జమ్మి చెట్టు చెక్కతోనే నిర్మించారని చెబుతారు. శమి అంటే పాపాల్ని, శత్రువుల్ని నశింపజేసేది. పంచ పాండవులు అజ్ఞాత వాసానికి వెళ్ళే ముందు తమ ఆయుధాలని శమీ చెట్టుపై పెట్టడం జరిగింది. సామాన్యులే గాక యోగులు నవరాత్రులలో అమ్మవారిని పూజిస్తారు. ఆలయాలలో అమ్మవారికి విశేష అలంకరణలు చేసి పూజిస్తారు.

## శమీ పూజ అంతరార్థం

మహాభారతంలో పాండవులు శమీ వృక్షం మీద తమ ఆయుధాలను ఉంచి, అవి శత్రువులకు సర్పాలు, భూతాలలాగా... హితులకు, మిత్రులకు పుష్పమాలలుగా కనపడాలని దుర్గా మాతను ప్రార్థించారు. అజ్ఞాతవాసం తదుపరి ఉత్తర గో గ్రహణ సమయంలో అర్జునుడు ఆయుధాలను తీసుకొని బయలుదేరిన రోజే విజయదశమి.

ఆనాడు శమీ వృక్షాన్ని దర్శించి పూజించటం ఓ ఆచారం. శమీ వృక్షం దేవతా వృక్షాలలో ప్రసిద్ధమైనది. దుష్ట ఆలోచనలను, దురాలోచనలు, దుర్బుద్ధిని పారద్రోలటానికి శమీ వృక్షాన్ని పూజించాలి. పద్మ పురాణంలో చెప్పిన

**"శమీ శమయతే పాపం, శమీ నాశయతే రిపూన్, శమీ విత్తంచ పుత్రంచ, శమీ దిత్సతి సంపదం"**

అనే శ్లోకాన్ని శమీ వృక్షం దగ్గర పఠించాలి.

శమీ వృక్షం అంటే లక్ష్మి నారాయణులకు సంకేతం. మంచి బుద్ధి కల్గి లోకకళ్యాణం జరగాలని శమీ పూజ అంతరార్ధం. 'దేవి' దైవాధికారాన్ని సూచిస్తుంది, ఇది దుష్ట శక్తులను అణిచివేసేందుకు మరియు సాత్విక లక్షణాలను కాపాడటానికి రాజసానికి రూపాన్ని తీసుకుంది.

## శిరిడి సాయిబాబా పుణ్యతిథి:

రెండు మూడు దినములు ముందునుండి బాబా గ్రామము బయటకు పోవుట, భిక్షాటనము చేయుట మొదలగునవి మాని మసీదులో కూర్చుండిరి. చివర వరకు బాబా చైతన్యముతో నుండి, అందరిని ధైర్యముగా నుండుడని సలహా ఇచ్చిరి. వారెప్పుడు పోయెదరో ఎవరికి తెలియనీయలేదు. ప్రతిదినము కాకాసాహెబు దీక్షితు, శ్రీమాన్ బూటీయు వారితో కలిసి మసీదులో భోజనము



చేయుచుండెడివారు. తేది: 1918 అక్టోబరు 15వ తారీఖున హారతి పిమ్మట వారిని వారివారి బసలకుపోయి భోజనము చేయుమనిరి. అయినను కొంతమంది లక్ష్మీబాయి శిందే, భాగోజీశిందే, బాయాజి, లక్ష్మణ్ బాలాషింపి, నానాసాహెబు నిమోన్కర్ యక్కడనే యుండిరి. దిగువ మెట్లమీద శ్యామా కూర్చొనియుండెను.

లక్ష్మీబాయి శిందేకు 9 రూపాయలను దానము చేసిన పిమ్మట, బాబా తన కాస్థలము (మసీదు) బాగలేదనియు, అందుచేత తనను రాతితో కట్టిన బూటీ మేడలోనికి దీసి కొని పోయిన నచట బాగుగా నుండుననియు చెప్పెను. ఈ తుదిపలుకు లాడుచు బాబా బయాజీ తాత్యాకోతే పై ఒరిగి ప్రాణములు విడిచెను. భాగోజీ దీనిని గని పెట్టెను.

దిగువ కూర్చొనియున్న నానాసాహెబు నిమోన్కరు ఈ సంగతి చెప్పెను. నానాసాహెబు నీళ్ళు తెచ్చి బాబా నోటిలో పోసెను. అవి బయటకు వచ్చెను. అతడు బిగ్గరగా "ఓ దేవా " యని యరచెను. అంతలో బాబా కండ్లు తెరచి మెల్లగా "ఆ" ! యనెను. బాబా తమ భౌతిక శరీరమును విడిచి బ పెట్టెనని తేలిపోయెను. బాబా సమాధి చెందెనను సంగతి షిరిడీ గ్రామములో కార్చిచ్చువలె వ్యాపించెను.

ప్రజలందరు స్త్రీలు, పురుషులు, బిడ్డలు మసీదుకు పోయి యేడ్వసాగిరి. కొందరు బిగ్గరగా వేడ్చిరి. కొందరు వీథులలో నేడ్చుచుండిరి. కొందరు తెలివితప్పి పడిరి. అందరి కండ్ల నుండి నీళ్ళు కాలువల వలె పారుచుండెను. అందరును విచారగ్రస్తులయిరి.

కొందరు సాయిబాబా చెప్పిన మాటలు జ్ఞాపకము చేసికొన మొదలిడిరి. మునుముందు ఎనిమిదేండ్ల బాలునిగా ప్రత్యక్షమయ్యెదనని బాబా తమ భక్తులతో చెప్పిరని యొకరనిరి. ఇవి యోగీశ్వరుని వాక్కులు కనుక నెవ్వరును సందేహింపనక్కరలేదు. ఏలన కృష్ణావతారములో శ్రీ మహావిష్ణువీ కార్యమే యొనర్చెను.

సుందర శరీరముతో, ఆయుధములు గల చతుర్భుజములతో, శ్రీకృష్ణుడు దేవకీ దేవికి కారాగారమున ఎనిమిదేండ్ల బాలుడుగానే ప్రత్యక్షమయ్యెను. ఆ యవతారమున శ్రీకృష్ణుడు భూమి భారమును తగ్గించెను.

ఈ యవతారము (సాయిబాబా) భక్తుల నుద్దరించుటకై వచ్చినది. కనుక సంశయింప కారణమేమున్నది ? యోగుల జాడ లగమ్య గోచరములు.

### అమృతతుల్యమగు బాబా పలుకులు:

దయాదాక్షిణ్యమూర్తి యగు సాయిబాబా పెక్కుసారులు మసీదులో ఈ దిగువ మధుర వాక్యములు పలికిరి. "ఎవరయితే నన్ను ఎక్కువగా ప్రేమించెదరో వారు ఎల్లప్పుడు వన్ను దర్శించెదరు. నేను లేక ఈ జగత్తంతయు వానికి శూన్యము, నా కథలు తప్ప మరేమియు చెప్పుడు, సదా నన్నే ధ్యానము చేయును. నా నామమునే యెల్లప్పుడు జపించుచుండును.

ఎవరైతే సర్వస్య శరణాగతి చేసి, నన్నే ధ్యానింతురో వారికి నేను ఋణస్తుడను, వారికి మోక్షమునిచ్చి వారి ఋణము దీర్చుకొనెదను. ఎవరయితే వచ్చే చింతించుచు నా గూర్చియే దీక్షలో నుందురో, ఎవరయితే నాకర్పించనిదే యేమియు తినరో అట్టివారిపై నేను ఆధారపడియుందును.

ఎవరయితే నా సన్నిధానమునకు వచ్చెదరో వారు నది సముద్రములో కలిసిపోయినట్లు నాలో కలిసిపోవుదురు. కనుక నీవు గర్వము అహంకారము లేశమైన లేకుండ, నీ హృదయములో మన్న నన్ను సర్వస్య శరణాగతి వేడవలెను". ❋


# రెడ్ల పాలనలో గద్వాల సంస్థానం చరిత్ర

గద్వాల సంస్థానం రెండు నదుల సంగమ స్థలానికి పశ్చిమాన గల సారవంతమైన నేల అది. పచ్చని పంటలు పండాల్సిన ఆ నేలపై కొన్ని శతాబ్దాల పాటు నెత్తురు పారింది. విజయనగర చక్రవర్తులకు, బహమనీ సుల్తానులకు మధ్య వైరానికి కారణమైన భూమి దోబ్ గద్వాల సంస్థానంలోనే ఉండేది. గద్వాల సంస్థానానిది అంతటి చరిత్ర మరి. గద్వాల సంస్థానం తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య గల నడిగడ్డ ప్రాంతంలో దాదాపు 864 చ.కి.మీ.ల మేర విసర్తించి ఉండేది. దీనికే కేశవనగరం అనే పర్యాయ నామం కూడా ఉంది.

ఈ సంస్థానం 214 గ్రామాలు, లక్షకుపైగా జనాభాను కలిగి ఉండేది. గద్వాల సంస్థానాధీశులు పాకనాటి రెడ్ల వంశానికి చెందినవారు. వీరిది మిడిమిళ్ల గోత్రం. వీరి ఇంటి పేరు ముష్టిపల్లి వారు. కాకతీయుల కాలంలో ముష్టిపల్లి వారు నడిగడ్డ ప్రాంతంలోని కొన్ని సీమలపై నాడగౌడ అధికారం కలిగి ఉండేవారు. 14వ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య పతనానంతరం కొంతకాలం విజయనగర సామ్రాజ్యానికి సామంతులుగా ఉన్నారు.

ఆ సామ్రాజ్య పతనంతో సార్వభౌమాధికారం చేతులు మారింది. దీంతో గద్వాల వారు బీజాపూర్ సుల్తానుల ఆధీనంలోకి వెళ్లారు. వారి నుంచి నాడగౌడు, సర్ నాడగౌడు అధికారం పొంది పాలన సాగించారు. మూలపురుషుడు పెద్దనకాణాదం పెద్దన సోమయాజి రాసిన ప్రబంధం ముకుంద విలాసము ద్వారా గద్వాల సంస్థానాధీశుల మూలపురుషుడు పెద్దన అని తెలుస్తున్నది. ఈయనకే పెద్దన నృపుడు, పెద్దభూవిభుడు, పెద్ద భూపాలుడు, పెద్దారెడ్డి అనే పేర్లు కూడా ఉన్నాయి. ఇతని భార్య పూడూరి నాడగౌడు వీరారెడ్డి కుమార్తె బక్కమాంబిక.

పెద్దన ఇల్లరికపు అల్లుడిగా పూడూరి నాడగౌడు అధికారం చేపట్టాడు. బక్కమాంబిక, పెద్దనల కుమారుడు ప్రసిద్ధుడయిన పెద సోమభూపాలుడు. ఈయన గొప్పతనం, శౌర్యపరాక్రమాలు ప్రామాణిక సాహిత్యం ద్వారానే కాకుండా, జానపద సాహిత్యం ద్వారా కూడా తెలుస్తున్నాయి. జానపద గాథల్లో ఈయనను శోభనాద్రి, సోమనాద్రిగా కీర్తించారు. ఇతనికే నల్ల సోమనాద్రి, నల సోమభూపాలుడు అనే పేర్లు కూడా ఉన్నాయి. గద్వాల దుర్గాన్ని క్రీ.శ. 1663 -1713 మధ్య కాలంలో నిర్మించింది ఈయనే. గద్వాల కోట మహబూబ్‌నగర్ జిల్లాలోని కోటలన్నింటిలోకెల్లా





ప్రసిద్ధి చెందింది. ఇదిప్పుడు జోగుళాంబ గద్వాల జిల్లాలోని గద్వాల పట్టణం నడి బొడ్డున చెక్కు చెదరకుండా ఉంది.

గద్దపల్లె అనే గ్రామం వద్ద నిర్మించిన దుర్గం చుట్టూ ఏర్పడిన పట్టణం కాబట్టి, దానికి గద్వాల అనే పేరు వచ్చినట్లు కొందరు చరిత్రకారులు చెబుతారు. ఇంకొందరేమో, ఈ సంస్థానం పూర్వీకులు యుద్ధాల్లో ఆయుధాలుగా గదను, వాలమును ప్రయోగించేవారు, అందుకే ఈ ప్రాంతానికి గదవాల (గదంవాలొగద్వాల) అనే పేరొచ్చిందని చెబుతుంటారు. వీరాధివీరుడు సోమనాద్రిసోమనాద్రి అనే పెద సోమభూపాలుడు గద్వాల సంస్థానానికి ఘనకీర్తిని తెచ్చిపెట్టాడు. గద్వాల కోట నిర్మాణంలో ఉప్పేరు, కర్నూలు, రాయచూరు నవాబుల నుంచి ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్నాడు. వీటి గురించి స్థానికులు ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటుంటారు.

ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిపై విజయం సాధించి సోమనాద్రి కోట నిర్మాణం పూర్తి చేశాడు. అటు తర్వాత పూడూరి నుంచి రాజధానిని గద్వాలకు మార్చి పాలన సాగించాడు. ఇదే కోటలో చెన్న కేశవస్వామి దేవాలయాన్ని సోమనాద్రియే అత్యంత సుందరంగా నిర్మించాడు. దేవాలయ గోడలపై ఉన్న శిల్పకళ, దేవాలయం ఎదుట ఉన్న 90 అడుగుల గాలిగోపురం ఇప్పటికీ చూపరులను ఆకట్టుకుంటాయి. పూడూరి నుండి కేశవస్వామిని తెచ్చి సోమనాద్రి ఇక్కడ ప్రతిష్ఠించాడు. ఈ స్వామియే అటు తర్వాత గద్వాల సంస్థానాధీశుల కులదైవమయ్యాడు. ఈ స్వామి పేరు మీదనే గద్వాల కేశవనగరంగా కూడా పేరొందింది. సోమనాద్రి సర్వతోముఖ ప్రజ్ఞ కలిగిన పాలకుడు.

బీజాపూరు సుల్తానులను జయించడంలో సోమనాద్రి మొఘల్ బాద్‌షా ఔరంగజేబుకు సహకరించాడట. ఇతని ధైర్యసాహసాలకు, శౌర్యపరాక్రమాలకు మెచ్చిన ఔరంగజేబు క్రీ.శ.1704లో రాజా బిరుదునే కాక, గద్వాల ప్రాంతంపై ఆధిపత్యపు సన్నదును కూడా ఇచ్చి సత్కరించాడు. నిడ్జూర్ యుద్ధంఢిల్లీ పీఠంపై బహదూర్ షా బలహీన పాలన సాగుతున్న కాలంలో దక్షిణ సుబేదార్ నిజాం ఉల్ ముల్క్ హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాడు.

అయితే, హైదరాబాద్ సంస్థానంలో అంతర్భాగంగా ఉన్న గద్వాల సంస్థానాధీశుడు సోమనాద్రి మాత్రం బహదూర్ షాకు అనుయాయిగానే పాలన కొనసాగించాడు.

ఇది సహించని నిజాం తన సేనాని అయిన దిలీప్ ఖానుడిని ఉసిగొల్పి గద్వాల సంస్థానంపై దండయాత్రకు పంపించాడు. దిలీప్ ఖానుడి సేన, సోమనాద్రి సేనలు కర్నూలు సమీపంలో నిడ్జూర్ దగ్గర భీకరంగా తలపడ్డాయి. చివరికి ఈ యుద్ధంలో సోమనాద్రి వీరమరణం చెందాడు. రాణుల పాలనపెద సోమభూపాలునికి అమ్మకాంబ, లింగాంబ, రామాంబ అని ముగ్గురు భార్యలు. లింగాంబ, పెద సోమభూపాలునికి తిరుమలరాయలు, రామరాయలు అని ఇద్దరు పుత్రులు. అమ్మకాంబకు సంతానం లేకపోవడం వల్ల పెద సోమభూపాలుని తర్వాత తిరుమలరాయలు కొంతకాలం పాలన సాగించాడు. ఇతని పరిపాలన సంతృప్తికరంగా లేకపోవడం వల్ల సోమభూపాలుని పట్టపురాణి అమ్మకాంబ (అమ్మక్కమ్మ), ఇంకొంత కాలం లింగాంబ (లింగమ్మ)

సంస్థాన పాలనా బాధ్యతలు చేపట్టారు.

వీరి తర్వాత తిరుమలరాయల తమ్ముడు రామరాయలు (క్రీ.శ. 1724-1762) పాలించాడు. రామరాయలుకు సంతానం కలుగలేదు. దీంతో అన్న తిరుమలరాయల కొడుకు చినసోమభూపాలుడిని దత్తత తీసుకున్నాడు. రామరాయలు తర్వాత ఈయనే క్రీ.శ. 1762 నుంచి 1793 వరకు సంస్థానాన్ని పాలించాడు. ఈయన భార్య రామాంబ.

కొడుకు శ్రీరామరాయలు. ఇతడు తండ్రి తర్వాత క్రీ.శ. 1793లో సంస్థాన పాలన బాధ్యతలను స్వీకరించాడు. అటు తర్వాత వీరి కోవలో రాజా రామభూపాల రావు ప్రసిద్ధి. ఈయన క్రీ.శ. 1844 1902 వరకు పాలన సాగించాడు. 1902లో రాజా రామభూపాల రావు మరణించాడు. అప్పటికి ఆయన వెంకట్రామిరెడ్డిని దత్తపుత్రునిగా స్వీకరించి సీతారామ భూపాల్ అని నామకరణం చేశాడు. రామభూపాల రావు మరణించే నాటికి ఈయన పిన్న వయస్కుడు. దీంతో సంస్థానం పదేండ్ల పాటు కోర్ట్ ఆఫ్ వార్డ్స్ పాలనలోకి వెళ్లింది. మేజర్ అయిన తర్వాత రాజా సీతారామ భూపాల్ బల్వంత్ బహద్దూర్ క్రీ.శ. 1912లో పాలనాధికారం చేపట్టాడు.

నిజాం ఈయనకు మహారాజా అనే బిరుదును ప్రధానం చేశాడు. పన్నెండేండ్ల పాటు పాలించిన ఈయన క్రీ.శ. 1924లో అకాల మరణం చెందడంతో సంస్థానం చిక్కుల్లో పడింది. అయినా మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ చాకచక్యంగా వ్యవహరించి సంస్థానానికి పూర్వ వైభవం తీసుకొచ్చింది. మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మమహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ రాజా సీతారామ భూపాల్ బల్వంత్ బహద్దూర్ భార్య. భర్త మరణానంతరం మహారాణి పాలనా బాధ్యతలు చేపట్టి క్రీ.శ. 1949 వరకు పాలించారు.

ఈమే ఈ సంస్థానపు చివరి పాలకురాలు. ఈమె పెద్ద కుమార్తె రాణీ సత్యవరలక్ష్మీ దేవి. ఈవిడ దోమకొండ ప్రభువు సోమేశ్వరరావును పెండ్లాడింది. రాణి ఆదిలక్ష్మీదేవమ్మకు మగ సంతానం లేకపోవడంతో తన మనుమడు సత్యవరలక్ష్మీ దేవి కొడుకైన రాజా కృష్ణరామభూపాల్‌ను దత్తత తీసుకుంది. ఈయనకు గద్వాల కోట బాధ్యతల్ని అప్పగించి అతడి పేరుతో ఆదిలక్ష్మీదేవమ్మ సంస్థాన బాధ్మతల్ని కొనసాగించింది.

మహారాణీ ఆదిలక్ష్మీదేవమ్మ నిజాం నవాబును ఎదురించిన ధీరవనిత. గద్వాల సంస్థానాన్ని స్వతంత్ర సంస్థానంగా ప్రకటించి పాలించిన ధీశాలి.
సీతారామభూపాలునికి మగ సంతానం లేకపోవడంతో నిజాం నవాబు మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ తమ రాజ్యంలో సంస్థానాన్ని కలుపుకొన్నాడు. దీంతో రాణి న్యాయ పోరాటం చేసి సంస్థానాన్ని తిరిగి చేజిక్కించుకున్నది.



1948లో సంసాన్థాలు, జాగీర్దారుల పాలన రద్దు కావడంతో రాణి సంస్థానపు ఆస్తులను, చారిత్రక కోటను ప్రభుత్వ పరం చేసింది. ఈమె పేరు మీదుగా గద్వాల కోటలో మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ (మాల్ట్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారు. ఇది పాలమూరులో ఏర్పాటైన మొదటి డిగ్రీ కళాశాల.

మహారాణి ఆగస్టు 18, 1953న మరణించారు. మహారాణి వారసులు ఇప్పుడు హైదరాబాద్‌లో వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. శత్రు దుర్భేద్యమైన గద్వాల కోట గోడలపై సంస్థాన పురాతన చరిత్ర ఇప్పటికీ ప్రతిబింబిస్తుంటుంది. గోడలను మట్టితో కట్టినా పునాది మాత్రం పెద్ద రాళ్లతో పొందికగా ఉంటుంది. ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని ఈ కోట ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది.



16 బురుజులతో వృత్తాకారంలో నిర్మించిన ఈ కోట గోడ సుమారు 20 అడుగుల మందంతో ఉంటుంది. కోట చుట్టూ సుమారు 30 అడుగుల లోతైన కందకాన్ని రాతి గోడలతో నిర్మించారు. మట్టితో నిర్మించిన ఇంతటి పెద్ద కోట, మహా కందకం దక్షిణ భారతదేశంలో మరెక్కడా లేదని చరిత్రకారులు చెబుతుంటారు. కోటలోపల రాజసౌధం, సోమనాద్రి వారసుల విగ్రహాలు, పెద్ద బావి, దశమికట్ట, అశ్వశాల ఇతర కట్టడాలు సంస్థానాధీశుల చరిత్రను ఇప్పటికీ తెలియజేస్తున్నాయి. ఇటీవలే గట్టు ఎత్తిపోతల పథకానికి గద్వాల సంస్థానాధీశుల్లో వీరాధివీరుడైన సోమనాద్రి పేరు పెట్టిన సంగతి తెలిసిందే. ❊






**వేరుపురుగు చేరి వృక్షంబు జెఱచును**
**చీడపురుగు చేరి చెట్టు చెఱచు**
**కుత్సితుండు చేరి గుణవంతు చెఱచురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

తాత్పర్యం:

ఓ వేమనా! ఓ మహా వృక్షమును అడుగు భాగమున చేరిన వేఱు పురుగు ఆ వృక్షమును చంపివేయును. ఒక చీడ పురుగు ఆ చెట్టును నాశనం చేయును. అలాగే దుర్మార్గుడు మంచివారిని చెడగొట్టును కదా! అని భావం.

# రెడ్డి జాగృతి – చందా వివరాలు

రెడ్డి సామాజిక వర్గానికి చారిత్రక, వర్తమాన విషయాలకు... రాబోవు భవిష్యత్తుకు ఉపయోగపడే సమాచార వారధి...లాభాపేక్షను పక్కన పెట్టి రెడ్ల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతూనే, మన రెడ్ల అభివృద్ధికి దోహదమయ్యే ప్రతి అంశాన్ని సృజిస్తూ...మీ ఇంట అడుగుపెట్టిన రెడ్డి జాగృతి మానస పుత్రిక మన రెడ్డి జాగృతి. మీకు చేరువ అవుతున్న రెడ్డి తేజం పత్రిక చందాదారులుగా చేరండి. చేర్పించండి. రెడ్ల ఐఖ్యతను చాటుకుందాం.

1 సంవత్సరం – రూ. 400/– 3 సంవత్సరాలు – రూ. 1000/–(పోస్టల్ ఛార్జీలు )

మరింత సమాచారం కోసం సంప్రదించండి. ఫోన్ : 9533099999 వాట్సాప్ : 9290906777

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు : REDDY JAGRUTHI SEVA SANGAM

A/C No : 0439104000126090, IFSC Code : IBKL0000439

ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా, మనీ ట్రాన్స్‌ఫర్ యాప్ ద్వారా కూడా చందాదారులుగా చేరవచ్చు. మా గూగుల్‌పే ద్వారా 93909 06777 కి చందా పంపించిన తరువాత, ఆ స్క్రీన్‌షాట్‌తో సహా, మీ పూర్తి పోస్టల్ చిరునామాను టైప్ చేసి 9290906777 కి పంపగలరు. ❉

## రచనలకు ఆహ్వానం :

రెడ్ల సామాజిక, సాహిత్య, చారిత్రక, వారసత్వ సంపదల గురించిన ప్రతీ అంశాన్ని ప్రాంతీయ, రాజకీయ, భౌగోళిక అంశాలకు అతీతంగా ఉన్న రెడ్డి బంధువులకు చేరవేసేందుకు వస్తున్న “ రెడ్డి జాగృతి ” మాసపత్రిక రచనలకు ఇదే మా ఆహ్వానం.

### రచయితలకు సూచనలు :

1. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రచనలు, ప్రస్తుత, చారిత్రక అంశాలను ప్రతిబింబించే విధంగా ఇతివృత్తం ఉండాలి. మరి ఏ ఇతర వర్గాన్ని కించపరచకుండా...అగౌరవ పదాలను ఉపయోగించకుండా ఉండాలి.
2. మీ స్వంత రచన అని హామీ పత్రాన్ని మీ రచనతో పాటు జతపరచాలి. ఇతివృత్తం...తక్కువ నిడివిలో, ఎక్కువ అంశాన్ని చెప్పే విధంగా ఉండాలి.
3. రెడ్డి సామాజిక వర్గానికి నవఉత్తేజాన్ని కలిగించే విధంగా రచనలు ఉండాలి. యువతకు దారిచూపే విధంగా ఉండాలి. ఎటువంటి నెగటివ్ కోణాలను, నిరుత్సాహపరచే విధంగా ఉండే రచనలు స్వీకరించబడవు.
4. ఇంతకు ముందు మీరు పంపిన రచనలు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. బ్లాగులు, వెబ్‌పేజీలు మినహాయింపు. రెడ్డి రచయితలు వ్రాసిన పాత సాహిత్యం, రెడ్డి చారిత్రక అంశాలతో సంబంధించిన స్థలాల గురించి మాకు తెలియజేయండి.
5. మీ రచనలు చేతిరాతతో, యూనికోడ్ ఫార్మేట్‌లో (ఫోన్ తెలుగు టైపింగ్), అనూస్క్రిప్ట్ మేనేజర్ (డీటీపీ ప్రతులు), పీడీఎఫ్, వర్డ్ ఫార్మేట్, పేపర్స్ అయితే స్కాన్ కాపీ ద్వారా...మా మెయిల్ ఐడీకి పంపవచ్చు. పరిశీలించిన తరువాత, ఎడిటర్ నిర్ణయం మేరకు ప్రచురింపబడుతాయి. ❉

మీ రచనలు పంపవలసిన మెయిల్ ఐడి : editorreddyjagruthi@gmail.com

# FRONTLINE BUILDERS

FRONTLINE SEVEN @KOKAPET

Opp. MGIT College

## GET READY TO UNLOCK THE DOOR TO YOUR DREAM HOME

**POSSESSION BY DECEMBER 2022**

RERA NO: **P02400001563**



RANGE OF 2 & 3 BHK LUXURY APARTMENTS STARTING FROM 1330 SFT TO 2185 SFT

7 Acres | 6 Blocks
670 Apartments | G+12 Floors
42,000 sft Clubhouse

Corporate Address:
7-90/8/A, Gayatri Enclave,
Gandipet Road, Kokapet,
Hyd - 500075.

Scan For Website

**For More Info Call: +91 9386 22 9999 | +91 9386 11 9999**

www.frontlinebuilders.in

*Conditions Apply. All norms, requirements pertaining to environment, fire services, GHMC rules and regulations have been adhered to while designing Frontline Seven. This ad is conceptual and not a legal document for Sale/Agreement.

outlinemedia.in

RNI No.TELTEL/2017/73529 REDDY JAGRUTHI Monthly, Postal Date : 14th & 15th Every Month, Publishing on Every Month 7th, Oct 2021

